
RNI No. APTEL/2006/17880
www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:168 హైదరాబాద్, గురువారం, 2 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## విశ్వవేదికపై విజయ గీతికగా తెలంగాణ ప్రస్థానం ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ( రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.

"నవ వసంతంలో విశ్వవేదికపై విజయ గీతికగా తెలంగాణ స్థానం, ప్రస్థానం ఉండాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ నూతన సంవత్సరం శుభ సంతోషాలను నింపాలని మనసారా కోరుకుంటున్నా. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## న్యూఇయర్ సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు





వరంగల్: నూతన సంవత్సరం (సందర్భంగా ఆలయాలకు ( భక్తులు ( పోటెత్తారు. బుధవారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు క్యూకట్టారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వరంగల్ భద్రకాళీ ఆలయం, వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. అలాగే భద్రాద్రి రామాలయంలో ఈరోజు స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దశావతారాల్లో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అలాగే చిలుకూరు బాలాజీ ఆలయం, హిమాయత్?నగర్, జూబ్లీహిల్స్‌లోని టీటీడీ ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. చిలుకూరు బాలాజీని లక్ష మందికి పైగా దర్శించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. అందుకు తగ్గట్లుగా పార్కింగ్, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించారు. అలాగే హిమాయత్ నగర్ ఆలయంలో తెల్లవారు జామున 4 నుంచి శ్రీవారి సేవలు, వీఐపీ, సర్వ దర్శనలు ఉంటాయని ఏఈఓ రమేశ్?తెలిపారు. జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయంలో ఉదయం 7 నుంచి దర్శనాలు, సేవలు మొదలవుతాయని తెలిపారు. ఈ రెండు చోట్ల తిరుపతి లడ్డూ విక్రయాలు ఉంటాయన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కాణిపాక ఆలయానికి విచ్చేసే ప్రతి భక్తుడికీ స్వామి దర్శన భాగ్యం కల్పిస్తామని ఈవో పెంచలకిషోర్ తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు ఉభయదారుల ఆధ్వర్యంలో అభిషేకం, అనంతరం మూల విరాట్‌కు చందనాలంకారం నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నట్లు వివరించారు. బుధవారం వేకువ జామున 3 గంటలకే స్వామి దర్శనాన్ని ప్రారంభించారు. ఉచిత దర్శనంతో పాటు రూ.100, రూ.150 దర్శన కూలైన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల కోసం 8 వేల పెద్దలడ్డూలు, 80 వేల చిన్న లడ్డూలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రసాదాలను భక్తులు కొనుగోలు చేయడానికి కౌంటర్లను సిద్ధం చేస్తున్నట్లు ఈవో పెంచలకిషోర్ తెలిపారు.

## రైతు భరోసా విషయంలో.. రైతులను నేరస్తులుగా భావించడం దారుణం : హరీశ్‌రావు



%ఝితీఅంష్ర ఝశీ% ఎ రైతు భరోసా విషయంలో కూడా రైతులను నేరస్తులుగా భావించడం దారుణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి విజయవంతంగా రైతుబంధును ఎగ్గొట్టి, రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని విమర్శించారు. వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి, సీఎం రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారన్నారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారని గుర్తు చేశారు.

నేను శిక్షార్హుడినని రేవంత్ సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంటున్నాడు..

అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదన్నారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట అధికారంలో ఉంటే ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాలుకకు నరం లేదు.. ఏదైనా మాట్లాడుతాడని.. అధికారంలోకొస్తే ఏదైనా మరచిపోతారని ధ్వజమెత్తారు. రుణమాఫీకి షరతులు పెట్టి సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద అన్ని రికార్డులు ఉన్నాయని.. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతోనే కేసీఆర్ 11 సార్లు రైతుబంధు రైతులకు ఇచ్చారన్నారు. రైతు భరోసాకు రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందేనన్నారు. 'నేను ఇస్తున్న సమాచారం అంతా సరైందేనని.. తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు లెక్కలు తేలినా మీరు తీసుకోబోయే చర్యలకు నేను శిక్షార్హుడిని' అని రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అంటున్నాడని ఆరోపించారు.

రైతులను అవమానపరచడం కాదా?

దేశానికి అన్నం పెట్టే రైతు ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే రైతుకు షరతులు పెడతావా? అంటూ మండిపడ్డారు. బడా బాబులకు, పారిశ్రామికవేత్తలకు ఎలాంటి షరతులు లేకుండా వేలకోట్లు మాఫీ చేస్తారని.. రైతులంటే షరతులు వస్తున్నాయంటూ విమర్శించారు. రైతులకు బేడీలు వేసి అవమానించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతు భరోసా విషయంలో కూడా రైతులను నేరస్తులుగా భావించడం దారుణమన్నారు. అన్నదాతలంటే అంత అలుసు ఎందుకు రేవంత్ రెడ్డి నీకు అంటూ నిలదీశారు. రుణమాఫీ కోసం రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పారని.. ఇప్పుడు రైతు భరోసా కోసం మళ్లీ పైరవీకారుల చుట్టూ కాంగ్రెస్ నాయకులు చుట్టూ తిరగాలని మీరు చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుల కడుపులో చల్ల కదలకుండా.. ఇంట్లో నుంచి కాలుబయట పెట్టకుండా రైతుబంధు డబ్బులు నేరుగా బ్యాంకులో పడ్డాయని గుర్తు చేశారు. కానీ, రేవంత్ రెడ్డి పైరవీకారుల చుట్టూ కాంగ్రెస్ నాయకులు చుట్టూ రైతులను తిరిగేలా చేస్తున్నాడని విమర్శించారు.

ఎకరానికి రూ.15వేలు ఇవ్వాల్సిందే..

కేసీఆర్ గతంలో ఇచ్చిన విధంగా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారంలోకి వస్తే తాము రూ.15వేలు ఇస్తామన్నారని గుర్తు చేశారు. వానాకాలం, యాసంగి కలిపి ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. సంగారెడ్డిలో ఎక్కువ పండే ఎక్కువ సాగవుతుందని.. పత్తిని సాగు చేసే రైతులకు పెట్టుబడి సహాయం ఒకేసారి ఇస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తున్నదన్నారు. ఏడు, ఎనిమిది నెలలు సాగు చేసే పంటలలకు పసులు, అల్లం, పత్తి రైతులకు ఒకేసారి రైతుభరోసా ఇస్తామంటే రైతుల కడుపుకొట్టడమేనన్నారు. వానకాలంలో కోటి నలభై వేల ఎకరాలు సాగవుతాయని.. యాసంగి కొచ్చేటప్పటికి 50 లక్షలు ఎకరాల్లో పత్తి సాగు చేసే రైతులు చేయరన్నారు. ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో పత్తి సాగవుతుందని.. ఎక్కువ శాతం చిన్న సన్న కారు రైతులు, దళితులు గిరిజనులు, మాత్రమే ఎక్కువ పత్తిని సాగు చేస్తారన్నారు.

## ఈ ఏడాది ఉప ఎన్నికలు రావొచ్చు.. సంచలన వ్యాఖ్యలు చేసిన కేటీఆర్

%ఖు=% ఎ రాష్ట్రంలో ఈ ఏడాది ఉప ఎన్నికలు రావొచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకుంటారని తాము భావిస్తున్నామన్నారు. స్పీకర్ తేల్చకపోతే ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఈ ఏడాది ఉప ఎన్నికలు రావొచ్చన్నారు.



ఫార్ములా-ఈ రేస్‌లో ఒక్క పైసా అవినీతి జరుగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పని.. ఈ కేసులో ఏమాత్రం పసలేదన్నారు. అవినీతి లేనప్పుడు కేసు ఎక్కడిదంటూ కేటీఆర్ ప్రశ్నంచారు. ఏసీబీ పెట్టిన కేసులో అవినీతి లేని మొదటి కేసు ఇదేనన్నారు. కోర్టులో కేసు విషయంలో వాదనలు జరిగిన సమయంలో న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానమే లేదన్నారు. ఫార్ములా ఈ రేసు కేసు ఓ లొట్టపీసు కేసు అంటూ సెటైర్లు వేశారు. తనను ఎలాగోలా జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని.. అందులో భాగమే ఫార్ములా-ఈ రేస్ కేసుతో ఆరో విఫలప్రయత్నం చేశారని విమర్శించారు. కేసుతనను ఎలాగోలా జైలుకు పంపాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగా ఫార్ములా ఈ రేసు కేసుతో ఆరో విఫల యత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు.

రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేయాల్సిందే..

ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో తనను అరెస్ట్ చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని కూడా అరెస్టు చేయాల్సిందేనన్నారు. ఫార్ములా-ఈ రేసుకు అప్పుడు మంత్రిగా తాను అనుమతిస్తే.. ఇప్పుడు రద్దు చేశారన్నారు. తాను తప్పు చేస్తే రేవంత్‌రెడ్డిది ఒప్పు ఎలా అవుతుందని సూటిగా ప్రశ్నించారు. ఈ నెల 7న ఈడీ విచారణకు హాజరయ్యే విషయంపై న్యాయనిపుణులు నిర్ణయిస్తారన్నారని పేర్కొన్నారు తెలిపారు. తనకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందన్నారు. ఆర్ఆర్ఆర్ కాంట్రాక్టుల్లో రూ.12వేల కోట్ల అవినీతి జరుగుబోతోందని.. బడా కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ నాయకులు రూ.వేల కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నారని ఆరోపించారు.

అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక

కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారని స్పష్టం చేశారు. కేసీఆర్ తమ ట్రంప్ కార్డ్ అని.. ఆయన ఎప్పుడు రావాలో.. ఆయనకు తెలుసునన్నారు. ఫిబ్రవరి, మార్చిలో పార్టీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. వేసవికాలం నుంచి పార్టీ సభ్యత్వ నమోదు ఉంటుందన్నారు. అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని.. కేసీఆర్‌ను తాను పార్టీ అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు చేసిన వ్యాఖ్యలపై సైతం కేటీఆర్ స్పందించారు. దిల్ రాజుకు రెండు సినిమాలు ఉన్నాయని.. వాటి గురించే ఆయన బాధ అని వ్యాఖ్యానించారు.

## భద్రత బలగాలకు తప్పిన ముప్పు.. 57 మంది మావోయిస్టు అగ్రనేతలు మృతి

ఛత్తీస్‌గఢ్, జనవరి 01: ఛత్తీస్‌గఢ్‌లో భద్రత బలగాలకు తృటిలో ప్రమాదం



తప్పింది. భద్రత బలగాలే లక్ష్యంగా ఐ.ఈ.డీ బాంబులను మావోయిస్టులు అమర్చారు. రహదారిపై తనిఖీల్లో భాగంగా వాటిని భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ వెంటనే భద్రత బలగాలు రంగంలోకి దిగాయి. ఆయా బాంబులను నిర్వీర్యం చేశాయి. బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఐ.ఈ.డీ బాంబులు.. మూడు కేజీలు బరువు ఉన్నాయని పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.

మరోవైపు దేశంలో మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులు, భద్రతా దళాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో పలు ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. ఆయా వివరాలను పోలీస్ ఉన్నతాధికారులు బుధవారం రాయ్‌పూర్‌లో వివరించారు. ఈ ఒక్క ఏడాది.. 2024లో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య 121 ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. వాటిలో 217 మంది తీవ్రవాదులు మరణించారు.

%ఇక గత ఐదు సంవత్సరాల్లో హతమైన మావోయిస్టుల్లో 57 మంది అగ్రనేతలు ఉన్నారన్నారు. దశాబ్దాల చరిత్ర ఉన్న వామపక్ష తీవ్రవాద చరిత్రలో ఈ ఏడాది బస్తర్‌లో అత్యధికంగా సీనియర్ మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. ఇక మరణించిన మావోయిస్టు అగ్రనేతల్లో.. ఆరుగురు ప్రత్యేక జోనల్ కమిటీ (ఎస్‌జెడ్‌సి) సభ్యులు, నక్సల్స్‌కు సంబంధించిన వివిధ రాష్ట్ర కమిటీల సభ్యులు, 16 మంది డివిజనల్ కమిటీ (డివిసి) సభ్యులు, 32 మంది ఏరియా కమిటీ సభ్యులు, ఒక కంపెనీ డిప్యూటీ కమాండర్, ఇద్దరు ప్లాటూన్ కమాండర్లు ఉన్నారన్నారు.

ఈ ఏడాది 925 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా... ఒక్క బస్తర్‌లోనే 792 మంది తీవ్రవాదులు లొంగిపోయారన్నారు. అలాగే ఈ ప్రాంతంలో 284 ఆయుధాలతోపాటు 311 ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సమగ్రమైన వ్యూహ రచనతో 2024లో బస్తర్‌లో అత్యధికంగా.. 57 మంది మావోయిస్టు అగ్రనేతలను నిర్వీర్యం చేశాయని పోలీస్ ఉన్నతాధికారి సోదాహరణా వివరించారు. ఇక హతమైన మావోయిస్టు అగ్రనేతల తలలపై రూ. 4.62 కోట్ల రివార్డు ఉందని గుర్తు చేశారు.



## తిరుమలకు భారీ ఆభరణాలతో భక్తుడు

తిరుమల, న్యూస్‌టుడే: హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్‌కుమార్ 5 కిలోల బంగారు ఆభరణాలు ధరించి మంగళవారం తిరుమలకు వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన ధరించిన భారీ ఆభరణాలను తోటి భక్తులు ఆసక్తిగా గమనించారు. విజయ్‌కుమార్ తరచూ స్వామివారి దర్శనానికి వస్తుంటారు. బంగారంపై ఉన్న ఆసక్తితోనే భారీ ఆభరణాలు చేయించుకొని, ధరిస్తున్నట్లు తెలిపారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## భారత్ కనకమహాలక్ష్మి...

భారతీయులకు బంగారం సంపదకు చిహ్నం. బంగారం సంపద, హోదా, ప్రతిష్ట, పెట్టుబడి, సంప్రదాయం, మతం మొదలైన వాటితో ముడిపడి ఉంటుంది. భారతీయ మహిళలు కూడా బంగారాన్ని ఇష్టపడతారు. భారతీయ సాంప్రదాయంలో బంగారానికి మహిళుల అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. చాలా కార్యక్రమాల్లో మహిళలు చాలా దుస్తులు ధరిస్తారు. కష్టకాలంలో బంగారం కొని ఉంచుతారు. అదేవిధంగా ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం.. భారతీయ మహిళల వద్ద ఉన్న మొత్తం బంగారం 24,000 టన్నులు. ప్రపంచంలోని మొత్తం బంగారం నిల్వల్లో ఇది 11 శాతం అభరణాల రూపంలో ఉన్నట్లు తెలుస్తోంది.ప్రతి ఇల్లు బంగారమేనా అనే అనుమానం వస్తుంది గ్యారంటీగా. కనకమహాలక్ష్మి కేరాఫ్ అడ్రస్ ఇండియానేమో అనిపిస్తుంది. భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో, అసలు గోల్డ్ అనేది ఎలా ఎమోషన్ గా మారిందో అర్థమవుతుంది. మన దగ్గరున్న బంగారంపై చేసిన ఓ సర్వే.. కళ్లు జిగేల్ మనిపించేలా చేశాయి. ఇంతకీ ఆ సర్వేలో ఏముంది? మహిళలు మహారాణులే కాదు బంగారు రాణులు అంటూ మొదలైన చర్చ,,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా పలు దేశాలకు చెందిన సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి.ఒక్క జులై నెలలోనే సెంట్రల్ బ్యాంకులు 37 టన్నుల పసిడిని కొనుగోలు చేశాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా నివేదిక తెలిపింది.పోలండ్, తుర్కియే, ఉజ్బెకిస్తాన్, చెక్ రిపబ్లిక్ దేశాలు కూడా బంగారాన్ని కొనుగోలు చేశాయి.కొన్ని దేశాలు భారీగా పుత్తడిని కొంటుంటే, మరికొన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు విక్రయిస్తున్నాయి.రష్యా ? యుక్రెయిన్, గాజా-ఇజ్రాయెల్ యుద్ధాలు, పర్యావరణ సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా సవాళ్లు పెరుగుతున్న వేళ ఈ పరిణామం జరుగుతోంది.ఈ ఏడాది రెండో త్రైమాసికంలో భారత్ బంగారం కొనుగోళ్లలో రెండోస్థానంలో నిలిచినట్టు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపింది.ఈ జాబితాలో 18.68 టన్నుల పసిడిని కొనుగోలు చేసి పోలండ్ సెంట్రల్ బ్యాంక్ అగ్రస్థానంలో నిలవగా, భారత రిజర్వ్ బ్యాంకు జూన్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో 18.67 టన్నులు కొనుగోలు చేసింది. తుర్కియే 14.63 టన్నులు, ఉజ్బెకిస్తాన్ 7.46 టన్నులు, చెక్ రిపబ్లిక్ 5.91 టన్నుల పసిడిని కొన్నాయి.ఈ ఏడాది ద్వితీయ త్రైమాసికం అంటే ఏప్రిల్ జూన్ మధ్యన కజకిస్తాన్ 11.83 బంగారాన్ని విక్రయించింది. సింగపూర్ 7.7టన్నులు, జర్మనీ 780 కేజీల బంగారాన్ని అమ్మాయి.బంగారం నిల్వలు ఏ దేశానికైనా ఓ ముఖ్యమైన ఆస్తిగా పరిగణించడం ఎప్పటి నుంచో కొనసాగుతోంది.సెంట్రల్ బ్యాంకులు 2023లో 1,037 టన్నుల బంగారాన్ని డిపాజిట్ చేశాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపింది. ఈ మొత్తం 2022లో 1,082 టన్నులు. రిజర్వు ఆస్తులుగా బంగారానికి సెంట్రల్ బ్యాంకులు ఎంత ప్రాముఖ్యమిస్తున్నాయో ఈ గణాంకాలు చెబుతున్నాయి.కేంద్ర బ్యాంకులకు స్థిరాస్తిగా పనిచేస్తుంది. ఇది ఆర్థిక సంక్షోభాల సమయంలో ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. అమెరికా డాలర్‌కు 'రిజర్వ్ కరెన్సీ' హోదా ఉంది. ప్రపంచవ్యాప్తంగా అనేక బ్యాంకులు డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందుకు బంగారం ముఖ్యమైన సాధనంగా మారింది. డాలర్ పతనమవుతున్న తీరుతో సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారాన్ని చేర్చుకుంటున్నాయి. అమెరికా వడ్డీరేట్లు తగ్గిస్తుందని, దీంతో డాలర్ విలువ తగ్గుతుందని అందరూ భావిస్తున్నారు. ఫలితంగా అందరూ బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు" అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ (కమోడిటీస్, కరెన్సీస్) ప్రొడక్ట్ హెడ్ అంజు గుప్తా చెప్పారు."అమెరికా ఆర్థిక వ్యవస్థ అప్పుల్లో నడుస్తుండటంతో రానున్న రోజుల్లో డాలర్ విలువ బలహీనపడుతుందనే భయం అంతటా ఉంది" అని గుప్తా అన్నారు."భారత్ కూడా తన రిజర్వులను మరింత భద్రం చేసుకోవడానికి ఇలా చేస్తోంది. భారత్ తన విదేశీ నిల్వలను పెంచుకోవాలి. భారత్ డాలర్‌కు బదులుగా బంగారాన్ని కొనుగోలు చేస్తే మరిన్ని నోట్లను ముద్రించవచ్చు. భారత్ బంగారం కొనడానికి ఇది కూడా ఒక కారణం కావచ్చు." అని ఆమె అన్నారు. భారతదేశం మొత్తం బంగారు నిల్వలలో 40% దక్షిణ భారతదేశంలోనే ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముందంజలో ఉంది. భారతదేశంలో 28 శాతం బంగారం తమిళనాడులో ఉంది. కేరళలో కూడా ప్రజల వద్ద చాలా బంగారం ఉంది.భారతదేశంలో బంగారం కొనడం, అమ్మడం కోసం 3% ఊు ఉంటుంది. ఒక కుటుంబం తమకు నచ్చినంత బంగారం ఉంచుకోవడానికి వీలు లేదు. వివాహిత మహిళ 500 గ్రాముల బంగారాన్ని ఉంచుకోవచ్చు. అవివాహిత స్త్రీ 250 గ్రాములు, పురుషులు 100 గ్రాముల బంగారాన్ని ఉంచుకోవచ్చని నిబంధనలు చెబుతున్నాయి. మీరు ఈ పరిమితి కంటే ఎక్కువ బంగారం కలిగి ఉంటే, కొనుగోలు లేదా రసీదుకి సంబంధించిన సరైన డాక్యుమెంటేషన్ లేకుంటే, మీరు భారీ పన్నులు, జరిమానాలు కూడా చెల్లించవలసి ఉంటుంది. మార్కెట్‌లో బంగారం ధరలో 60 శాతం పన్ను చెల్లించాలి. 25% రుసుము, 10% జరిమానా, 4% ఊఇఅ చెల్లించాల్సి ఉంటుంది.దీనికితోడు ప్రపంచవ్యాప్తంగా ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీనివల్ల ఏదైనా అలజడి జరిగితే కరెన్సీ విలువ పడిపోయి బంగారం ధర పెరుగుతుంది.

# మంత్రులపై అసహనం

విజయవాడ, జనవరి 1, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు. ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది. కూటమిలో ఎమ్మెల్యేలంటే 164 మంది వరకూ ఉన్నారు. వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో తరచూ మంత్రులు వివాదానికి తెరలేపుతుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. వివాదానికి కారణమయిన మంత్రులందరూ కొత్త వారే కావడం, అందులోనూ మొదటి సారి గెలుపొందని వారే కావడంతో తొలి తప్పిదంగా భావించి చంద్రబాబు కూడా వదిలేస్తున్నారు నేతలకు డౌటు సామాజికవర్గానికి చెందిన... మంత్రి వాసంశెట్టి సుభాష్ వివాదం కూడా పార్టీకి తలనొప్పిగా మారింది. తన సామాజికవర్గానికి చెందిన పోలీసు ఉన్నతాధికారులను నియమించుకోవడం కూడా వివాదంగా మారింది. ఆ పోలీసు అధికారి కూడా సామాజికవర్గం సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పార్టీని డ్యామేజీ చేశాయి. దీంతో పాటు సొంత పార్టీ నేతలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ వారికి అండగా ఉండటం కూడా వివాదంగా మారింది. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను సక్రమంగా చేయకపోవడంతో చంద్రబాబు క్లాస్ పీకారు. అదే సమయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా చంద్రబాబుకు అనేక మార్లు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ తో కొంత దిగి వచ్చారు. ఇప్పుడు కొంత దారిలో వాసంశెట్టి సుభాష్ పడినట్లు కనిపిస్తుంది. రాయచోటికి చెందిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం కూడా వివాదంలోకి మారిపోయింది. పోలీసుల అధికారికి మంత్రిగారి భార్య వార్నింగ్ ఇచ్చిన ఘటన కూడా వివాదంగా మారింది. రవాణా శాఖ మంత్రిగా కూడా పెద్దగా పనిచేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. కడప జిల్లాలో ఇంత మంది ఉన్న నేతలున్నా తొలిసారి గెలిచిన వారికి ఇచ్చిన ప్రయారిటీ సీనియర్ నేతలకు ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉన్నారు. దీంతో పాటు పనితీరు కూడా సరిగా లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. కేవలం రాయచోటి లో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారన్నఏకైక కారణంతోనే ఆయనకు మంత్రి పదవి లభించిందన్నది వాస్తవమని ఆ ప్రాంతనేతలే అంటున్నారు. పవన్‌కి షేక్ హ్యాండిచ్చిన బొత్స? వైసీపీకి కూడా హ్యాండ్ ఇస్తున్నారంటూ జోరుగా ప్రచారం సాగింది. జనసేనలోకి మరికొన్ని రోజుల్లోనే బొత్స జంప్ అవుతున్నారు? అందుకే కనపడగానే కనిసిపోయారంటూ ప్రచారం పీక్స్‌కి చేరింది.ఈ మధ్య మంత్రి పార్థసారధి, మాజీ మంత్రి జోగి రమేష్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొనడం ఏపీలో రచ్చ లేపింది. ఇద్దరూ కలిసి గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొనడంపై ఇటు వైసీపీ?అటు కూటమి ప్రభుత్వంలోనూ పెద్ద చర్చకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమంలో జోగి రమేష్ ఎలా పాల్గొంటారంటూ ప్రభుత్వ పెద్దలు పార్థసారధిపై ఆగ్రహం వ్యక్తం చేస్తే? ఇటు వైసీపీ నుంచి జంప్ అవుతున్నారన్న ప్రచారంపై జోగి రమేష్‌ను అధిష్టానం అడిగినట్లు తెలుస్తోంది. ఇక పై రెండు ఇష్యూస్ సోషల్ మీడియా ప్రచారమైతే? జోగి-పార్థసారధి ఎపిసోడ్‌పై నేతలే విమర్శలు గుప్పిస్తూ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే జోగి రమేష్ కార్యక్రమానికి వచ్చేంతవరకు తనకు తెలియదని.. ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన్ను చూసి షాక్ అయ్యానంటూ టీడీపీ అధిష్టానానికి పార్థసారధి క్లారిటీ ఇచ్చారు.మొత్తంగా? అధికార, విపక్ష నేతలు పొరపాటున కలిసినా? మర్యాదపూర్వకంగా చేయి కలిపినా నెగిటివ్ ప్రచారం ఓరేంజ్‌లో నడుస్తోంది పవన్ కళ్యాణ్, బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారన్న ప్రచారం లాంటిదే ఇప్పుడు జరిగింది. నేను పార్టీ కార్యక్రమాలకు ఎందుకు దూరంగా ఉన్నానో కార్యకర్తలకు తెలుసు. నా కొడుకు ఆరోగ్యం బోగోలేదని హాస్పిటల్ లో చికిత్స చేపిస్తున్నాను. దాదాపు నెల 15 రోజులు ఆసుపత్రి పనుల్లో బిజీగా ఉన్నాను. కానీ ప్రతిదీ భూతద్దంలో పెట్టి చూడటం సరికాదు అని హితవు పలికారు.తాజాగా విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా వివాదానికి కేంద్రంగా మారారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కు పాదాభివందనం చేశారన్నది ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి తలనొప్పిగా మారింది. కొండపల్లి శ్రీనివాస్ పై సొంత సోషల్ మీడియాలోనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ తాను బొత్సకు పాదాభివందనం చేయలేదని కొండపల్లి శ్రీనివాస్ చెబుతున్నారు. అదేసమయంలో ఇటీవల మంత్రి పార్థసారధి మాజీ మంత్రి జోగి రమేష్ తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న సంఘటన కూడా పార్టీని ఇబ్బందులకు గురిచేసింది. అయితే ఆయన తెలియకుండా పోయారన్న వివరణ ఇచ్చుకున్నారు. ఇలా తొలి మంత్రివర్గంలోనే చంద్రబాబుకు గతంలోఎన్నడూ లేనివిధంగా తొలిసారి ఇబ్బందులుగా తయారయ్యారు.

==================

# తమ్మినేని ఫ్యాన్ వదిలి... గ్లాసు పట్టుకుంటారా...

శ్రీకాకుళం, జనవరి 1, సిక్కోలు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో తమ్మినేని టచ్‌లోకి వెళ్లారం జరిగింది. అందుకే ఆయన గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారని వైసీపీ శ్రేణులు భావించాయి. ఈ క్రమంలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్, సీనియర్ నేత తమ్మినేని సీతారాం ఇంటికి శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లడం ఆసక్తికరంగా మారింది. అసలే ఒక్కో కీలక నేత పార్టీని వీడుతుండటం అధినేత జగన్‌ను ఆందోళనకు గురిచేస్తోంది.ఆమదాలవలస నియోజకవర్గ ఇంఛార్జ్ మార్పు అనంతరం తమ్మినేని సీతారాం అజ్ఞాతంలోకి వెళ్లారని.. పార్టీ మీద అలిగారని జిల్లాలో ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో టచ్‌లో ఉన్నారని.. త్వరలో ఆయన పార్టీ సైతం మారతారని ఊహాగానాలు ప్రచారం అవుతున్న క్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ భేటీ జిల్లాలో ప్రాధాన్యత సంతరించుకుంది. తమ్మినేని ఇంటికి బొత్స సత్యనారాయణ వస్తున్నారని తెలియడంతో ఆముదాలవలస ప్రస్తుత ఇంఛార్జ్ చింతాడ రవికుమార్ కూడా మాజీ స్పీకర్ నివాసానికి వెళ్లి కలిశారు.ఆమదాలవలసలోని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఇంటికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లి పరామర్శించారు. తమ్మినేని కుమారుడుకి ఇటీవల మేజర్ సర్జరీ కావడంతో బొత్స, నియోజకవర్గ ఇంఛార్జ్, వైసీపీ నేతలు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. దాదాపు అరగంటకు పైగా తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స, పార్టీ ఇంఛార్జ్ చర్చించారు. నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సైతం వారు చర్చించినట్లు సమాచారం.బొత్స సత్యనారాయణ, నియోజకవర్గ నేతలు తనతో భేటీ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కీలక వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్ష నేతల మధ్య కలయిక వేరే లెవల్ పొలిటికల్ సిన్మా చూపిస్తోంది. అనుకోకుండా ఎక్కడైనా కలిసినా, కలిసి చెయ్యి కలిపినా, ఆత్మీయ ఆలింగం చేసుకున్నా? నెక్స్ట్ డే వేరే లెవల్ పబ్లిసిటీ జరుగుతోంది. పార్టీ జంప్ లేదంటే పర్సనల్ బెనిఫిట్స్ కోసం కలిశారంటూ ప్రచారం హోరెత్తుతోంది. సోషల్ మీడియాలో అయితే మూడు పోస్టులు ఆరు లైకులు అన్నట్లుగా పండగ వాతావరం కనిపిస్తోంది. ఇక ట్రోలర్స్‌కు ఫుల్ మీల్స్ అన్నట్లే.ఇంకిప్పుడు నమస్తే పెడితే కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం లేటెస్ట్‌గా ట్రెండ్ అవుతోంది. యస్? మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కనిపించగానే లేచి కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. రెండ్రోజులుగా ఏపీ పాలిటిక్స్‌లో ఇదే హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి కొండపల్లి స్పందించాల్సిన అవసరం కూడా ఏర్పడింది. అయితే అదంతా తప్పుడు ప్రచారం అంటున్నారు కొండపల్లి శ్రీనివాస్. సంస్కారంతో నమస్కారం పెట్టానంటున్నారు. కొత్త నాయకత్వాన్ని బలహీనపరిచేందుకే దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారాయన.ఇటు బొత్స సత్యనారాయణ కూడా ఇష్యూపై రియాక్టయ్యారు. కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని? కొండలపల్లి శ్రీనివాస్‌ను బలి చేస్తున్నారన్నారు. ఇక ఆ మధ్య పవన్- బొత్స పలకరింపులపైనా



ఇలాంటి వ్యవహారమే నడిచింది. అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఒకరికొకరు ఎదురుపడ్డారు. ఒకరుకొకరు ఎదురెళ్లి షేక్ హ్యాండ్ ఇచ్చుకుని? ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ నమస్కారం పెట్టుకుని వెళ్లిపోయారు. ఇక ఆ సీన్ బయటకొచ్చిందో లేదో? ఫుల్ ట్రెండ్ అయ్యింది.తమ్మినేనిని పరామర్శించిన అనంతరం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇటీవల సర్జరీ కావడంతో తమ్మినేని నానిని చూసేందుకు వచ్చాం. దేవుడి దయవల్ల అతడు బాగున్నాడు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నా కాళ్లు మొక్కాడన్న వార్తలపై మాట్లాడను. ఆ వదంతులు ఎవరు పుట్టించారో, ఎవరైతే తేల్చుకోవాలో వారే దానిపై సమాధానం చెప్పుకుంటారు. నాకు సంబంధం లేని విషయం. అతనిపై ఎవరికి కోపం ఉందో, ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.

# మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసులో తొలి అరెస్ట్

తిరుపతి, జనవరి 1 చిన్నపాటి ప్రమాదం అనుకున్న స్థాయి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కదలాల్సి వచ్చింది. అప్పటివరకు ప్రమాదం అనుకున్న వారే ఇది ప్రమాదం కాదు కుట్ర కోణం అనేది తెరమీదకు వచ్చింది. ఆరు నెలల పాటు సాగిన విచారణ లో తొలి అరెస్ట్ నమోదైంది. ఇంకా ఎంత మంది పై చర్యలు ఉంటాయో అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.అది మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం.. రాష్ట్ర మొత్తం కూటమి ప్రభుత్వం భారీ విజయం తో సంబరాలు చేసుకుని ఎప్పుడు ఎప్పుడు తమ నాయకులు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తారని ఎదురుచూస్తున్న రోజు. అదే జూలై 21వ తేదీ 2024.. సరిగ్గా అదే రోజు వేకువజామున అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయంలోని ఫైల్స్ ఉండే గదిలో మంటలు చెలరేగి భూములకు సంబంధించిన పలు రికార్డులు అగ్గి కి ఆహుతి అయ్యాయి. ఇదంతా ప్రమాదం అనుకున్నారు. అదే కోణంలో చూశారరు.ఏపీ అసెంబ్లీలో సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే ఆయన అందులో ఏదో కుట్ర కోణం దాగి ఉందని గ్రహించి వెంటనే రాష్ట్ర డీజీపీని, సీఐడీ చీఫ్ ను హెలికాప్టర్ ద్వారా మదనపల్లెకి పంపారు. అంతే రాష్ట్రం మొత్తం అసెంబ్లీ టూ మదనపల్లె వైపు చూసింది. పోలీస్ శాఖ లోని పలు విభాగాలు వివిధ కోణాల్లో విచారణ చేసి ఇది ప్రమాదం కాదు... కుట్ర కోణం గా భావిస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు.ప్రమాదం జరిగింది సోమవారం వేకువజామున. ఆదివారం కార్యాలయం సెలవు ఉంటుంది. అయిన కూడా అక్కడీపని చేసే సీనియర్ అసిస్టెంట గౌతమ్ తేజ ఆదివారం రాత్రి వరకు కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించారు. ఘటన జరిగిన వారం ముందు నుంచి సీసీ కెమెరాలు కూడా పని చేయలేదు. దీంతో మొత్తం 9 కేసులు నమోదు చేసిన విచారణ ప్రారంభించారు. ఆగస్టు 6న సీఐడీ అధికారులకు కేసు ను అప్పగించారు. సీఐడీ చేతికి ఫైల్స్ చేరినప్పటి నుంచి కేసు విచారణ వేగం పెంచుకుందాం. సుమారు ఆరు నెలల పాటు సాగిన విచారణ లో ఇందులో కీలకంగా ఉన్న వ్యక్తులను అనుమానితులు గా చేర్చారు.గత ప్రభుత్వ హయాంలో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో వేల ఎకరాలు వైసీపీ నాయకులు, వారి బంధువుల పేరుతో మార్చారని అధికార కూటమి పార్టీ ఆరోపణలు చేసింది. అదే నిజం అనేలా పుంగనూరు పరిధిలోని అటవీ శాఖ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల పేరు పైకి మార్పు చేసినట్లు ప్రకటించారు. ఇలాంటి అనేక ఎకరాల విలువైన భూములను ఆక్రమించి అది బయట పడుతుందనే ఈ మదనపల్లె ఫైల్స్ ప్రమాదం జరిగిందనేది పోలీసులు కేసు నమోదు చేసిన వాటిలోని వెనుక కథ.ఈ కేసులో ప్రదానంగా ఉన్న వారిని ఇప్పటికే పలు దఫాలు విచారణ చేశారు. కొందరి ఇళ్ళల్లో సోదాలు చేసి కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అధికారులు, స్థానిక నాయకులు, మీడియా సంస్థలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసులో కీలక మైన వ్యక్తి సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ. ఈ కేసుకు సంబంధించి అతనిని బంగారుపాళ్యెంలో సీఐడీ అధికారులు అరెస్టు చేసి చిత్తూరు కోర్టు లో హాజరుపరిచారు. దీంతో కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి నెక్ట్స్ ఎవరి పై చర్యలు ఉంటాయి.. ఎవరిని అరెస్టు చేయనున్నారు.. మరెంత మంది ఇందులో ఉన్నారనే విషయాలపై చర్చ నడుస్తోంది.

## రైల్వే ప్రయాణ వేళల్లో మార్పులు

సికింద్రాబాద్‌దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి . ఈ మేరకు ట్రైన్ టైమింగ్స్, నెంబర్ల మార్పుపై సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులు జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రైల్వే సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు, ప్రయాణికులకు బెస్ట్ సర్వీసెస్ అందించేందుకు ఈ మార్పులు చేసినట్లు పేర్కొంది.దాదాపు 94 రైళ్ల టైమింగ్వస్ లో మార్పులు చేసింది. ఇందులో విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన రత్నాచల్ ఎక్స్ప్రెస్ సైతం ఉంది. విజయవాడ స్టేషన్లో ఇక నుంచి 15 నిమిషాలు ముందుగానే రత్నాచల్ ఎక్స్ప్రెస్ బయలుదేరుతుంది. పాత షెడ్యూల్ ప్రకారం విజయవాడ రైల్వే స్టేషన్లో ఉదయం 6.15 గంటలకు బయలుదేరాల్సిన ట్రైన్, మార్చిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 6 గంటలకే బయలుదేరనుంది. నిత్యం విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులు భారీ సంఖ్యలో రత్నాచల్ ట్రైన్లో ప్రయాణిస్తుంటారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలంటూ దక్షిణ మధ్య రైల్వే సూచించింది. అదే విధంగా మరిన్ని ట్రైన్లలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి.

# తగ్గనున్న భూముల ధరలు

విజయనగరం, జనవరి 1, ఆంధ్రప్రదేశ్‌లో భూముల విలువ పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతానికి ఏ ఏ ప్రాంతాల్లో ఎంత పెంచాలనే విషయం ప్రస్తుతానికి ప్రభుత్వం సస్పెన్స్‌లో ఉంచింది. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి, రాబోయే ప్రాజెక్టురేట్లను దృష్టిలో పెట్టుకొని రేట్లు పెంచనున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పెంచాల్సిన ధరలపై ప్రభుత్వం నివేదిక కోరింది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి రెవెన్యూ అవసరమని అందుకే ప్రజలపై పెద్దగా భారం వేయకుండా ఫీజుబులిటీ ఉన్న ప్రాంతాల్లోనే భూములు రేటు పెంచబోతున్నట్టు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం విధానాలతో రాష్ట్ర ఖజానా పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర రెవెన్యూ పెంచేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఇబ్బంది లేకుండా శాస్త్రియా పద్దతిలోనే భూముల విలువల పెంచబోతున్నట్టు మంత్రి అనగాని వెల్లడించారు. అభివృద్ధి కారిడార్లు, ఇతర ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలోనే రేట్లు పెంచేందుకు మొగ్గు చూపామన్నారు. గతంలో రిజిస్ట్రేష్ రేట్లు పెంచినప్పటికీ అది శాస్త్రీయంగా జరగలేదని కొన్ని ప్రాంతాల్లో భూమి రేటు కంటే రిజిస్ట్రేషన్ రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. అన్నింటినీ సరి చేసి న్యాయబద్దంగా వాల్యూ పెంచుతామన్నారు. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువ తగ్గే ఛాన్సు కూడా ఉందన్నారు. పెరిగిన చోట 15 నుంచి 20 శాతం మాత్రమే పెంచుతామన్నారు మంత్రి ప్రస్తుతం ఉన్న భూముల క్లాసిఫికేషన్లను మారుస్తున్నారని టాక్ నడుస్తోంది. ఏరియాను బట్టి భూమికి విలువ కట్టనున్నారు. కొుత్తగా లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకురానున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమిగా.. జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్నవి.. వాటి వెనుక ఉున్నవి అంటు విభజించి చెప్పేవాళ్లు. ఇప్పుడు ఈ గ్రేడింగ్‌లో రెండు రకాలు వస్తాయని అంటున్నారు.

# ఆర్టీసీ ఎఫెక్ట్ నెలకు 200 కోట్ల భారం

నెల్లూరు, జనవరి 1, ఎన్నికల మేనిఫెస్టోలో మరో హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మహిళలకు మరో గుడ్ న్యూస్ అందించనుంది. రాష్ట్రంలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు పలువురు ఉ



న్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు..ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. పూర్తి నివేదికను వీలైనంత త్వరగా అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. కాగా, ఇటీవలే ఈ పథకం అమలుపై ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో కన్వీనర్‌గా రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి ఉన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే భారీగా ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రోజుకు సగటున 10 లక్షల మంది వరకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పుడున్న వాటికి అదనంగా 2 వేల బస్సులతో పాటు.. 11,500 మంది సిబ్బందిని నియమించాలని చెబుతున్నారు. ఎంత రాబడి తగ్గుతుంది.?, ప్రభుత్వానికి ఎంత మేర భారమవుతుంది.?, ఏయే బస్సులకు డిమాండ్ పెరుగుతుందనే వివరాలతో ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ప్రస్తుతం ఆర్టీసీలో నిత్యం 44 లక్షల మంది ప్రయాణం సాగిస్తుండగా.. ఇందులో పాస్ హోల్డర్లు కాకుండా రోజుకు 27 లక్షల మంది టికెట్లు కొనుగోలు చేస్తారు.ఈ పథకం అమలు చేస్తే ప్రస్తుతం బస్సుల్లో 68 – 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేషియో.. 95 శాతానికి చేరుతుందని అధికారులు అంచనా వేశారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే అక్కడి ఓఆర్ 95 శాతానికి చేరింది. మొత్తం 5 రకాల సర్వీసులు కలిపి అదనంగా 2 వేల బస్సులు కావాలని అధికారులు లెక్కలు తేల్చారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా పథకం అమలు కావాలంటే 5 వేల మంది డ్రైవర్లు, మరో 5 వేల మంది కండక్టర్లు, 1,500 మంది మెకానిక్‌లు ఇతర సిబ్బంది కలిపి మొత్తం 11,500 మంది ఉద్యోగులు అవసరమని అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం ఆర్టీసీకి టికెట్ల ద్వారా రోజు వారీ రాబడి రూ.16 – 17 కోట్లు ఉంటోంది. ఇందులో మహిళా ప్రయాణికుల ద్వారా రూ.6 – 7 కోట్లు వస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే నెలకు సగటున రూ.200 కోట్ల రాబడిని సంస్థ కోల్పోతుంది. కాగా, ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం నెలకు రూ.300 కోట్ల వరకూ జీతాలు చెల్లిస్తోంది.

# కడపలో క్యాంప్ ఆఫీసు...ఇక యుద్ధాలేనా

కడప, జనవరి 1,

కూటమి అధికారంలోకి వచ్చాక మూడుసార్లు కడప వెళ్లారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. తొలుత పల్లె పండుగ, ఆ తర్వాత స్టూడెంట్స్–పేరెంట్స్ మీటింగ్, వైసీపీ నేతల దాడిలో గాయపడిన ఎంపీడీఓను పరామర్శించడానికి వెళ్లారు. అధికారులపై దాడులు చేయడాన్ని తప్పుబడ్డారు డిప్యూటీ సీఎం. ఈ క్రమంలో క్యాంపు ఆఫీసు ఓపెన్ చేస్తానని చెప్పుకొచ్చారు. పవన్ మాటలు వైసీపీకి ఎక్కడో తగిలింది.ఈ క్రమంలో ప్రొద్దుటూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లైమ్ లైట్‌లోకి వచ్చేశారు. తాము ఉద్యోగులను రాచి రంపాన పెట్టినట్టు మాట్లాడడం తగదన్నారు. క్యాంపు ఆఫీసు పెట్టి కంట్రోల్ చేశారా? అంటూ మండిపడ్డారు. తామేమైనా స్కూల్ పిల్లలమా? అంటూ ప్రశ్నించారు.ఉపాది అవకాశాలు కల్పించడానికి క్యాంప్ ఆఫీసు పెడితే ప్రజలు హర్షిస్తారని, తోలు తీయించుకోవడానికి తామేమైనా పశువులమా? అంటూ మండిపడ్డారు. తమను అవమానపరచడానికి వస్తారా అంటూ మండిపడ్డారు. మాతో యుద్ధం చేయాలంటూ నీకు ప్రభుత్వం ఉండాలన్నారు. మాకు అవసరం లేదని చెప్పే ప్రయత్నం చేశారు. అంతేకాదు పవన్ మాటలను రాయలసీమ ఇష్యూగా మార్చే ప్రయత్నం చేశారాయన.రెడ్లను ప్రత్యేకంగా చూడక మొన్నటి ఎన్నికల్లో వారంతా జగన్‌కు దూరమయ్యారని గుర్తు చేశారు మాజీ ఎమ్మెల్యే. వైసీపీకి 11 సీట్లు వచ్చినా ఇంకా అహంకారం తగ్గలేదని డిప్యూటీ సీఎం అనడాన్ని గుర్తు చేస్తూనే.. ఒక్క సీటు వచ్చిన మీరు అధికారంలోకి రాలేదా? మీరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదా అంటూ రివర్స్ ఎటాక్ మొదలుపెట్టారు.11 సీట్లు వచ్చిన వైసీపీ.. మళ్లీ అధికారంలోకి రారని అనుకుంటున్నారా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు రాచమల్లు. ఏనాడైతే వైసీపీ నేతలను చెప్పుతో కొడతానని బహిరంగంగా చూపించావో.. ఆనాడే మా అధినేత మీ నోటికి తాళం వేస్తే బాగుండేదన్నారు. ఇప్పుడు ఇలా మాట్లాడేవారు కాదన్నారు. జగన్ మంచోడు మంచోడు అంటూ పదేపదే గుర్తు చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి. మీడియా చిట్ చాట్‌లో పార్టీ గురించి మాట్లాడారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇక పార్టీ విస్తరణపై దృష్టి పెడతానన్నారు. రాబోయే మూడు నెలలు కేడర్‌తో సమావేశాలు.. సమీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ నేపథ్యంలో కడపలో జనసేన ఆఫీసు రావడం ఖాయమని అంటున్నారు అక్కడి కార్యకర్తలు. మొత్తానికి క్యాంపు వ్యవహారం ఇంకెన్ని మలుపు తిరుగుతుందో చూడాలి.

# తూర్పుగోదావరిలో రేవ్ పార్టీల కలకలం

రాజమండ్రి, జనవరి 1, (న్యూస్ పల్స్')రేవ్ పార్టీపై సమాచారం అందడంతో.. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. ఆ సమయంలో పురుషులు మద్యం సేవిస్తుండగా, మహిళలు నృత్యం చేస్తూ కనిపించారు. వెంటనే ఆ వేడుకను నిలిపివేసి, అందులో పాల్గొన్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కళ్యాణ మండపం నిర్వాకులు సత్తి బామిరెడ్డి, సత్తి రామిరెడ్డి, గుంటూరుకు చెందిన ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రంగేటి గోపాలకృష్ణ, కాకినాడకు చెందిన ముగ్గురు, రాజమండ్రికి చెందిన మరో ఇద్దరు మహిళలతో సహా నిందితులు ఉన్నారు. వీరి వద్ద మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను స్పెషల్ హోమ్‌కు తరలించారు. ఇందులో అందరూ డీలర్లే ఉన్నారని, రాజకీయ నేతలు, ఇతర ప్రముఖులు ఎవ్వరూ లేరని సీఐ వై.సత్య కిషోర్ తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఏమీ దొరకలేదని వెల్లడించారు. వ్యాపారాన్ని పెంచుకోవడానికే యువతులను ఎర వేస్తున్నట్లు తెలుస్తోంది. గుంటూరుకు చెందిన ఆర్. గోపాలకృష్ణ.. ఉమ్మడి గోదావరి జిల్లాలకు ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జక్యూటివ్‌గా పని చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాన్ని విస్తరింప చేసేందుకు.. డీలర్లను దగ్గర చేసుకుని న్యూ ఇయర్ సందర్భంగా ఈ పార్టీ పెట్టారు. డీలర్లను తీసుకొచ్చి, ఒక యువతి, నలుగురు మహిళలను రప్పించి పార్టీ ఇచ్చారు. మద్యం తాగుతూ చిందులు తొక్కారు. పోలీసులు దాడి చేయడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ నరసింహ



కిషోర్.. అది రేవ్ పార్టీ కాదని అన్నారు. రేవ్ పార్టీ సంస్కృతి ఇంకా రాజమండి దరిచేరలేదని అన్నారు. ఆ ఘటన ఒక ప్రైవేట్ సంస్థకు సంబంధించినదని స్పష్టం చేశారు. మహిళలతో నృత్యాలు చేయిస్తున్నారని వచ్చిన సమాచారం దాడి చేసినట్లు తెలిపారు. అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసినందుకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.రాజమండ్రి జేఎన్ రోడ్‌లో హ్యాపీ స్ట్రీట్ దగ్గరిలో ఓ స్పా సెంటర్ ఉంది. దాంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఆదివారం అర్ధరాత్రి ప్రకాష్ నగర్ సీఐ బాజీలాల్ తనిఖీ చేశారు. అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్లు గుర్తించారు. స్పా నిర్వాహకులు, ఇద్దరు విటులను ఆరుగురు బాధిత యువతులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకున్నట్లు సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేష్ బాబు తెలిపారు. గుంటూరుకు చెందిన అంకెం వీరస్వామి స్పా సెంటర్ నడుపుతున్నారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# జనసేనలోకి వైసీపీ నేతలు

విజయవాడ, జనవరి 1, జనసేనలోకి చేరికలు మొదలయ్యాయి. వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. 11 స్థానాలకు పరిమితం అయిన ఆ పార్టీ భవిష్యత్తు ప్రమాదకరంగా మారింది. ఈ తరుణంలో ముఖ్యమైన నేతలంత బయటకు వెళ్ళిపోతున్నారు. చివరకు రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులు వదులుకుంటున్నారు. కూటమి పార్టీల్లో చేరుతున్నారు. అయితే తాజాగా జనసేనలోకి భారీగా నేతలు వెళ్లడం విశేషం. వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ జనసేన పార్టీలో చేరారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి కూడా అదే బాటలో నడిచారు. జనసేన కేంద్ర కార్యాలయంలో ఈ ఇద్దరు నేతలు పవన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఇద్దరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పవన్.కైకలూరు కి చెందిన జయ మంగళ వెంకటరమణ గతంలో టిడిపిలో ఉండేవారు. ఈ ఎన్నికల కు ముందు ఆయన వైసీపీలో చేరారు. దీంతో ఎమ్మెల్సీగా పదవి దక్కింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వెంకటరమణ సైలెంట్ అయ్యారు. ఇటీవల పార్టీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. ఆయన తిరిగి టిడిపిలో చేరతారని ప్రచారం నడిచింది. కానీ అనూహ్యంగా జనసేనలోకి వచ్చారు. మంగళగిరి వైసీపీ టికెట్ ఆశించారు గంజి చిరంజీవి. కానీ జగన్ మొండి చేయి చూపారు. ఎన్నికల ఫలితాల తర్వాత సైలెంట్ అయిన చిరంజీవి.. ఇప్పుడు జనసేన లో చేరారు.అయితే టిడిపిలో చేరతారని భావించిన నేతలు అంతా.. జనసేనలోకి వస్తుండడం విశేషం. దీని వెనుక ప్రత్యేక వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఏ నియోజకవర్గంలో అయితే జనసేన బలోపేతం కావాల్సి ఉందో.. అటువంటి వాటిపై దృష్టి పెట్టారు పవన్. ఆ నియోజకవర్గాల్లో వైసీపీ కీలక నేతలను జనసేనలోకి రప్పిస్తున్నారు. తద్వారా పార్టీ బలోపేతంపై పవన్ దృష్టి పెట్టినట్లు సమాచారం. త్వరలో పవన్ జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్న సంగతి తెలిసింది

అలాంటోళ్లతోనే సమస్య

సమాజం చాలా తెలివైంది. అన్ని అంశాలను పసిగడుతుంది. తప్పులను సహించదు కూడా. తాము అధికారంలో ఉన్నాం కదా.. ఏం చేసినా చెల్లు బాటు అవుతుందని భావించే వారికి.. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి ఎదురైన పరిణామాలే ఉదాహరణ. ఎన్నికల్లో గెలుపోవటములకు ఒక్క పనితీరే కొలమానం కాదు. పార్టీతో పాటు తమ చుట్టూ ఉన్న వారి వ్యవహార శైలి సైతం ప్రభావం చూపుతుంది. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి అటువంటి నేతలు తెచ్చారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా, అటు తరువాత మాజీ మంత్రిగా కొడాలి నాని తమ ప్రత్యర్థులైన చంద్రబాబు, లోకేష్ లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడేవారు. ఏమాత్రం గౌరవం లేకుండా వాళ్లపై నోరు పారేసుకునేవారు. వైసిపి పై అసహ్యం ఏర్పడడానికి కొడాలి నాని తనవంతు పాత్రను పోషించారు. వైసీపీ అంటే సభ్యత, సంస్కారం లేని పార్టీగా విద్యావంతులు, తటస్థులు నెగిటివ్ ముద్ర వేయడానికి కొడాలి నాని తో పాటు మరికొందరు నాయకులు కారణంఅయితే వైసిపి అపజయంలో ఎదురైన గుణపాఠా లను నేర్చుకోవడం లేదు కూటమి ప్రభుత్వం. ఒకరిద్దరూ టిడిపి నాయకులు అచ్చం కొడాలి నాని లాగే మాట్లాడుతున్నారు. పార్టీకి నష్టం చేసేలా ఉన్నారు. సమాజంలో ఏ పార్టీతో సంబంధం లేని వారు సైతం ఉంటారన్న విషయాన్ని గ్రహించాలి. వారికి తప్పనిపిస్తే ఏ స్థాయిలో తిప్పి కొడతారో మొన్నటి వైసిపి ఓటమి తెలియజేస్తుంది. అయితే దానిని గుర్తించలేని స్థితిలో కొంతమంది టీడీపీ నేతలు ఉన్నారు. అప్పట్లో వైసీపీ నేతలు మాదిరిగా మాట్లాడుతున్నారు.తాజాగా మీడియా ముందుకు వచ్చారు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి. ఆయన సైతం కొడాలి నాని మాదిరిగా పదప్రయోగం చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పేర్ని నానిని ఉద్దేశించి.. ఏకంగా ప్రెస్ మీట్ లోనే ఒరేయ్, నా కొడకా, ఇంటి కాడికి వచ్చే తంత నీకు దిక్కు ఎవరు? లాంటి మాటలను అలవోకగా జేసీ ప్రభాకర్ రెడ్డి నోటి నుంచి వచ్చాయి. అయితే టిడిపి అనుకూల మీడియా దీనిపై రెచ్చిపోతోంది. కానీ ఇటువంటి అసభ్య కామెంట్స్ ను తటస్తులు హర్షించరు. అసహ్యించుకోవడం ఖాయం. మరి ఈ విషయంలో చంద్రబాబు జెసి ప్రభాకర్ రెడ్డిని కట్టడి చేస్తారా? అలానే వదిలేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ

విజయవాడ, జనవరి 1, ఏపీకి భారీగా పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రంలో 2 లక్షల 63వేల 411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. సచివాలయంలో జరిగిన ఎస్ఐ పీబీ సమావేశంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయిఇక దరఖాస్తు చేసుకున్న ప్రాజెక్టుల్లో 9 కీలక ప్రాజెక్టుల స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోద ముద్ర వేశారు. ఈ 9 ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. అంటే దాదాపు 2 లక్షల 63వేల 411కు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు.ఇందులో ప్రధానంగా నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్.. 6 వేల ఎకరాల విస్తీర్ణంలో 96వేల 862 కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతోంది. దీని ద్వారా 2వేల 400 మంది ఉపాధి లభించబోతోంది. అలాగే విశాఖ మిలీనియం టవర్స్ లో 80 కోట్ల రూపాయల పెట్టుబడితో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు టీసీఎస్ ముందుకొచ్చింది. దీనికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి ఆమోద ముద్ర వేశారు. దీని ద్వారా దాదాపు 2వేల మంది ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి.పెట్టుబడిదారులంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని చెప్పొచ్చు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన రాయితీలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పాలసీ దేశాన్ని కూడా ఆకర్షిస్తోందని చెప్పొచ్చు. ముఖ్యంగా చూసుకుంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీపీసీఎల్.. ఏపీలో భారీ ఎత్తున రిఫైనరీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. రామాయపట్నం పోర్టు దగ్గర వారికి 6వేల ఎకరాల ల్యాండ్ ఇవ్వడానికి ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. గుజరాత్ తర్వాత రెండో అతి పెద్ద రిఫైనరీ ఏపీలో ఏర్పాటు కానుందని చెప్పొచ్చు.టాటా. రిలయన్స్ లాంటి దిగ్గజ సంస్థలు క్లీన్ ఎనర్జీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నాయి. దీని ద్వారా లక్షలాది మంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నిన్న ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డు తీసుకున్న నిర్ణయాలతో దాదాపు 2 లక్షల 84వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించొచ్చు. ఎప్పటిలోగా ప్రాజెక్టులు పూర్తి చేస్తారు అనే వివరాలు కూడా తీసుకున్నారు.

- ఏపీకి పెట్టుబడుల వెల్లువ
- 9 ప్రాజెక్టుల ద్వారా లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు
- 2లక్షల 63వేల 411 మంది ఉద్యోగ అవకాశాలు
- నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ప్లాంట్
- 6వేల ఎకరాల విస్తీర్ణంలో రూ.96వేల 862 కోట్లతో 5 బ్లాకులు
- బీపీసీఎల్ ప్లాంట్ తో వచ్చే 20ఏళ్లలో 88వేల కోట్ల రూపాయల మేర ఆదాయం
- విశాఖ మిలీనియం టవర్స్ లో 80 కోట్ల రూపాయలతో టీసీఎస్ కార్యాలయం
- గ్రీన్ ఎనర్జీ పాలసీలో రూ.83వేల కోట్ల పెట్టుబడులు
- 2028 నాటికి ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేలా చర్యలు

## ఫుల్లుగా మందేసి కరెంట్ తీగలపై పడుకున్న మందుబాబు..

మన్యంపాలకొండ మండలం ఎం. సింగిపురం అనే గ్రామంలో ఓ వ్యక్తి మద్యానికి బానిస అయ్యాడు. ప్రతిరోజు మద్యం తాగనిదే అతడికి పూట గడవదు. మద్యం తాగపోతే అతడు అడుగు కూడా బయటికి వేయలేడు. చేతులు వణుకుతాయి . మనిషి మొత్తం షేక్ అవుతుంటాడు. అలాంటి వ్యక్తి పీకలదాకా మద్యం తాగాడు. పైగా నూతన సంవత్సరం కావడంతో మరింతగా మద్యం తాగాడు. దీంతో అతడి శరీరం వణికి పోవడం మొదలుపెట్టింది. కాళ్లు తడబడటం ప్రారంభమైంది. ఆ మైకం నుంచి తట్టుకోలేక అతడు బయటికి వచ్చాడు. వచ్చి రావడంతోనే పక్కన ఉన్నవాళ్లను ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టాడు. దుర్భాషలాడటం ప్రారంభించాడు. ఇదే మైకంలో ఏకంగా విద్యుత్ స్తంభం ఎక్కాడు. చుట్టుపక్కల వాళ్ళు వారించినప్పటికీ అతడు ఒప్పుకోలేదు. అదే మైకంలో అలానే స్తంభం ఎక్కాడు. దీంతో వెంటనే స్థానికులు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సరఫరాను నిలిపివేయించారు. విద్యుత్ స్తంభం పెట్టిన అతడు తీగలపై పడుకున్నాడు. అక్కడ చాలాసార్లు తనదైన విన్యాసాలు చేశాడు.

# ప్రతి ఆరుగురిలో ఒకరు... టీడీపీ సభ్యుడు

విజయవాడ, జనవరి 1,

తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది సభ్యత్వ నమోదులో దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ కనిపిస్తోంది. ఈ ఏడాది అక్టోబర్ 26న టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత చంద్రబాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 63 రోజుల్లో ప్రతిరోజు సగటున లక్షన్నర మంది సభ్యత్వం తీసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. డిసెంబర్ 31 తో సభ్యత్వ నమోదు ప్రక్రియ ముగిసింది. కానీ సంక్రాంతి వరకు పొడిగించాలని అధినేత చంద్రబాబు తో పాటు లోకేష్ కు పార్టీ శ్రేణుల నుంచి వినతులు అందాయి. పార్టీ క్యాడర్ తో పాటు ప్రజల నుంచి వస్తున్న స్పందనతో మరో 15 రోజులపాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. గతానికి భిన్నంగా ఈసారి పూర్తి డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఘోర పరాజయం ఎదురయింది. దీంతో పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. కానీ నారా లోకేష్ మాత్రం పార్టీ పటిష్టత కోసం చాలా రకాల చర్యలు చేపట్టారు. గత ఐదేళ్ల కాలంలో కార్యకర్తల సంక్షేమం కోసం రూ.138 కోట్లు ఖర్చు చేశారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచింది.

× సభ్యత్వ నమోదులో తొలి పది స్థానాలు సాధించిన నియోజకవర్గాలు

1, నెల్లూరు సిటీ- 1,46, 966

2. పాలకొల్లు- 1,44,992

3. ఆత్మకూరు- 1,34, 584

4. రాజంపేట- 1,29,783

5. కుప్పం- 1,28, 496

6. ఉండి- 1,14, 443

7. గురజాల- 1,08,839

8. వినుకొండ- 1,05,158

9. మంగళగిరి- 1,04, 122

10. కళ్యాణదుర్గం- 1,00,325 సభ్యత్వాలతో ముందు వరుసలో ఉన్నాయి.

# ఎలన్ మాస్క్ తన పేరు మార్చుకున్నారా...

న్యూయార్క్, జనవరి 1, (న్యూస్ పల్స్)

అమెరికన్ బిలియనీర్, ఎక్స్ యజమాని ఎలోన్ మస్క్ ప్లాట్‌ఫారమ్‌పై తన పేరును మార్చుకున్నారు. ఆయన ఎక్స్ లో తన పేరును కెకియస్ మాక్సిమస్‌గా మార్చుకున్నాడు. అతను తన ప్రొఫైల్ పిక్చర్ నుండి తన ఫోటోను తీసివేసి, దాని స్థానంలో 'పెప్ ది ఫ్రాగ్' మీమ్ ఫోటోను అప్ లోడ్ చేశాడు. ఇందులో పెప్ యోధుడిలా దుస్తులు ధరించి, చేతిలో గేమ్ జాయ్‌స్టిక్ పట్టుకుని ఉన్నారు. ఇంతకుముందు మస్క్ ట్విట్టర్ పేరును ఎక్స్ గా మార్చారు. మస్క్ తన సోషల్ మీడియా పోస్ట్‌ల కారణంగా తరచూ వార్తల ముఖ్యాంశాల్లో నిలిచారు. కెకియస్ మాక్సిమస్ ఒక మెమెకోయిన్, క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో పెద్ద పేరు. గత కొద్ది రోజులుగా దీనికి సంబంధించిన కార్యకలాపాలు పెరిగి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. దీని 24-గంటల ట్రేడింగ్ వాల్యూమ్ 2,734,948డాలర్లకి పెరిగింది. పెట్టుబడిదారులు దానిపై ఆసక్తి చూపుతున్నారు. డిసెంబర్ 27న గరిష్ట స్థాయికి చేరుకుంది. కెకియస్ మాక్సిమస్ లో తాజాగా భారీ జంప్ కనిపిస్తోంది. అయితే, ఫ్లాట్ ఫారమ్ పై తన పేరును ఎందుకు మార్చుకున్నాడో మస్క్ ఇంకా వివరించలేదు.మీమ్ కాయిన్స్ అనేది ఇంటర్నెట్‌లో జరుగుతున్న ట్రెండ్‌లు లేదా మీమ్‌ల ద్వారా ప్రేరణ పొందిన క్రిప్టోకరెన్సీ. కొన్ని సంవత్సరాల క్రితం కూడా మస్క్ షిబా ఇను ప్రేరేపిత డాడ్జ్‌కాయిన్ గురించి నిరంతరం ట్వీట్ చేయడం ద్వారా చాలా ప్రజాదరణ పొందేలా చేశారు.ఎలోన్ మస్క్ ప్రొఫైల్ పేరు, ప్రొఫైల్ ఫోటోను మార్చినప్పటికీ, అతని ప్రొఫైల్ ఇప్పటికీ ఉంది. మస్క్ ఇటీవల పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించిన క్రిప్టోకరెన్సీ "కేకియస్ మాక్సిమస్"లో పోస్ట్ చేయడం ప్రారంభించారు.

# నాని చుట్టూ ఉచ్చు

విజయవాడ, జనవరి 1

మాజీ మంత్రి పేర్ని నాని అరెస్ట్ కు రంగం సిద్ధం చేశారు. పోలీసులు ఇప్పటికే పేర్ని నానిపై కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని అరెస్ట్ చేసేందుకు సిద్ధమయినట్లు ప్రచారం జరుగుతుండటంతో పాటు రిమాండ్ రిపోర్టులోనూ ఆయనను నిందితుడిగా చేర్చడంతో ఆయనను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. పోలీసులు నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరు కాకపోవడంతో ఆయనను అరెస్ట్ చేసేందుకే ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. పేర్నినాని ఆదేశాల మేరకే రేషన్ బియ్యం మాయమయినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు పేర్నినానిని కూడా అరెస్ట్ చేసేందుకు రెడీ అయ్యారు.రేషన్ బియ్యం మాయం కేసులో అరెస్టయిన నలుగురికి న్యాయస్థానం పథ్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. ఈ కేసులో పేర్ని నాని ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దీంతో నానిని ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేసే అవకాశముందని తెలుస్తోంది. తన భార్య పేరిట మచిలీపట్నంలో గోదామును నిర్మించి అందులో పౌర సరఫరాల శాఖకు చెందిన బియ్యాన్ని నిల్వ ఉంచారు. అందులో నుంచి బియ్యం మాయమయ్యాయని తేలడంతో కొంత మొత్తాన్ని పేర్ని నాని కుటుంబం చెల్లించింది. అయితే 3కోట్లకు పైగా చెల్లించాలంటూ పౌరసరఫరాల శాఖ అధికారులు తిరిగి నోటీసులు జారీ చేశారు. అయితే దీనికి సంబంధించి ఇంకా పేర్ని నాని కుటుంబం ఇంకా మిగిలిన నిధులను చెల్లించలేదు. నేతలకు డౌటు ముందస్తు బెయిల్ కోసం... ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ పేరును ఏ1 నిందితురాలిగా చేర్చారు. అయితే పేర్నినాని జయసుధకు మచిలీపట్నం కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో పేర్ని నాని కొద్దిసేపటి క్రితం హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ పిటీషన్ వేశారు. తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ కోరారు. అయితే దీనిపై విచారణ జరగాల్సి ఉంది. లంచ్ మోషన్ పిటీషన్ లో పేర్ని నానికి ఊరట దక్కకుంటే ఈరోజు ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయి. మచిలీపట్నంలో ఇప్పటికే భారీ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసుల రెడీ అవుతుండటంతో ఆయనను అరెస్ట్ చేస్తారన్నప్రచారం జరుగుతుంది.

# మహిళా ఓటర్లే కీలకం

న్యూఢిల్లీ, జనవరి 1, ఎన్నికలు వచ్చాయంటే సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు ముందుకొస్తాయి. ఏ వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉంటే వారిని ఆకట్టుకోవడం కోసం ఏం చేయాలా అని అన్ని పార్టీలూ ఆలోచిస్తుంటాయి. త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పుడు ఇలాంటి సమీకరణాలతో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు సమీపిస్తున్న వేళ ఈ పట్టణ రాష్ట్రంలో వర్గాలు, ప్రాంతాలవారిగా ఓటర్లను విభజించి ఆకట్టుకునే ప్రయత్నాలు సైతం ఊపందుకున్నాయి. ఇందులో



అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నవారు ఢిల్లీలో నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు. నగర జనాభాలో 40 లక్షల మంది.. అంటే 24 శాతం ఈ ప్రాంతానికి చెందినవారేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో నివసించే సమూహం ఎటు మొగ్గుచూపితే అటు అధికారం కైవసమవుతుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అసలు పూర్వాంచల్ అంటే ఏంటి.. ఆ ప్రాంతం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ఢిల్లీలో ఎందుకు నివాసం ఉంటున్నారు.. గత ఎన్నికల్లో వారంతా ఏ పార్టీ వైపు మొగ్గుచూపారు.. వంటి అనేక సందేహాలు తలెత్తుతున్నాయి.హిందీలో 'పూర్వ్' అంటే తూర్పు అని అర్థం. పశ్చిమాన రాజస్థాన్, హర్యానా నుంచి తూర్పున బిహార్, జార్ఖండ్ వరకు హిందీ మాట్లాడే ప్రజలున్న భారతదేశంలో తూర్పు ప్రాంతాన్ని పూర్వాంచల్ అంటారు. ఇది ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాలు (గోరఖ్‌పూర్, వారణాసి)తో పాటు బిహార్, జార్ఖండ్ రాష్ట్రాల వరకు విస్తరించి ఉంది. ఇక్కడి ప్రజలు హిందీలో ఓ ప్రత్యేక యాస (భోజ్‌పురి) మాట్లాడతారు. భాష మాత్రమే కాదు, ఆహార, సంస్కృతుల్లోనూ మిగతా ప్రాంతాలతో పోల్చితే భిన్నత్వం కనిపిస్తుంది. రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్ అంతటా గోధుమ ప్రధాన ఆహారం కాగా, పూర్వాంచల్ వాసులు మాత్రం వరి అన్నాన్నే ఎక్కువగా ఇష్టపడతారు. మిగతా ప్రాంతాలతో సంబంధంలేని ప్రత్యేక పర్వదినాలు ఈ ప్రాంతంలో కనిపిస్తాయి.సామాజిక, ఆర్థిక స్థితిగతుల ప్రకారం చూస్తే మిగతా దేశం కంటే ఈ ప్రాంతవాసుల్లో ఎక్కువ మంది దారిద్ర్యరేఖకు దిగువన కనిపిస్తారు. అందుకే దేశవ్యాప్తంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న ప్రాంతాలకు వలసపోతూ ఉపాధి వెతుక్కుంటూ ఉంటారు. భవన నిర్మాణ కార్మికుల నుంచి డ్రైవర్లు, స్వీపర్లు, సెక్యూరిటీ గార్డులు వంటి కింది స్థాయి ఉద్యోగాల్లో వీరు ఎక్కువగా కనిపిస్తారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఇలా ఉపాధి కోసం వచ్చి నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు నగర జనాభాలో 4వ వంతు ఆక్రమించారు. అంటే ప్రతి నలుగురిలో ఒకరు ఈ ప్రాంతానికి చెందినవారని అర్థం. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలుండగా, వాటిలో 17 నుంచి 20 అసెంబ్లీ స్థానాల్లో పూర్వాంచల్ ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంది. మరికొన్ని నియోజకవర్గాల్లో గణనీయంగా ఉంది.ఢిల్లీలో వరుసగా రెండు పర్యాయాలు ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించడం వెనుక పూర్వాంచల్ ఓటర్ల పాత్రే కీలకమని గ్రహించిన భారతీయ జనతా పార్టీ (ఃఏఖ).. వారిని ఆకట్టుకోవడం కోసం వ్యూహాలు రచిస్తోంది. పేద, దిగువ మధ్యతరగతి జనాభా ఎక్కువగా ఉన్న పూర్వాంచల్ ఓటర్లు.. కేజ్రీవాల్ ప్రకటించే ఉచిత విద్యుత్తు, మెరుగైన ప్రభుత్వ పాఠశాలలు, మహల్లా క్లినిక్‌ల ద్వారా గల్లీల్లో లభించే వైద్యం వంటి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఆ పార్టీకి కొమ్ముకాస్తూ వచ్చారు. తమకు బలమైన ఓటుబ్యాంకుగా మారిన పూర్వాంచల్ ఓటర్లను జాబితా నుంచి తొలగించేలా బీజేపీ కుట్ర చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్న కమలనాథులు.. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకోవడం కోసం ఆ ప్రాంతానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రచారపర్వంలో రంగంలోకి దించుతున్నారుఈ క్రమంలో భోజ్‌పురి గాయకుడు, బీజేపీ ఎంపీ మనోజ్ తివారీతో పాటు బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని ఎన్నికల ప్రచారపర్వంలో ముందు వరుసలో నిలబెట్టింది. బిజెపి తన ఎన్‌డిఎ మిత్రపక్షాలు జెడియు మరియు ఎల్‌జెపికి కొన్ని సీట్లు ఇవ్వాలని కూడా ప్లాన్ చేసింది, తద్వారా బిహార్‌తో సంబంధం ఉన్న ఈ మిత్రపక్షాల కారణంగా పూర్వాంచలి ఓటర్లు బిజెపిలో చేరారు. బిజెపి ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బీహార్ ఉప ముఖ్యమంత్రులను మాత్రమే కాకుండా, అరవింద్ కేజ్రీవాల్‌ను ఎదుర్కోవడానికి బీహార్ మరియు తూర్పు యుపి నుండి చాలా మంది సీనియర్ ఎంపీలు మరియు నాయకులను కూడా రంగంలోకి దింపుతోంది.ఇదొక్కటే కాదు, బీజేపీ తమ పూర్వాంచల్ మోర్చాతో సహా అన్ని మోర్చాలకు పూర్వాంచల్ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రచార కార్యక్రమాలను అప్పగించింది. గతంలో నిర్వహించిన "చాయ్ పే చర్చ" (టీ తాగుతూ చర్చించడం) మాదిరిగా "లిట్టీ–చోఖా పే చర్చ" జరుపాలని సూచించింది. లిట్టి–చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో పేరెన్నికగల వంటకం. హైదరాబాద్ బిర్యానీ, ఆగ్రా పేటా, దక్షిణదిన ఇడ్లీ తరహాలో లిట్టి చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఇది ఎక్కడైనా కనిపించింది అంటే అక్కడ పూర్వాంచల్ వాసులు ఉన్నారని అర్థం. లిట్టీ–చోఖా మీద చర్చించడం ద్వారా ఆ ప్రాంత ఓటర్లను ఆకట్టుకోవచ్చన్నది కమలనాథుల వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో పాటు ఇదే మాదిరిగా ఓ డజను పథకాలను బీజేపీ అమలు చేయబోతోంది. ఈ కార్యక్రమాల్లో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన జాతీయ, ప్రాంతీయ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.విజయానికి దారితీసే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకూడదన్నది బీజేపీ విధానం. అందులో భాగంగా పూర్వాంచల్ ఓటర్లకు దగ్గరయ్యేందుకు "పూర్వాంచల్ స్వాభిమాన్ సమ్మేళనం", పూర్వాంచల్ సాంస్కృతిక కమిటీ సంప్రదింపు ప్రచారం, "పూర్వాంచల్ సమాజ్ సంవాదం" వంటి కార్యక్రమాలలో 150 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మరియు 25,000 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ఈ కార్యక్రమాల కంటే ఈ సమాజానికి రాజకీయ భాగస్వామ్యం ఇవ్వడం ద్వారా మాత్రమే బీజేపీ లాభపడుతుందని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. అందుకే ఒక్కో బూత్‌లో కనీసం ఐదుగురు పూర్వాంచలి బీజేపీ నేతలు, కార్యకరతలను పార్టీ సిద్ధం చేస్తుంది.అలాగే 1,200 సభలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. పూర్వాంచల్ ప్రాంతంలో పట్టున్న మిత్రపక్ష రాజకీయ పార్టీలు జనతాదళ్ (యునైటెడ్), లోక్‌జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్) వంటి పార్టీలకు ఢిల్లీ అసెంబ్లీలో సీట్లు కేటాయించి పోటీ చేయించే ఆలోచనలో కూడా కమలనాథులు ఉన్నట్టు సమాచారం. ఇలా బహుముఖ వ్యూహంతో పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకుని ఈ సారి ఎలాగైనా సరే ఢిల్లీ గద్దెపై కమలం జెండా ఎగరేయాలన్న కృతనిశ్చయంతో కాషాయ పార్టీ ఉంది.

# ఎయిడ్స్ కు టీకా...

లండన్, జనవరి 1 ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ వ్యాధికి టీకా వచ్చేసింది. ఈ టీకా కోసం ప్రపంచం కొన్ని సంవత్సరాలుగా కళ్లు కాయలు కాచే విధంగా ఎదురుచూస్తోంది. 2000 నుంచి 2008 వరకు ప్రపంచం మొత్తం ఎయిడ్స్ అంటే భయపడిపోయింది. ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది.ఆసియా, ఆఫ్రికా అని తేడా లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఎయిడ్స్ నివారణ పై.. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై



విస్తృతంగా ప్రచారం చేసింది. బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. నాడు పులిరాజాకు ఎయిడ్స్ వస్తుందా అనే యాడ్ విస్తృతంగా ప్రచారం, ప్రసారం కావడానికి ప్రధాన కారణం కూడా అదే. అయితే ఎయిడ్స్ వల్ల నాటి రోజుల్లో లక్షలాది మంది చనిపోయారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో చాలామంది కన్నుమూశారు. ఎయిడ్స్ వచ్చిన వారిని సామాజికంగా బహిష్కరించడంతో నరకం చూశారు. అందువల్లే ఎయిడ్స్ పై ప్రపంచ దేశాలు యుద్ధం ప్రకటించాయి. నివారణకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాయి. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అయితే సెలబ్రిటీలు తమ బాధ్యతగా ఎయిడ్స్ నివారణ పై ప్రచారం నిర్వహించారు. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమవంతుగా వివరించే ప్రయత్నం చేశారు.2009 తర్వాత జరిగిన పరిశోధనల అనంతరం ఎయిడ్స్ నివారణకు మందులు అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల ఎయిడ్స్ తగ్గకపోయినప్పటికీ.. రోగి జీవిత కాలాన్ని పెంపొందించే అవకాశం దక్కింది. పరిశోధనలు నిత్యం జరగడం వల్ల కొత్త కొత్త మందులు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఎన్ని మందులు అందుబాటులోకి వచ్చినా ఎయిడ్స్ నివారణ మాత్రమే సాధ్యమైంది. రోగి జీవితకాలం పెంపొందించడం మాత్రమే సాధ్యపడింది. కానీ ఎయిడ్స్ నిర్మూలన అనేది వీలు కాలేదు. అయితే ఇప్పుడు ప్రపంచానికి శుభవార్త చెప్పే విధంగా ఎయిడ్స్ శాశ్వత నిర్మూలనకు వ్యాక్సిన్ వచ్చింది. గిలీడ్ సైన్సెస్ అనే సంస్థ ఒవనిజీఇ-జీజూజూజీలతితీ అనే టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. వచ్చే మూడు సంవత్సరాలలో ఈ టీకా 20 లక్షల మంది దాకా చేరుతుంది. దక్షిణాఫ్రికా, టాంజానియా ప్రాంతాలలో ఈ వ్యాక్సిన్ కు సంబంధించి ట్రయల్ నిర్వహించారు. దీనివల్ల మెరుగైన ఫలితాలు వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దక్షిణాఫ్రికా, టాంజానియా లో ఎయిడ్స్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ మరణాలు కూడా అదే సంఖ్యలో చోటు చేసుకుంటున్నాయి. అందువల్లే ఇక్కడ ట్రయల్స్ నిర్వహించారు. అవి విజయవంతం కావడంతో ఎయిడ్స్ టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. ప్రతి ఏడాది రెండుసార్లు ఈ టీకా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే దీని ధర ఎంత అనేది బయటికి చెప్పలేదు. వ్యాక్సిన్ బయటికి రావడంతో.. మరో మూడు నెలల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. రకరకాల అపహాలు చెలరేగుతున్నాయి. వ్యాక్సిన్ ధర పేదలకు అందుబాటులో ఉండదని.. కేవలం శ్రీమంతులకు మాత్రమే దీనిని కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని.. ఐక్యరాజ్యసమితి అనుబంధ ఆరోగ్య విభాగం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఈ వ్యాక్సిన్ ను పేద దేశాలకు ఉచితంగా అందించాలనే డిమాండ్లు మొదలయ్యాయి. అయితే ఈ వ్యాక్సిన్ ను కేవలం గిలీడ్ సైన్సెస్ మాత్రమే అభివృద్ధి చేసిన నేపథ్యంలో.. దానికి మాత్రమే పేటెంట్ రైట్స్ ఉంటాయని తెలుస్తోంది. ఈ వ్యాక్సిన్ తయారీకి ఆ కంపెనీ భారీగా నగదు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది.ఎయిడ్స్ 1983లో వెలుగులోకి వచ్చింది. దీనిని మొట్టమొదటిసారిగా అమెరికాలో గుర్తించారు. ఆ తర్వాత ఈ వ్యాధి అన్ని దేశాలకు విస్తరించింది. ఎయిడ్స్ అనేది ప్రపంచ దేశాలకు పెను ముప్పుగా మారింది. దీంతో ఎయిడ్స్ కు మందు లేదు.. నివారణ మాత్రమే సాధ్యం అనే నినాదం అప్పట్లో పుట్టుకొచ్చింది. ఎయిడ్స్ వల్ల ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా 4.2 కోట్ల మంది చనిపోయారు. మొత్తంగా 8.8 కోట్ల మందికి ఈ వ్యాధి సోకింది. గత ఏడాది చివరి నాటికి నాలుగు కోట్ల మంది ఎయిడ్స్ తోనే బతికీడుస్తున్నారు.. వారు మందులు వాడుతూ తమ జీవిత కాలాన్ని పెంచుకుంటున్నారు.

# ఆ ఇద్దరిలో ఎవరికి...

హైదరాబాద్, జనవరి 1,

తెలంగాణ కాషాయ దళపతి రేసులో చాలా మంది నేతల పేర్లు వినిపించాయి. బండి సంజయ్‌ని మళ్లీ అధ్యక్షుడిగా నియమిస్తారని ప్రచారం జరిగింది. ఈటల రాజేందర్‌కు పార్టీ పగ్గాలు ఇస్తారని లీకులు వచ్చాయి. డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, రామచందర్‌రావు పేర్లు పార్టీ అధ్యక్ష రేసులో బలంగా వినిపించాయి. అయితే అందరినీ కలుపుకుపోయే ఫైర్ బ్రాండ్ లీడర్ కోసం అధిష్టానం దృష్టి పెట్టిందటతెలంగాణలో ఎనిమిది ఎంపీలను గెలుచుకున్న బీజేపీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అధికారం చేజిక్కించుకోవాలని లెక్కలు వేసుకుంటోంది. అందుకే ఈసారి పార్టీ అధ్యక్షుడి ఎంపికలో చాలా అంశాలను బేరీజు వేసుకుంటోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి రేసులో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయటికి వస్తుండటంతో ఎంతకు కొలిక్కి రావడం లేకుండా పోయింది. పార్టీలో అంతర్గతంగా ఏ ఇద్దరు నాయకులు కలిసినా కొత్త సారథి ఎవరనే దానిపైనే చర్చ జరుగుతోంది.ఈ క్రమంలోనే పలువురు నాయకుల పేర్లు తెరపైకి వస్తుండగా ..వాళ్ల ప్లస్‌లు, మైనస్‌లపై డిస్కషన్స్ జరుగుతున్నాయి. ఇదే సమయంలో బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎవరైతే బాగుంటుందని అభిప్రాయ సేకరణ చేస్తుందట పార్టీ హైకమాండ్. కాస్త దూకుడుగా ఉంటూ, అందరిని కలుపుకుపోతూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసే నేత కోసం సెర్చ్ చేస్తోందట కమలం పార్టీ అధిష్టానం.తెలంగాణ బీజేపీ చీఫ్‌గా సిట్టింగ్ ఎమ్మెల్యే లేదా ఎంపీని ఎంపిక చేయాలని ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు. అయితే ఎంపీగా ఉన్న నేతను అధ్యక్షుడిగా నియమిస్తేనే బెటర్ అనే భావనకు బీజేపీ హైకమాండ్ వచ్చిందట. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి రేసులో..ఎనిమిది ఎంపీల్లో ఐదుగురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు రేస్‌లో ఉన్నారన్నది బీజేపీ వర్గాల సమాచారం. ఈ ఐదుగురిలో ఎవరికి అధ్యక్ష పదవి కట్టబెట్టాలన్నదానిపై సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు హస్తిన పెద్దలు. అయితే ఫైనల్‌గా ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు పేర్లను ఢిల్లీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోని ఎవరి స్టాయిలో వారు లాబీయింగ్ నే అరవింద్, రఘునందన్ రావు..ఇద్దరు పార్టీ పెద్దలకు తమ మనసులోని మాట చెప్పుకుని ఎవరి స్టాయిలో వారు లాబీయింగ్ చేస్తున్నారట. అయితే పార్టీ అధిష్టానం మనసులో ఏముందోనన్న సస్పెన్స్ అంతకంతకూ పెరుగుతోంది. మరోవైపు బీసీ అజెండాతో ముందుకు వెళ్లాలని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీ పెద్దలకు చెబుతున్నారట.కానీ, పొలిటికల్ సిచ్యువేషన్‌ను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటామని అధిష్టానం అంటోందట. దాంతో ఈ సారి రాజకీయ అవసరాల కోణంలో తెలంగాణ అధ్యక్ష ఎన్నిక ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణలో పక్కాగా పొలిటికల్ అవసరాలు తీర్చేలా కొత్త అధ్యక్షుడి సెలక్షన్ ఉంటుందన్న ఢిల్లీ పెద్దలు ఇప్పటికే ఇండైరెక్ట్‌గా చెప్పేశారట. దీంతో ధర్మపురి అరవింద్, రఘునందన్ రావులలో ఎవరిని తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి వరిస్తుందోనన్న ఉత్కంఠ మాత్రం కంటిన్యూ అవుతోంది.

## దుర్గ గుడి ఈవో గా భాధ్యత లు స్వీకరించిన రామ చంద్ర మోహన్

విజయవాడ

దుర్గ గుడి ఈవోగా రామచంద్ర మోహన్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. కె.ఎస్ రామరావు పదవీ విరమణ సందర్భంగా దుర్గ గుడికి ఇంచార్జి ఈవో గా ఏడిసి రామచంద్ర మోహన్ ను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా రామచంద్ర మోహన్ ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకొని, వేదపండితుల ఆశీర్వచనం పొందారు. తరువాత అనంతరం కె ఎస్ రామరావు నుండి ఈవో గా భాధ్యతలు స్వీకరించారు.

# పవన్ వన్ సైడ్ అవుతున్నారా...

హైదరాబాద్, జనవరి 1 ( ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బీజేపీకి మిత్రపక్షంగా ఉన్నారు. ఆయన ఏపీలో కూటమి ఏర్పాటు కావడానికి ప్రధాన కారణం. ఒకరకంగా బీజేపీ, టీడీపీని ఒక వేదికపైకి చేర్చడానికి పవన్ కల్యాణ్ ముఖ్య కారణం. పవన్ కల్యాణ్ వల్లనే ఆంధ్రప్రదేశ్ లో కూటమి విజయం సాధించింది. మరోవైపు నేరుగా ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాలతో సత్సంబంధాలతో పాటు సాన్నిహిత్యం కూడా ఉంది. అలాగే పవన్ కల్యాణ్ అన్నా కూడా ఢిల్లీ పెద్దలకు ప్రేమ, గౌరవం కూడా. పవన్ కల్యాణ్ ను రాజకీయంగా ఎలా ఉపయోగించుకోవాలో కేంద్ర నాయకత్వం కూడా ఆలోచిస్తుంది. అదే సమయంలో దక్షిణ భారత దేశంలో క్రౌడ్ పుల్లర్ గా కూడా పవన్ కల్యాణ్ ను సెంట్రల్ పార్టీ గుర్తిస్తుంది. అయితే పవన్ కల్యాణ్ మాత్రం కాంగ్రెస్ ముఖ్యమంత్రిని వెనకేసుకు రావడం, పొగడ్తలతో ముంచెత్తడం, ప్రశంసలను కురిపించడం ఇప్పుడు ఏపీలోనే కాదు ముఖ్యంగా తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. సంధ్య థియేటర్ లో జరిగిన ఘటనపై పవన్ కల్యాణ్ తొలిసారి మీడియా ముందు స్పందించారు. అయితే ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి తప్పేమీ లేదన్నట్లు ఆయన అన్నారు. రేవంత్ స్థానంలో ఎవరున్నా అదే చేసేవారని, రేవంత్ సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కూడా కొనియాడరు. ఈ ఘటనలో పుష్ప టీం తప్పేనంటూ పవన్ కల్యాణ్ తెగేసి చెప్పారు. అంతేకాదు ఒకరకంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వెనకేసుకు వచ్చారు. అయితే దీనిపై బీజేపీ నేతలు మాత్రం ఒకింత అసహనంతో ఉన్నట్లు తెలుస్తుంది. ముందస్తు బెయిల్ కు యత్నం బీజేపీ నేతలు మాత్రం... పుష్ప ఘటన తర్వాత జరిగిన పరిణామాలపై ఇటు ఏపీ బీజేపీలోని నేతలు, అటు తెలంగాణ బీజేపీ యావత్తూ అల్లు అర్జున్ వైపు నిలబడింది. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా అనేక స్టేట్ మెంట్లు ఇచ్చారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు అల్లు అర్జున్ ను వెనకేసుకు వచ్చారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరి సయితం కూడా అల్లు అర్జున్



తప్పేమీ లేదని ప్రకటన చేశారు. కానీ ఇందుకు విరుద్ధంగా కూటమిలో ఉన్న పవన్ కల్యాణ్ మాత్రం తప్పు అల్లు అర్జున్ టీందేనని తేల్చి చెప్పడంతో రేవంత్ కు మరింతగా క్రేజ్ పెరిగిందంటున్నారు. ఇప్పటి వరకూ మెగా ఫ్యాన్స్, బన్నీ ఫ్యాన్స్ లో ఒకింత వ్యతిరేకత ఉన్నప్పటికీ పవన్ కల్యాణ్ స్టేట్ మెంట్ తో కొంత మైలేజీ పెరిగిందన్న అభిప్రాయం బీజేపీ నేతల్లో వ్యక్తమవుతుంది. సున్నితమైన అంశంపై... మిత్రపక్షంగా ఉన్నప్పుడు ఒక సున్నితమైన అంశంపై మౌనంగానైనా ఉండాలి. లేదంటే మిత్రపక్షంలోని పార్టీలకు అనుగుణంగా వ్యవహరించాలి. అంతే తప్ప అందుకు విరుద్ధంగా ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రిపై ప్రశంసలు కురిపించడం ఏంటన్న ప్రశ్నలు ఇప్పుడు కమలనాధుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్లు మాట్లాడే రకం కావడంతో ఆయన తన మనసులో ఉన్నది ఆఫ్ ది రికార్డులో చెప్పారని, అంటే చిట్ చాట్ లోనే ఆయన ఈ రకంగా స్పందించారని, బహిరంగ వేదికలపై ఎక్కడా ఈ విషయంపై రెస్పాన్స్ కాలేదన్న విషయాన్ని కూడా జనసేన నేతలు గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద మిత్ర పక్షంగా ఉన్న పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతలకు వత్తాసు పలకడంపై ప్రధానంగా తెలంగాణ బీజేపీ నేతలు గుర్రుగానే ఉన్నారు.

# మూసీ పనులు మళ్లీ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 1, మూసీ ప్రాజెక్టు ఊసే ఈ మధ్య కాలంలో వినిపించడం లేదు. మూసీ నది ప్రక్షాళన చేపట్టాలని భావించిన తెలంగాణ ప్రభుత్వం అందుకు అనుగుణంగా అడుగులు వేసింది. కొన్ని రోజులు జీహెచ్ఎంసీ అధికారులు హడావిడి చేశారు



మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఇళ్లకు నోటీసులు అందించారు. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లేను ఖాళీ చేయించారు. వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించి అక్కడకు తరలించగలిగింది. ఇక ప్రాజెక్టు ఊపందుకుంటుందన్న సమయంలో కొద్ది రోజుల నుంచి ఆ ప్రాజెక్టు గురించి ఇటు అధికారులు కానీ, ఇటు ప్రభుత్వం కానీ పట్టించుకోలేదు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకావడంతో పాటు పూర్తి స్థాయిలో ఒకేసారి మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసాలను తొలగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తుంది. సంక్రాంతి తర్వాత పనులు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇప్పటికే డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రభుత్వం కేటాయిస్తూ వస్తుంది. దీంతో కొత్త ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. పేదలయితే డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించడం ఇప్పటికే నిర్ణయం అయిపోయింది. దీనిపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. అలాగే కొన్ని ప్రాంతాల్లో సొంత భవనాలను నిర్మించుకుని ఏళ్ల తరబడి నివాసముంటున్నారు. వారికి అన్ని అనుమతులున్నాయి. అలాంటి వారిని అక్కడి నుంచి వారి అనుమతితోనే భవనాలను కూల్చి వేయాలన్న ఆలోచనతో రేవంత్ సర్కార్ ఉన్నట్లు అధికారిక సమాచారం. కొత్త ఏడాదిలో మూసీ నది పునరుజ్జీవం పనులు ప్రారంభం చేసేందుకు సిద్ధమయ్యారు ఇందుకోసం తొలి నాళ్లలో ప్రస్తుతముంటున్న భవనానికి సమీపంలోనే ప్రభుత్వ స్థలం ఉంటే రెండు వందల గజాల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. కానీ మరో ప్రతిపాదన కూడా తెరమీదకు వచ్చింది. మూసీ నిర్వాసితులకు అండగా ఉండేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమయింది. అందులో భాగంగా భూసేకరణ చట్టంప్రకారం పరిహారంతో పాటు బాధితుల కోసం 15వేల ఇళ్లను కేటాయించనుంది. దీంతో పాటు బాధితులు ఇల్లు కట్టుకునేందుకు అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ 150 గజాల స్థలం ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనతో వస్తే నిర్వాసితులు అంగీకారం తెలిపే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తుంది. మొత్తం మీద మరికొన్ని రోజుల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ ప్రాజెక్టును మళ్లీ యాక్టివ్ చేసి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నివాస భవనాలను కూల్చివేసే ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిసింది.

# గ్రాడ్యుయేట్ ఎన్నికకు గులాబీ దూరమేనా



కరీంనగర్, జనవరి 1, ఎన్నిక ఏదైనా.. రాష్ట్రంలో ఏ మూలన ఏ పోస్ట్‌కు ఎలక్షన్స్ జరిగినా..ఒకప్పుడు గులాబీ పార్టీ హవానే వేరు. బీఆర్ఎస్ పార్టీకి పోటీగా అభ్యర్థిని బరిలోకి దింపాలంటేనే ఆలోచించే పరిస్థితి. సీన్ కట్ చేస్తే ఇప్పుడదే పార్టీ..పోటీ చేయాలా వద్దా అని డైలమాలో ఉందట. కంచుకోటగా ఉన్న ఆ నాలుగు జిల్లాల్లో వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంటెస్ట్ చేయొద్దని భావిస్తోందట. ఆశావహులు ఉన్నా..టికెట్ కోసం నేతలు పోటీ పడుతున్నా.. అధిష్టానం మాత్రం రుకో జర సబర్ కరో అంటోందట.మార్చిలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటుకు ఎన్నికలు రాబోతున్నాయి. ఆ సీటులో సీనియర్ నేత జీవన్‌రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్నారు. గతంలో ఈ సీటును రెండుసార్లు గెలుచుకుంది బీఆర్ఎస్. కానీ ఇప్పుడు పోటీ చేయాలంటేనే ఆలోచిస్తోంది.తెలంగాణ ఉద్యమ సమయంలో కోరి మరీ ఎన్నికలను తెచ్చుకున్న గులాబీ పార్టీ అపోజిషన్‌లోకి వచ్చేసరికి డీలా పడిపోయింది. అంతేకాదు వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫైట్‌లో ఓటమి..లోక్‌సభ ఎన్నికల్లో పరాభవంతో..కారు రూట్ మార్చినట్లు కనిపిస్తోంది. పోటీ చేసి ఓడిపోతే..పార్టీ వీక్ అయిందన్న టాక్ పోతుంది..అందుకే పోటీనే చేయకపోతే బెటరనే ఆలోచన చేస్తున్నారట గులాబీ బాస్.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ మండలి సభ్యుల ఎన్నికలు, కరీంనగర్ స్థానిక సంస్థల కోటా మండలి ఎన్నికలు వచ్చేనెల మార్చి నాటికి పూర్తి కావాల్సి ఉంది. శాసనమండలి ఎన్నికలు కావడంతో సిట్టింగ్ శాసన మండలి సభ్యుల పదవీకాలం పూర్తికాకముందే ఈ ఎన్నికలను ఎన్నికల సంఘం పూర్తి చేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఈ మూడు సీట్లలో పోటీపై గులాబీ పార్టీ ఓ నిర్ణయానికి రాలేకపోతోంది.ప్రస్తుత రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగానే ఉండాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎంతోమంది ఆశావహులు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నా..పార్టీ పెద్దలు మాత్రం ఈ వ్యవహారంపై దృష్టి పెట్టకపోవడంతో నేతలు కూడా ఆశలు వదులుకుంటున్నట్లు తెలుస్తోంది.సాధారణ ఎన్నికలతో పోలిస్తే అతి తక్కువ మంది ఓటర్లు ఉండే ఈ ఎన్నికల్లో పోటీ చేసినా సానుకూల ఫలితాలు దక్కే అవకాశం లేదని గులాబీ పార్టీ అంచనా వేస్తుందట. ఈ స్థానాల్లో ప్రస్తుతం బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోయినా..ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేసినా విజయం దక్కించుకోలేమన్న అభిప్రాయంతో గులాబీ దళపతి ఉన్నట్లు టాక్. అందుకే పోటీకి దూరంగా ఉండాలన్న సంకేతాలు ఇచ్చారని తెలుస్తోంది.కొంతమంది ఆశావాహులు పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నా..పార్టీ నిర్ణయం తీసుకోకపోవడంతో డిఫెన్స్‌లో పడ్డట్టు తెలుస్తుంది. పార్టీ అధికారికంగా అభ్యర్థిని అనౌన్స్ చేసి సహకరిస్తేనే పోటీకి తాము సిద్ధమన్న అభిప్రాయాన్ని కొంతమంది నేతలు వ్యక్తం చేస్తున్నారు.ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయం ఇలా ఉంటే..స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రభావం చూపించకపోవచ్చని గులాబీ పార్టీ నేతలు భావిస్తున్నారట. ఈ కారణంగానే ఎన్నికలకు దూరంగా ఉండాలన్న అభిప్రాయంతో బీఆర్ఎస్ అధినేత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసరికి గులాబీ పార్టీ అధిష్టానం ఆలోచన మారుతుందా..లేక పోటీకే దూరంగానే ఉ ంటారా అన్నది వేచి చూడాలి.

# ఆరుహామీల అప్ డేట్ ఏంటంటే....

హైదరాబాద్,జనవరి 1, తెలంగాణలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను హామీలుగా ఇచ్చింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తుంది. ఇప్పటి వరకూ ఆరు గ్యారంటీలలో ఎన్ని అమలయ్యాయి? దానిపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. ఆరు గ్యారంటీలతోనే కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని ముక్తకంఠంతో నేతలందరూ చెప్పడంతో జనం కూడా నమ్మారు. కానీ అందులో కొన్నింటిని ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల్లోనే అమలు చేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత వేగంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అందరూ




భావించారు.డిసెంబరు 7వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తే తొమ్మిదో తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం సూపర్ సక్సెస్ అయింది. ఆర్టీసీలో ఆక్యుపెన్సీ రేటు పెరగడవే కాకుండా అదనపు ఆదాయాన్ని కూడా తెచ్చిపెట్టిందంటున్నారు. అత్యంత వేగంగా ఈ పథకాన్ని గ్రౌండ్ చేయడంతో ఇక ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయని అందరూ భావించారు. కానీ తర్వాత హామీల అమలులో కొంత ఆలస్యం జరిగింది. రెండు వందల యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తుకు పెద్దగా రెస్పాన్స్ రావడం లేదంటున్నారు. ఎందుకంటే చాలా మందికి ఈ పథకం అందడం లేదని చెబుతున్నారు. అదే సమయంలో ఎక్కువ మందికి ఈ పథకంలో కోత పెట్టారన్న విమర్శలు కూడా బాగానే వినిపిస్తున్నాయి. రైతు భరోసా విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన మంత్రి కొందరికే అందడంతో... ఇక రైతులకు రెండు లక్షల వరకూ రైతు రుణ మాఫీ కూడా సక్రమంగా అమలుకాలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. రెండు లక్షల రుణం కొందరికే అందిందని, అందరికీ అందలేదని అనేక ప్రాంతాల్లో రైతులు ఆందోళనకు కూడా దిగారు. తాజాగా రైతు భరోసా నిధులను కూడా సంక్రాంతికి విడుదల చేస్తామని చెప్పారు. దీనిపై విధివిధానాలు ఇంకా నిర్ణయించలేదు. కానీ అందుతున్న సమాచారాన్ని బట్టి ఈ పథకం కింద కూడా అందరికీ అందేది లేదన్నది అర్థం అవుతుంది. కొందరికిపెట్టి మరికొందరికి గతంలో వచ్చేసొమ్ములు రాకుంటే వారంతా వ్యతిరేకమయ్యే అవకాశముందన్నఆందోళనవ్యక్తమవుతుంది. అదే ఇప్పుడు కాంగ్రెస్ నేతల్లో టెన్షన్ ప్రారంభమయింది. పథకాలను అమలు చేస్తున్నారు సరే.. అందరికీ కాకుండా కొందరికే అందడంపై పార్టీలోనే కొంత అసంతృప్తులు వినపడుతున్నాయి.

01. మహాలక్ష్మి పథకం

ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్ – అమలు చేశారు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం – అమలు చేశారు

మహిళలకు నెలకు రెండు వేలు – అమలు కాలేదు

02. రైతుల కోసం

వరి రైతులకు ఐదు వందల బోనస్ – అమలు చేశారు

రెండు లక్షల రుణ మాఫీ – అమలు చేశారు

రైతు భరోసా – సంక్రాంతికి అమలు

03. గృహజ్యోతి

ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్లు విద్యుత్తు ఉచితం – అమలు చేశారు

04. పేదల కోసం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం –సంక్రాంతి నుంచి అమలు

05. యువ వికాసం

ఐదు లక్షల విద్యాభరోసా కార్డు – అమలు చేయాలి

06. వృద్ధుల కోసం

పింఛనును నాలుగు వేలకు పెంపు – అమలు చేయాలి

# మళ్లీ యాక్టివ్ గా హైడ్రా...



హైదరాబాద్, జనవరి 1, హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. తన పరిధిలో చెరువులు, కుంటల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే.. నిబంధనలు, అనుమతులు అంటూ కాలయాపన చేయకుండా ప్రజా ఆస్తుల్ని, ప్రకృతి వనరుల్ని కాపాడుకునేందుకు తక్షణమే రంగంలోకి దిగుతుంది. ఈ క్రమంలోనే హైడ్రా తాజాగా శేరిలింగం పల్లిలో అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టింది. ఇక్కడి భగీరథమ్మ, తౌతానికుంట చెరువుల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్లను పంపింది.హైదరాబాద్ నగర నిర్మాణం, అభివృద్ధితో పాటు ఇక్కడ ప్రకృతి సంపదల్ని.. తరాల పాటు ప్రజల అవసరాల్ని కాపాడేలా చేపట్టిన చర్యల్లో హైడ్రాకు ప్రత్యేక స్థానం ఉంటుంది. విశేష అధికారాలు, ప్రభుత్వ పూర్తి అండదండలతో తమపర భేదం లేకుండా.. ఎక్కడ తప్పు జరిగితే అక్కడ హైడ్రా ప్రత్యక్షమవుతోంది. తనకు కేటాయించిన బాధ్యతల్ని తూ.చా తప్పకుండా ఎలాంటి రాజకీయ, ఇతర ఒత్తిళ్లకు లొంగకూండా పనిచేసుకుంటూ పోతుంది. అందులో భాగంగా.. కొత్త ఏడాది వేడుకలకు ముందు సైతం తన పవర్ చూపిస్తోంది. చెరువులు, కుంటల జోలికి వస్తే ఊరుకునేది లేదని తేల్చి చెబుతోంది.శేరిలింగంపల్లి మండలంలో పరిధిలోని ఖాజాగూడ ? నానక్ రామ్ గూడ ప్రధాన రహదారికి ఇరువైపులా భగీరథమ్మ, తౌతానికుంట చెరువులు ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ రియల్ ఎస్టేట్ రంగం ఊహించని రీతిలో పుంజుకుని పరుగులు తీస్తోంది. అందుకే.. అక్రమార్కుల కళ్లు.. ఈ చెరువులపై పడ్డాయి. దాంతో.. రేకులతో ఆ స్థలాలను తమవిగా చెప్పుకుండా అడ్డుగోడ కట్టేశారు. దాంతో.. రంగంలోకి దిగిన హైడ్రా వెంటనే కూల్చివేతలు చేపట్టింది.ఈ చెరువుల భూముల్ని అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని.. స్థానికులు ఫిర్యాదుల చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ గతవారంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఫిర్యాదు అందిన ప్రాంతంలో చెరువుల భూముల్లోనే నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. చెరువుల ఫుల్ ట్యాంక్ లెవెల్, బఫర్ జోన్లలో ఆక్రమణలు జరిగినట్టు అధికారులు నిర్ధరించారు. దాంతో.. రంగంలోకి దిగిన హైడ్రా మంగళవారం నాడు కూల్చివేతలు చేపట్టింది.హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో ప్రొక్లేన్ సాయంతో అక్కడి చేరుకున్న ప్రభుత్వ సిబ్బంది.. 10 ఆక్రమణలను కూల్చివేశారు. రేకుల షెడ్డలతో పాటు రేకుల ప్రహరీ నిర్మించి ఆక్రమణలు చేసినట్టు గుర్తించిన అధికారులు.. వాటిని పూర్తిగా కూల్చివేశారు. నోటీసులు అందజేసిన తర్వాత కూల్చివేతలు ప్రారంభించిన అధికారులు.. కూల్చివేతలతో 10 ఎకరాల వరకు ప్రభుత్వ, చెరువు భూముల స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు.ఈ కేసులో అక్రమణలకు పాల్పడిన వారిని గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్లు హైడ్రా అధికారులు తెలిపారు. అక్రమణలపై నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజల నుంచి స్వచ్ఛందా అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతనే కూల్చివేతలకు పాల్పడుతున్నారు. పక్కా సమాచారం, సాంకేతిక ఆధారాలను దగ్గర పెట్టుకుని కూల్చివేతలు చేపడుతున్నారు. నూతన ఏడాది వేడుకలకు ముందు హైడ్రా దూకుడుతో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటల్ని ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన వారికి కంటి మీద కునుకు ఉండడం లేదు.ప్రారంభంలోనే ఇలా ఉంటే రానున్న రోజుల్లో హైడ్రా మరింత దూకుడుగా ముందుకు వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి పట్టుదల, చెరువుల్ని రక్షించాలనే సంకల్పంతో.. అక్రమార్కులపై మరిన్న చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. అలాగే.. త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్లు సైతం రానుండడంతో హైడ్రాకు ప్రత్యేక అధికారాలు రానున్నాయి.



# నూతన సంవత్సరం సందర్భంగా కిక్కిరిసిన జనసేన పార్టీ కార్యాలయం

ఆళ్లగడ్డ : జనవరి 1 ఆళ్లగడ్డ చరిత్రలోనే కనీవిని ఎరుగని రీతిలో పంచపాండవులు లాంటి ఇరిగెల బ్రదర్స్ ఇరిగెల రాంపుల్లా రెడ్డి, ఇరిగెల రాంచంద్రారెడ్డి, ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి, ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి, , ఇరిగెల ప్రతాప్ రెడ్డి ని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన వీర మహిళలు తరలి వచ్చారు.

ఈ సందర్భంగా నూతన సంవత్సరాలు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

అలాగే మేము ఆళ్లగడ్డలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా మరోసారి తెలియజేసుకుంటున్నాము అని ఆయన తెలిపారు

# విజయవాడ కనకదుర్గమ్మ సేవలో సీఎం చంద్రబాబు

విజయవాడ జనవరి 1,ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం దర్శించుకున్నారు. సీఎంకు ఆలయ మర్యాదలతో అధికారులు, వేద పండితులు స్వాగతం పలికారు. దుర్గమ్మను దర్శించుకున్న ముఖ్యమంత్రి.. వేద పండితుల వేద ఆశీర్వచనం పొందారు. ఆపై అధికారులకు అమ్మవారి ప్రసాదాలను సీఎంకు అందజేశారు. దర్శనానంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... తెలుగు వారికి, భారతీయులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల దర్శనం చేసుకున్నాక, దుర్గమ్మ దర్శనం చేసుకున్నానని తెలిపారు. ఏపీ ప్రజలు, రాష్ట్రం అభివృద్ధి చెందేలా దుర్గమ్మ చల్లని చూపు మనకి ఉందన్నారు. అందరికీ ఆదాయం పెరిగి, సుఖ సంతోషాలతో ఉ ండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరికీ శుభం జరుగాలని, మంచి జరగాలని దుర్గమ్మను ప్రార్థించానన్నారు. చిన్న పిల్లల్లో కూడా బ్రహ్మాండమైన స్ఫూర్తి ఉందన్నారు. వారి చూసిన తర్వాతే



తనకు నమ్మకం వచ్చిందన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రానికి అన్ని విధాల శుభం జరుగుతుందని.. అందరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలని ఆకాంక్షిస్తూ దుర్గమ్మను ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ ఏడాది నుంచి తెలుగు వారికి అన్నీ జయాలే ఉండాలని మనస్ఫూర్తికి ఆకాంక్షిస్తున్నానన్నారు. తెలుగు వారికి మంచి జరగేలా అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తు మన తెలుగు వాళ్లదే, త్వరలోనే మరింత మంచిని చూస్తారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దుర్గమ్మ ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును హోం మంత్రి వంగలపూడి అనిత, బుద్దా వెంకన్న , గద్దె అనురాధ కలిశారు. తెలుగు వారికి మంచి జరగేలా అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తు మన తెలుగు వాళ్లదే, త్వరలోనే మరింత మంచిని చూస్తారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దుర్గమ్మ ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును హోం మంత్రి వంగలపూడి అనిత, బుద్దా వెంకన్న , గద్దె అనురాధ కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దుర్గగుడి నుంచి నేరుగా రాజ్భవన్కు వెళ్లారు. ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్తో సీఎం భేటీ అయ్యారు

అలాగే... నూతన సంవత్సరం సందర్భంగా టీటీడీ అర్చకుల ఆశీర్వాదం పొందారు సీఎం చంద్రబాబు. ఏపీ సీఎంకు టీటీడీ వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు.అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్యామలారావు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుకు టీటీడీ క్యాలెండర్, డైరీ, శ్రీవారి చిత్రపటాన్ని టీటీడీ ఈవో అందజేశారు.

========================చీచీచీ

# కార్పొరేషన్ రద్దు దిశగా అడుగులు

# అప్పుల కోసం,,, కార్పొరేషన్లు...

## 5 కార్పొరేషన్లు...95 వేల కోట్లు

హైదరాబాద్,జనవరి 1, అప్పు చేయడం తప్పు కాదు.. అవసరం ఉన్నప్పుడు చేయాల్సిందే. అవసరాలు తీర్చుకోవాల్సిందే. అంతే బాధ్యతగా తిరిగి చెల్లించాల్సిందే. ఇదే చాణక్యనీతి చెబుతున్న మాట. కానీ తాహతుకు మించి చేసే అప్పులు పెను నష్టాన్ని కలిగిస్తాయి. గత కేసీఆర్ ప్రభుత్వం ఇదే చేసింది. దొరికిన చోటల్లా అప్పులు చేసింది. అభివృద్ధి చేయడానికే అప్పులు చేశామన్న మాట ఆనాడు వినిపించారు. కానీ మార్కెట్లో ఉన్న వడ్డీల కంటే అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావడం ఒక తప్పు.అప్పుల కోసమే కార్పొరేషన్లు సృష్టించి ఎడా పెడా బాకీలు తెచ్చింది గత కేసీఆర్ సర్కార్. ఇప్పుడు అవి గుదిబండగా మారాయి. అప్పుల కుప్పగా అయ్యాయి. అందుకే వాటిలో ఏవి ఉండాలో ఏవి ఊడాలో డిసైడ్ చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదే చేస్తోంది. అప్పుల కుప్పగా మారిన కార్పొరేషన్ల లిస్టు రెడీ చేసింది. ఏవి సొంతంగా రెవెన్యూ జెనరేట్ చేసుకుని లాభాల్లో ఉన్నాయి.. ఏవి నిండా మునిగాయో లిస్టు రెడీ చేసింది. ఆ ప్రకారంగా వాటిని మూసేసేందుకు సిద్ధమవుతోంది. నిజానికి ప్రభుత్వ ఖజానాను ఫుట్ బాల్ మాదిరి ఆడుకోవడం కరెక్ట్ కాదు.రాష్ట్రంలో చాలా కార్పొరేషన్ల పరిస్థితి దినదినగండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్లుగా తయారైంది. సో వాటికి చెక్ పెట్టేలా లిస్ట్ రెడీ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వ నిధులు వృధా అవుతూ ఎలాంటి ఉపయోగం లేని వాటికి గుడ్ బై చెప్పబోతోంది. అందులోని ఉద్యోగులను ఇతర సంస్థల్లో విలీనం చేయాలన్న ఆలోచన చేస్తున్నారు. అటు ఎస్సీఎస్టీబీసీ కార్పొరేషన్లను మరింత బలోపేతం చేయడం, రెవెన్యూ ఎక్కువ జెనరేట్ చేస్తున్న వాటికి మరింతగా బూస్టప్ ఇచ్చేలా రేవంత్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది.తెలంగాణలో ప్రస్తుతం 90కి పైగా కార్పొరేషన్లు ఉన్నాయి. ఇందులో ఐదారు తప్ప మిగతా కార్పొరేషన్లకు ఎలాంటి ఇన్ కమ్ లేదు. కేవలం నామ్ కే వాస్తేగా నడుస్తున్నాయి. ఇందులోనూ ఎక్కువ కార్పొరేషన్లు రాజకీయ నిరుద్యోగుల పదవుల భర్తీ కోసం, ప్రభుత్వానికి అప్పులు తెచ్చి పెట్టేందుకు మాత్రమే ఉపయోగపడ్డాయి. సో ఓవరాల్ గా చూస్తే కార్పొరేషన్ల ద్వారా గత కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న మొత్తం అప్పులు 2 లక్షల 82వేల 84 కోట్లుగా ఉంది. ఇది మొత్తం తెలంగాణ రాష్ట్ర అప్పులో 42 శాతంగా ఉందంటే ఏ స్థాయి కుప్ప జమైందో అర్థం చేసుకోవచ్చు.ఇందులో ప్రభుత్వం హామీ ఇచ్చి, తీర్చాల్సిన అప్పులు ఒక లక్షా 27 వేల 208 కోట్లుగా ఉంది. అలాగే గత ప్రభుత్వ షూరిటీలతో అప్పులు తీసుకుని, వాటిని తీర్చే బాధ్యత కార్పొరేషన్ల మీద ఉన్నవి 95 వేల 462 కోట్ల రూపాయలు. అంతే కాదు ఇవన్నీ చాలవన్నట్లుగా కార్పొరేషన్లు సొంతంగా బాకీలు చేసి, తామే తీర్చే అప్పులు 59వేల 414 కోట్లుగా ఉంది. అయితే ఈ కార్పొరేషన్లకు ఇన్ కమ్ లేక వీటి అప్పులను కూడా సర్కారీ ఖజానా నుంచే చెల్లించాల్సిన పరిస్థితి దాపురించింది.ఉన్న కార్పొరేషన్లలో 90 శాతం కార్పొరేషన్లు అప్పుల ఊబిలోనే ఉన్నాయి. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా అప్పుల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు ప్రస్తుత ప్రభుత్వానికి తలకుమించిన భారంగా మారింది. అందుకే వాటిని సెట్ రైట్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ రెడీ చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇది ప్రజల భారాన్ని తగ్గించడం కోసమే. ప్రజల సంక్షేమం బాగుండాలంటే ముందుకు అధిక మిత్తీలకు తెచ్చిన అప్పుల్ని క్లియర్ చేసేయాల్సిన పరిస్థితి ఉంది.ప్రజా ధనాన్ని పకడ్బందీగా వాడాలి. ఎక్కడా రూపాయి వేస్ట్ కావొద్దన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. వాటిని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించాలన్న కాన్సెప్ట్ తో రేవంత్ ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగానే ఇప్పటికే గుదిబండగా ఉన్న లోన్ల రీస్ట్రక్చరింగ్ పై నజర్ పెట్టింది. అధిక వడ్డీలకు తెచ్చిన లోన్లపై టాప్ అప్ ల జోలికి వెళ్లడం లేదు. ఇంటి కోసం హోమ్ లోన్ తీసుకునే వారిలో కొందరు టైమ్ కంటే ముందుగానే తమ చేతికి డబ్బు అందినప్పుడల్లా ప్రిన్సిపుల్ అమౌంట్ కడుతుంటారు. లోన్ త్వరగా క్లియర్ చేసుకునే పనిలో ఉంటారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా అదే పని చేస్తోంది.తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ, టూరిజం డెవలమెంట్ కార్పొరేషన్, బేవరేజెస్ కార్పొరేషన్, జెన్కో, ట్రాన్స్కో, సివిల్ సప్లయ్స్, ఫారెస్ట్ డెవలప్ మెంట్, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లు, సింగరేణి వంటివి తమంతట తాము సెట్ చేసుకునే పరిస్థితిలో ఉన్నాయి. అంటే వాటికి వివిధ మార్గాల ద్వారా వచ్చే నిధులను జీతాలు, నిర్వహణ ఖర్చుల కోసం వాడుకుంటున్నాయి. ప్రభుత్వంపై ఆధారపడే పరిస్థితిలో లేవు.నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి చూపాల్సిన సెట్విన్ అనే కార్పొరేషన్ పూర్తిగా ఉనికి కోల్పోయింది. ఫిల్మ్ అండ్ టెలివిజన్, థియేటర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తో పాటు ట్రాక్టర్లు, హార్వెస్టర్లు కొనుగోలు చేసి రైతులకు అందించే ఆగ్రోస్ వంటివి నిధుల్లేక ఖాళీగా చేతులెత్తేసి రెడీగా ఉన్నాయి. ఆయిల్ ఫెడ్, మార్క్ ఫెడ్, హాకా వంటి సంస్థలకు ప్రభుత్వమే నిధులు సమకూరుస్తోంది. వీటితో పాటే స్టేట్ హ్యాండి క్రాఫ్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్టేట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, విశ్వబ్రాహ్మణ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, మేదర కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్,ట్యాడీ టాపర్స్ కో–ఆపరేటివ్ కార్పొరేషన్..మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, వుమెన్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, వికలాంగుల కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ యోగాధ్యయన పరిషత్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, లెదర్ ఇండస్ట్రీస్ డెవల్పమెంట్ కార్పొరేషన్, ఆగ్రోస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, వేర్హౌసింగ్ కార్పొరేషన్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు, టెక్స్టైల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, లైవ్స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవల్పమెంట్ కార్పొరేషన్, సెట్విన్, ట్రైకార్, తెలంగాణ ఫుడ్స్ వంటివి ఉన్నాయి. ఇలాంటి సంస్థలపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని అనుకుంటోంది. ఏం చేస్తే ఇవి ఉపయోగపడుతాయి? ఎలా చేయాలన్నది ఫైనల్ కాల్ తీసుకోబోతున్నారుఅసలు ఆదాయమే లేని కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా వాటి నుంచి ఎక్కువ వడ్డీతో అప్పులు తీసుకుంది గత సర్కారు. మొత్తం కార్పొరేషన్ల అప్పులు ఒక ఎత్తు అయితే? ఐదు కార్పొరేషన్లవే ఏకంగా 95 శాతం బాకీలున్నాయి. అందులో నెంబర్ వన్ లాస్ కంపెనీ కాళేశ్వరం కార్పొరేషన్. ఆ తర్వాత డ్రింకింగ్ వాటర్ కార్పొరేషన్, వాటర్ రీసోర్స్ కార్పొరేషన్, హౌసింగ్ కార్పొరేషన్, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, గొర్రెల కార్పొరేషన్ వంటివి ఉన్నాయి.ఇవే 95 శాతం అప్పులు తెచ్చుకున్నాయి. తెస్తే తెచ్చాయి.. కానీ మార్కెట్ లో ఒక వడ్డీ రేటు ఉంటే అంతకంటే ఎక్కువ పెట్టి తేవడంలో లాజిక్స్ ఏంటన్నది తేల్చే పనిలో ఉన్నారు. మార్కెట్ లో ఇంట్రెస్ట్ రేట్ యావరేజ్ గా 7.63 శాతంగా ఉంది. కానీ ఏకంగా 10.49% వడ్డీతో లోన్లు తెచ్చింది గత సర్కార్. ఇలా ఎవరైనా చేస్తారా? ఇది ఎంత గుదిబండో అర్థం చేసుకోలేకపోయారా? ఓన్లీ అడిగినంత అప్పులు ఇస్తే చాలు అనుకున్నారా?కాళేశ్వరం కార్పొరేషన్ పై 9.69% ఇంట్రెస్ట్ రేటుతో 74 వేల 599 కోట్ల రూపాయలు అప్పు చేశారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ కార్పొరేషన్ పై 9.48% వడ్డీ రేటుతో 20,200 కోట్లు అప్పులు చేశారు. వాటర్ రీసోర్స్ కార్పొరేషన్ పై అత్యధికంగా 10.49% ఇంట్రెస్ట్ తో 14 వేల 60 కోట్ల రూపాయలు బాకీలు తెచ్చారు. ఇది ప్రభుత్వ ఖజానాపై ఎంతలా భారం మోపుతోందో ప్రస్తుత ప్రభుత్వానికి అర్థమవుతోంది. ఇక హౌసింగ్ కార్పొరేషన్ పై 9 వేల కోట్లు, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పై 2,951 కోట్ల రుణాలు ఉన్నాయి.గొర్రెల కార్పొరేషన్ కింద గత ప్రభుత్వం గొర్రెల స్కీం కోసం 4 వేల కోట్లు, చేపల కోసం మరో 600 కోట్ల అప్పు చేసింది. ఇక హాస్పిటల్స్ నిర్మాణాల కోసం కూడా 3,535 కోట్లు కార్పొరేషన్ల కిందనే బాకీలు తీసుకుంది. అయితే ఇందులో హౌసింగ్ వంటి వాటికి కచ్చితంగా రుణాలు తీసుకోవాల్సినవే. అయితే ఎక్కువ వడ్డీ రేట్లకు బాకీలు తేవడమే ఇప్పుడు ఖజానాను ఖతం చేస్తోంది. తెలంగాణలో కార్పొరేషన్లు ఎలా అప్పుల ఊబిలో ఉన్నాయో చూశాం కదా. వీటితో రోజులు గడిచేకొద్దీ నష్టాలే తప్ప లాభాలు ఉండవు. అందుకే కార్పొరేషన్లను సెట్ చేయడం, లోన్లను రీస్ట్రక్చర్ చేయడం, సాధ్యమైనంత వరకు అసలు, బాకీలు తీర్చుకుంటూ వెళ్లడమే రేవంత్ సర్కార్ టార్గెట్ గా పెట్టుకుంది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ అధిక వడ్డీలకు కేసీఆర్ తెచ్చిన ఈ లోన్ల రీ స్ట్రక్చరింగ్ పై రిక్వెస్టులు చేస్తూ వస్తున్నారు. కొంత వరకు సక్సెస్ అయ్యారు కూడా. ఓవైపు గత ప్రభుత్వం సృష్టించిన అప్పుల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించే ప్రయత్నాలు చేస్తుంటే విపక్షం మాత్రం ఇప్పటి ప్రభుత్వమే అప్పుల మీద అప్పులు చేస్తోందని విమర్శలు చేయడమే విడ్డూరం.

# భారతదేశంలో పౌరులకు అందే

# అత్యుత్తమ పురస్కారం భారతరత్న

## -భారతరత్న పురస్కారం స్థాపించబడింది ఈరోజే (జనవరి 2, 1954)

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతరత్న పురస్కారం భారతదేశంలో పౌరులకు అందే అత్యుత్తమ పురస్కారం. ఇది జనవరి 2, 1954లో భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేత స్థాపించబడింది. ఈ పౌర పురస్కారం కళ, సాహిత్య, విజ్ఞాన, క్రీడా రంగాలలో అత్యుత్తమ కృషికి ప్రదానం చేస్తారు. ఇప్పటివరకు నలభై మందికి ఈ పురస్కారాన్ని



ప్రదానం చేశారు. వారిలో ఇద్దరు విదేశీయులు కూడా ఉన్నారు. ఈ పురస్కారం 1977 జూలై 13 నుండి 1980 జనవరి 26 వరకు జనతా పార్టీ పాలనలో కొద్దికాలం పాటు నిలిపివేయబడింది. ఒకే ఒక్కసారి 1992లో సుభాష్ చంద్రబోస్కు ఇవ్వబడిన పురస్కారం చట్టబద్ధ సాంకేతిక కారణాల వల్ల వెనుకకు తీసుకొనబడింది.ఎలాంటి జాతి, ఉద్యోగం,స్థాయి లేదా స్త్రీ పురుష వ్యత్యాసం లేకుండా ఈ పురస్కారం ఇవ్వబడుతుంది. ఈ పురస్కారగ్రహీతల జాబితాను ప్రధానమంత్రి రాష్ట్రపతికి సిఫారసు చేయవలసి ఉంటుంది.

భారతరత్న పొందిన పౌరులకు 7వ స్థాయి గౌరవం లభిస్తుంది (మొదటిది ఆరూ- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్లు, మాజీ రాష్ట్రపతులు, ఉపప్రధాన మంత్రి, ముఖ్య న్యాయాధీశులు). కానీ ఈ గౌరవం వలన ఎలాంటి అధికారాలు లేదా పేరు ముందు ప్రత్యేక బిరుదులూ రావు.ఈ పురస్కారం పొందిన విదేశీయుల జాబితాలో సరిహద్దు గాంధిగా పేరుపొందిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ (1987), నెల్సన్ మండేలా (1990) ఉన్నారు.

1954, జనవరి 2వ తేదీన రెండు పౌర పురస్కారాలను ప్రారంభిస్తున్నట్లు భారత రాష్ట్రపతి యొక్క కార్యదర్శి కార్యాలయం నుండి ఒక ప్రకటన జారీ అయ్యింది. వాటిలో మొదటిది అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న కాగా రెండవది దానికన్నా తక్కువ స్థాయి గల మూడంచెల పద్మవిభూషణ్ పురస్కారం. పద్మవిభూషణ్ పురస్కారం ప్రథమ, ద్వితీయ, తృతీయ వర్గాలుగా విభజించారు. 1955, జనవరి 15న పద్మవిభూషణ్ పురస్కారాన్ని పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అనే మూడు వేర్వేరు పురస్కారాలుగా పునర్వర్గీకరించారు.

భారతరత్న పురస్కారం కేవలం భారతీయులకే ప్రదానం చేయాలన్న నిబంధన ఏమీ లేదు. ఈ పురస్కారాన్ని భారత పౌరసత్వం స్వీకరించిన మదర్ థెరీసాకు 1980లో, మరో ఇద్దరు విదేశీయులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్కు 1987లో, నెల్సన్ మండేలాకు 1990లో ప్రదానం చేశారు. ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్కు తన 40వ యేట ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారం లభించినవారిలో ఇతనే అతి పిన్నవయస్కుడు, మొట్టమొదటి క్రీడాకారుడు. సాధారణంగా భారతరత్న పురస్కార ప్రదాన సభ రాష్ట్రపతి భవన్, ఢిల్లీలో జరుగుతుంది. కానీ 1958, ఏప్రిల్ 18వ తేదీన బొంబాయిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధొండొ కేశవ కర్వేకు అతని 100వ జన్మదినం సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఇతడు జీవించి ఉండగా ఈ పురస్కారం అందుకున్నవారిలో అతి పెద్ద వయస్కుడు. 2015 నాటికి ఈ పురస్కారాన్ని మొత్తం 45 మందికి అందజేయగా వారిలో 12 మందికి మరణానంతరం లభించింది.

చరిత్రలో ఈ పురస్కారం రెండుసార్లు రద్దు చేయబడింది. మొదటి సారి మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా గద్దెనెక్కిన తర్వాత 1977, జూలై 13వ తేదీన అన్ని పౌరపురస్కారాలను రద్దుచేశారు. తరువాత ఈ పురస్కారాలు 1980, జనవరి 25న ఇందిరాగాంధీ ప్రధాన మంత్రి అయిన తర్వాత పునరుద్ధరించబడ్డాయి. 1992లో ఈ పురస్కారాల "రాజ్యాంగ సాధికారత"ను సవాలు చేస్తూ కేరళ, మధ్యప్రదేశ్ హైకోర్టులలో రెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు కావడంతో ఈ పురస్కారాలను రెండవసారి రద్దు చేశారు. ఈ వ్యాజ్యాలకు ముగింపు పలుకుతూ 1995 డిసెంబరులో సుప్రీం కోర్టు ఈ పురస్కారాలను మళ్ళీ పునరుద్ధరించింది. ఇప్పటివరకు 54 మందికి భారతరత్న అవార్డు ప్రధానం చేశారు.

# శ్రీతేజ్ పరామర్శించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జనవరి 1, సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో కిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను మంత్రి సీతక్క పరామర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ తో కలిసి కిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. శ్రీతేజ్ కి చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని చూసి భావోద్వేగానికి లోనైనారు. శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పాఉరు.

మంత్రి మాట్లాడుతూ సినిమా రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మరణించడం అత్యంత దురదృష్టకరం. బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడింది వెంటిలేటర్ చికిత్స నుంచి శ్రీతేజ్ బయటకి వచ్చాడు. శ్రీతేజ్ కుటుంబానికి మా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి శ్రీతేజ్ కు అందుతున్న



చికిత్సను పర్యవేక్షిస్తున్నాం. శ్రీతేజ్ త్వరగా కోలుకుని బయటికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు.

# బర్త్ డే పార్టీకి అని పిలిచారు

## దారుణంగా హత్య చేశారు

సూర్యాపేట నవరి 1,

మంగళవారం రాత్రి చివ్వెంల మండలం లో దారుణ హతల్య జరిగింది. లక్ష్మీ నాయక్ తండాకు చెందిన ధరావత్ శేషు (35)ని సమీప బంధువులు బర్త్ డే, న్యూ ఇయర్ వేడుకలను సెలబ్రేట్ చేసుకుందామని పిలిచారు. కానీ శేషును పార్టీ పేరుతో పిలిచిశ్రీరాం నగర్ కాల్వ మీదుకు తీసుకెళ్లి దారుణంగా గొంతు కోసి హత్య చేశారు. హతుడు సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అయితే ఆ రెండు కుటుంబాలకు గత కొన్నాళ్లుగా భూతగాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు అర్ధరాత్రి హుటాహుటిన లక్ష్మీ నాయక్ తండాకు చేరుకోని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇరు వర్గాల మధ్య అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# ఓట్లను కొనుగోలు చేసేందుకు బీజేపీ

# నగదు పంపిణీ చేస్తోండి : కేజ్రీవాల్

న్యూ డిల్లీ జనవరి 1ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మారోసారి బీజేపీపై



ఫైరయ్యారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓట్లను కొనుగోలు చేసేందుకు బీజేపీ నగదు పంపిణీ చేస్తోందని ఆరోపిస్తూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్కు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ సందర్భంగా బిజెపిపై పలు ప్రశ్నలు సంధించారు.గతంలో బీజేపీ ఏ తప్పు చేసినా ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా?. బీజేపీ నేతలు బాహాటంగానే డబ్బులు పంచుతున్నారు.. ఓట్లను కొనుగోలు చేసేందుకు ఆర్ఎస్ఎస్ మద్దతు ఇస్తుందా?. దళితులు, పూర్వాంచలీల ఓట్లను పెద్ద ఎత్తున కోత పెడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి సరైనదని ఆర్ఎస్ఎస్ భావిస్తుందా?. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆర్ఎస్ఎస్ భావించడం లేదా?'' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

# తెగతాగేశారు...402 కోట్ల ఆదాయం

హైదరాబాద్, జనవరి 1, అసలే కొత్త ఏడాది వస్తోంది. అందులోనూ డిసెంబర్ 31 రానే వచ్చింది. ఇంకేముంది ఆ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే సరుకు చేరాల్సిన చోటుకి చేరాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకేనేమో ఏ షాపు వద్ద చూసినా క్యూ కనిపిస్తోంది. ఇంత చెప్పాక షాపుల గురించి ప్రత్యేకంగా చెప్పాలా అదేనండీ వైన్స్ షాపులు. కొత్త ఏడాదికి ఓ వైపు ఏర్పాట్లు, మరోవైపు సంబరాలకు సన్నాహాలు సాగుతున్నాయి.న్యూ ఇయర్ వచ్చిందటే చాలు.. గ్లాసుల గలగల ఉండాల్సిందే. మద్యం ప్రియుల జోష్ మామూలుగా ఉండదు. అందుకే నిన్నటి నుండి మద్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ఏ వైన్స్ షాప్ చూసినా నిండు కళను సంతరించుకుంది. డిసెంబర్ 31 రాత్రి చేసే హంగామా కాసింత చుక్క పడాల్సిందే అంటున్నారు మద్యం ప్రియులు. వైన్స్ షాపుల వద్దకే కాకుండా, రిటైల్ కొనుగోళు కూడా జోరుగా సాగుతున్నాయి.ఏపీ, తెలంగాణలో మద్యం కొనుగోళ్లు ఊపందుకోగా, వ్యాపారస్తులలో కూడా జోష్ పెరిగిందట. ఎక్సైజ్ శాఖ కూడా ముందుగానే, మద్యం స్టాక్ ను కూడా షాపులకు తరలించడంతో మద్యానికి కొరత లేదని చెప్పవచ్చు. తెలంగాణలో బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు సాగుతుండగా, నిన్న ఒక్కరోజే రిటైల్ గా షాపు యజమానులు కొనుగోళ్లు చేశారు. నిన్న ఒక్కరోజే మద్యం కొనుగోళ్లతో రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారుల అంచనా. అందులో 3లక్షల 82 వేల 265 కేసుల లిక్కర్, 3లక్షల 96 వేల 114 కేసుల బీర్ల కొనుగోళ్లు సాగాయట.డిసెంబర్ 1 నుండి 30 వరకు అబ్కారీ శాఖకు భారీగా 3523కోట్ల 16 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు. ఇక ఏపీలో అయితే సరుకు రావడం ఖాళీ కావడం ఇదేతంతు సాగుతుందట. అసలే బ్రాండ్ మద్యం సీసాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురాగా, మద్యం ప్రియుల జోష్ అంతా ఇంతా కాదట. రూ. 99 లకే క్వార్టర్ బాటిల్స్ విక్రయాలను తలదన్నేలా, బీర్ల కొనుగోళ్లు ఊపందుకున్నాయట. డిసెంబర్ 31 రాత్రికి కోట్లల్లో మద్యం వ్యాపారం జరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్తులు తెలుపుతున్నారు.

=================================

# సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

కరీంనగర్ ప్రతినిధి, జనవరి1(భారత శక్తి):

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డికి బుధవారం



సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పులబోకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా హైదారాబాద్ లోగల జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయను కలిశారు...ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని అడిగితెలుసుకున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలు తెలియజేయాలని సూచించారని చెప్పారు...

# జిల్లా కలెక్టర్ కు బుక్కులు అందజేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ ప్రతినిధి, జనవరి1(భారత శక్తి):

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ని బుధవారం ఆమె నివాసంలో కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ



అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా కరీంనగర్ కలెక్టర్ కు బుక్కులను పంపిణీ చేశారు.

# 2వేల అయ్యప్పస్వామి క్యాలెండర్లు భక్తులకు పంపిణీ



కరీంనగర్ ప్రతినిధి, జనవరి1(భారత శక్తి):

భక్తులకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేసి, అయ్యప్పస్వామి తెప్పోత్సవ సమితి చైర్మన్ డి సంపత్ ఆధ్వర్యంలో భక్తులకు 2వేల క్యాలెండర్లను బుధవారం పంపించి చేశారు. నగరంలోని భగత్ నగర్ లోగల అయ్యప్ప స్వామి క్షేత్రం లో జరిగిన ఈ కార్యక్రమంలో శబరిమల అయ్యప్పస్వామి మహా పాదయాత్ర గురుస్వామి గడప నాగరాజు, రుద్రాక్ష కృష్ణ, బండారి శ్రావణ్, అన్నం శ్రీనివాస్, బొల్లు నరేందర్ లు పాల్గొన్నారు.

# అయోధ్య, పూరీకి పోటెత్తిన భక్తులు

న్యూఢిల్లీ, జనవరి 1 దేశంలోని ప్రసిద్ధ ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. 2024లో చివరి రోజును భగవత్ సాన్నిధ్యంలో గడిపేందుకు తండోపతండాలుగా వెళ్తున్నారు. పనిలో పనిగా 2025లో తొలిరోజును దేవుడి ఆశీర్వాదాలతో ఆరంభించనున్నారు. అయోధ్య లోని బాలరాముడి భవ్య మందిరం, శ్రీ విశ్వవిరాట్ విజయ రాఘవ ఆలయంలో ఆఖరి హారతిని వేలాది మంది దర్శించుకున్నారు. ఇక పూరీ జగన్నాథుడి కోవెల భక్తులతో కిటకిటలాడుతోంది. అక్కడా ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి.

# మీ అందరి వాడిని అలసత్వం వహిస్తే సహించేది లేదు

**ప్రతి విద్యార్థిపై శ్రద్ధ తీసుకోవాలి మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్**

**తరచుగా గురుకుల పాఠశాలల హాస్టల్ లు తనిఖీలు చేయాలి**

**వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థికి అడ్మిషన్ తో పాటే యూనిఫామ్, మెటీరియల్ పంపిణీ.**

**ఆర్థికాభివృద్ధి కోసం ఫెడరేషన్లు యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలి**

**విశ్వకర్మ పథకం లబ్దిదారులను గుర్తించాలి.**

**బీసీ సంక్షేమ శాఖ రివ్యూ జూమ్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్**



ప్రతి విద్యార్థి అభివృద్ధే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి పిల్లలు బాగుండాలి అందరూ బాధ్యతాయుతంగా పని చేయాలి అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. విద్యార్థులకు మౌలిక వసతుల్లో, భోజనం విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ, కమిషనర్, ఎంజెపి గురుకుల సొసైటీ కార్యదర్శి, ఆర్ సిఓ, ప్రిన్సిపల్స్, జిల్లా అధికారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ పలు సూచనలు చేశారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులు గురుకుల లో చేరే నాటికే వారికి ఇవ్వాల్సిన యూనిఫామ్, ట్రంక్ పెట్టే, బెడ్డింగ్ మెటీరియల్ అన్నీ సిద్దంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. ప్రతి విద్యార్థి పై శ్రద్ద తీసుకోవాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆయన సూచించారు. దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన బీసీ సంక్షేమ శాఖ ను ఏడాది కాలంగా చక్కదిద్దే ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు సహాకారం అందిస్తున్న అధికారులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా స్మార్ట్ వర్క్ చేస్తూ బాధ్యతాయుతంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే తమ కుటుంబ సభ్యుడిగా భావించి తన దృష్టికి తీసుకురావాలని, తమకు కేటాయించిన పని విషయంలో అలసత్వం వహిస్తే మాత్రం సహించబోనని హెచ్చరించారు.

విద్యార్థుల భవిత బాగుండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని, ఎన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నా కొన్ని అవాంచనీయ సంఘటనలు జరగడం మనసును కలిచివేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మౌలిక భోజన సదుపాయాల కల్పనలో రాజీ పడవద్దని, మార్చిన మెనూ ప్రకారం భోజనం తప్పనిసరిగా అందించాలని, ఆర్ సిఓలు, జిల్లా అధికారులు తరచుగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. గురుకుల, హాస్టల్ విద్యార్థులకు పరీక్ష సమయంలో ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలని, మెరుగైన ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయడంతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి ఉద్ఘాటించారు.

జాతీయ రోడ్డు బద్రత మాసం లో భాగంగా అన్ని గురుకులాల్లో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. కామన్ డైట్ లో భాగంగా మార్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని, అందుకు కావల్సిన వంట సామాను, ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. క్వాలిటీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, తరచుగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ఈ మూడు నెలలు చాలా ముఖ్యమని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అద్దెభవనాల్లో ఉన్న విద్యా సంస్థలో చిన్నచిన్న మరమత్తులు ఉంటే చేయించమని భవనాల యజమానులను అడగాలని, ఇటీవలే వారికి అద్దె బకాయిలు సగం వరకు చెల్లించామని మంత్రి గుర్తు చేశారు. ఎవ్వరైనా విద్యార్థులకు కావల్సిన మౌలిక సదుపాయలు కల్పించకపోతే వేరే భవనాలను చూడాలన్నారు. సంక్రాంతి పండుగ లోగా సమస్యలు ఉన్న భవనాలను ఖాళీ చేసి కొత్త భవనంలోకి మార్చాలని ఆయన సూచించారు. అద్దె భవనాల నుంచి సొంత భవనాలు కల్పించడానికి వీలుగా ప్రభుత్వ స్థలాలను పరిశీలించాలన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల భవితే ప్రభుత్వానికి ముఖ్యమని ఆయన అన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉన్నత విద్యాప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ఆహార పదార్థాల కొనుగోలు, నిల్వ, నాణ్యత, విద్యార్థుల ఆరోగ్యం, చదువు తదితర అంశాలపై ప్రతినెలా నివేదిక ఇవ్వాలన్నారు.

అన్నీ ఫెడరేషన్లు యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలి.. బీసీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపు జరిగిందన్నారు. బీసీలను ఆర్థికంగా బలోపేతం చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని, ఫెడరేషన్స్ ఆధ్వర్యంలో బీసీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన ప్రణాళికను సిద్దం చేయాలని మంత్రి సూచించారు. టాడీ టాపర్స్ కోసం రూపొందించిన కాటమయ్య కిట్ ఇప్పటివరకు పదివేల మందికి అందించామని, మరో పదివేల మందికి అందించడానికి సిద్దంగా ఉన్నామని, అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. నాయి బ్రహ్మణ, రజక ఫెడరెషన్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత కరెంటు పథకం యధావిధిగా కొనసాగుతుందని, ఎవ్వరికీ అసౌకర్యం కలుగకుండా విద్యుత్ శాఖకు లేఖ రాయాలని మంత్రి సెక్రటరీ సూచించారు.

విశ్వకర్మ పథకం లబ్దిదారులను గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఇ ద్వారా కులవృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించే విశ్వకర్మ పథకం గురించి అందరికీ అవగాహన కల్పించాలని, ప్రతి జిల్లా నుంచి 35వేల మంది లబ్ధిదారులను గుర్తించాలని మంత్రి సూచించారు. ఇప్పటి వరకు 33వేల దరఖాస్తులు చేయించిన నల్లగొండ జిల్లా అధికారిని అభినందించారు. మిగతా జిల్లాల అధికారులు త్వరగా లబ్దిదారులను గుర్తించాలి. ఈ పథకంపై అవగాహన కల్పించడంలో వెనుకబడిన వారికి ఒక ఇంక్రిమెంట్ కట్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు, సంయుక్త కార్యదర్శి తిరుపతి, మద్దిలేటీ, ఇతర ఉన్నతాధికారులు, ఆర్ సిఓలు, ప్రిన్సిపాల్స్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

====================

# జనవరి 4వ తేదీలోపు 2025-26 సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు

## అన్ని శా ఖలకు ఆర్థికశాఖ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి ఉత్తర్వు లు జారీ

హైదరాబాద్ జనవరి 1

వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26) సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను జనవరి 4వ తేదీలోపు ఆన్‌లైన్‌లో ఆప్‌లోడ్ చేయాల్సిందిగా అన్ని శా ఖలకు ఆర్థికశాఖ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వు లు జారీ చేసారు. ఆర్థిక సంవత్సరం 2024-25 బడ్జెట్ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుంటూనే, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అవసరమైన రివైజ్డ్ బడ్జెట్ అంచనాలను రూపొందించుకోవాలని ఆర్థికశాఖ సూచించింది. ప్రభుత్వ ప్రాధాన్యతలు, అమలు చేస్తోన్న ప్రస్తుత సంక్షేమ, పథకాలతో పాటు అభివృద్ధి కా ర్యక్రమాలకు అవసరమైన నిధులతో పాటు సామాజి క, ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ ప్రతిపాదనలు తయారు చే యాలని




సర్క్యులర్‌లో పే ర్కొన్నారు.అలాగే వచ్చే ఆ ర్థిక సంవత్సరంలో అమ లు చేయనున్న వాటికి సం బంధించిన అంచనాలను చేర్చి ప్రతిపాదనలు తయారు చేయాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉ ద్యోగులకు సంబంధించిన జీ తభత్యాలు, అలవెన్స్‌లు, కాంట్రాక్టు, అవుట్ సో ర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి అవసరమైన ని ధుల అంచనాలను కూడా సమర్పించాల్సిఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత ఉద్యోగులే కాకుండా కొత్తగా నియామకం అయ్యే ఉద్యోగ నియామకాలను దృష్టిలో పెట్టుకొని వాటి అంచనాలను కూడా బడ్జెట్‌లో ప్రతిపాదనల రిమార్క్ కాలమ్‌లో పేర్కొనాల్సి ఉంటుందని సూచించింది. వచ్చే ఆర్థిక సం వత్సరంలో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను, రా ష్ట్రం చెల్లించిన పన్నుల నుంచి వచ్చే వాటాలను అంచనా వేసి ఈ ప్రతిపాదనలను తయారు చేయా ల్సి ఉ ంటుందనిఆర్థికశాఖ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయ రాబడితో పాటు ప్రభుత్వ నిర్వాహణ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది. బడ్జెట్ అంచనాలు రూపొందించడంలో సమర్థవంతమైన పరిపాలన, మౌలిక సదుపాయాల మెరుగు, ఉపాధి అవకాశాల పెంపుదలతో పాటు రాష్ట్రం ఆర్థికంగా ఎదుగుదల, సమాజంలో ఆర్థిక అసమానలతలను రూపుమాపడం, రాష్ట్ర ఆర్థిక నిలువలను, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడం ప్రధాన లక్షంతో పాటు సమర్థవంతమైన పరిపాలన అందించే ఉద్దేశ్యంగా రివైజ్డ్ బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితులలో జనవరి 4 వ తేది గడువు లోగా ప్రతిపాదనలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆర్థికశాఖ ఆదేశించింది.

# సిద్దివినాయక జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

జహీరాబాద్ జనవరి 1 స్వయంభూ సిద్ధివినాయక 225వ జయంతి ఉత్సవాల్లో రేజింతల్ వినాయక ఆలయానికి మాజీమంత్రి హరీష్ రావు వచ్చారు. అయనకు ఆలయ పాలకమండలి సభ్యులు . ఘన స్వాగతం పలికారు. తరువాత అయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గం రేజింతల్ లో స్వయంభూ సిద్ధి వినాయక 225 జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది. సిద్ధి వినాయకుడు దినదినము ఆకారం పెంచుకుంటూ ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరుస్తూ వస్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక మహారాష్ట్ర, ఆస్ట్రేలియా నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటున్నారు. గతంలో కేసీఆర్ ఆశీస్సులతో ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం సిద్ధి వినాయక జయంతి ఉత్సవాలు గొప్పగా జరగడం సంతోషకరమైన విషయం. స్వామివారి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొనడం మరింత సంతోషం, ఆనందాన్ని కలిగించింది. సిద్ధి వినాయకుడి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య కూడా రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ఇలాంటి విశిష్టత ఉన్న సిద్ధి వినాయకుడిని మరెక్కడా మనం చూసి ఉండము. ప్రతి సంవత్సరం నేను జయంతి ఉత్సవాల్లో పాల్గొంటానని అన్నారు.

# మాజీ బ్యాంక్ మేనేజర్ దాష్టికం

ఏలూరు జనవరి 1 మాజీ యూనియన్ బ్యాంక్ మేనేజర్ దావులూరి ప్రభావతి ఆగడాలు ఆగడంలేదు. తాజాగా దోనవల్లి వెంకట్రావు అనే వ్యక్తిని వాటర్ ట్యాంక్ వద్ద కట్టేసి తన తండ్రి తనయుడుతో కలిసి దావులూరి ప్రభావతి చితక్కోట్టింది. నూజివీడు మండలం మర్రిబందం గ్రామంలో ఘటన జరిగింది. బాధితుడు తనను కొడుతున్నారంటూ పోలీసులకు కాల్ చేసాడు. ఆ కాల్




తప్పుడు కాల్ ని ప్రభావతి పోలీసులు చెప్పి తానే పిర్యాదు చేసి హాస్పటల్లో జాయిన్ అయింది. వ్యక్తిని కట్టేసి కొడుతుండగా ఫోన్లో చిత్రీకరించిన వీడియోలు వైరల్ అయ్యాయి. అపస్మార్క స్థితిలో ఉన్న దోనవల్లి వెంకట్రావును 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాడ్లు కర్రలతో తీవ్రంగా గాయపరిచారు అంటూ దోనవల్లి వెంకట్రావు భార్య,కొడుకు వాపోతున్నారు.

# జానారెడ్డిని కలిసిన మంత్రి పొన్నం

హైదరాబాద్ జనవరి 1 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి ని మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిసారు. జానారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కాణిపాకం వినాయక స్వామి సేవలో సినీ నటుడు శ్రీనివాసరెడ్డి

చిత్తూరు జనవరి 1 కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని సినీ నటుడు శ్రీనివాస్ రెడ్డి నూతన సంవత్సరంరోజున దర్శించుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారిని నూతన సంవత్సరం సందర్భంగా దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.

# ముగ్గురు ఆడ పిల్లలకు జన్మనిచ్చినందుకు భార్యను భర్త తగలబెట్టిన భర్త

ముంబయి జనవరి 1ముగ్గురు ఆడ పిల్లలకు జన్మనిచ్చినందుకు భార్యను భర్త తగలబెట్టిన సంఘటన మహారాష్ట్రలోని పరబణిలో జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? గ్యంగాఖేడ్ ప్రాంతంలో కందిక్ ఉత్తమ్ కాలే(32), మైనా(27) అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులు ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. ముగ్గురు ఆడ పిల్లలకు జన్మనివ్వడంతో భార్యను ఉత్తమ్ వేధించేవాడు. దీంతో భార్యభర్తల మధ్య గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. రెండో రోజుల క్రితం ఇద్దరు మధ్య గొడవ జరిగింది. ఘర్షణ తారాస్థాయికి చేరుకోవడంతో భార్యపై పెట్రోల్ పోసి భర్త తగలబెట్టాడు. దీంతో ఆమె ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీసింది. స్థానికులు గమనించి మంటలను ఆర్పేసి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. మైనా సోదరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైకోర్టు ఆంక్షలుతో కూడా తగ్గని హైదరాబాద్ దూకుడు

హైదరాబాద్మల్కాజిగిరి నియోజకవర్గంలో పార్క్ ఆక్రమణ పై హైడ్రా కొరడా ఝుళిపించింది. నేరేడ్మెట్ డిఫెన్స్ కాలనీ లోని సర్వే నెంబర్ 218/1 లో పార్క్ ఆక్రమించారని కూల్చివేతలు జరిపారు. డిఫెన్స్ కాలనీ హౌసింగ్ సొసైటీ సభ్యుడు శివయ్య, రాబిన్ జేమ్స్ పార్క్ కబ్జా చేశారని పోలీసులకు హైడ్రా అధికారులు ఫిర్యాదు చేసారు. పార్క్ ఆక్రమించి కట్టిన షెడ్లను జిహెచ్ఎంసి సహాయంతో కూల్చివేసారు.

# జిల్లా కలెక్టర్ కు నోట్ బుక్స్, పెన్నులు అందించిన టి ఎన్ జి ఓస్



కరీంనగర్ ప్రతినిధి, (భారత శక్తి)జనవరి 1:

నూతన సంవత్సరం 2025 వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా ఎంప్లాయిస్ జేఏసి ఛైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతీకి పులమొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలియజేశారు. వేడుకల సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఛాంబర్లో జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారి సుధాకర్ సూచనల మేరకు పెద విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులను జిల్లా కలెక్టర్ కు అందచేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిరాడంబరంగా దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పిస్తూనే ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు, ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకువెళ్లి ప్రజల మన్ననలు పొందాలని కలెక్టర్ కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు ప్రజలు ఉద్యోగులు వేరు కాదని అందరూ ఒక్కతాటిపై నడిస్తే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలపడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు నా ఆశీస్సులు ఎల్లపుడూ అందుతాయని కలెక్టర్ మాతో అనడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, పెన్షన్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల కేశవరెడ్డి, ఎలదాసరి లింగయ్య, డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శారద, సబితా సునీత, శైలజ, విజయలక్ష్మి, హరిప్రియ, నాయకులు ముప్పిడి కిరణ్ కుమార్, నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, సర్దార్ హర్మీందర్ సింగ్, ఒంటెల రవీందర్ రెడ్డి, రాజేష్ భరద్వాజ్, సుమంత్ రావు, గంగారపు రమేష్, ప్రసాద్ రెడ్డి, వాస్తవిక్ శ్రీమాన్ రెడ్డి, పోలు కిషన్, కామ సతీష్, కరుణాకర్, జలాలుద్దిన అక్బర్, పత్తేం శ్రీనివాస్, కొండయ్య, అక్బర్ మన్మీత్ సింగ్, భాస పవన్ కుమార్, రాజేశ్వరరావు, రామ్మోహన్, మహేందర్ రెడ్డి, రాజు నాయక్, అభినయ రెడ్డి, విజయ్, అస్గర్, కమలాకర్, లవ కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వాకర్ షేర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



మందమర్రి,భారత శక్తి, జనవరి 1 :

మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో వాకర్ షేర్ మందమర్రి గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గ్రౌండ్ కు వచ్చిన వాకర్స్ అండ్ స్పోర్ట్స్ మాన్ ల కు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఉదయమే లేదా సాయంకాలం గ్రౌండ్ గాని యోగా కాని చేయాలని తద్వారా శారీరక మానసిక ప్రశాంత తో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ ఇన్చార్జి వాకర్ షేర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బేతెస్థ చర్చ్ ఖాసీంపేట లో నూతన సంవత్సర ఆరాధనలు

## బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్-హెప్సిబా

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 1:



సూర్యాపేట స్థానిక ఖాసీంపేట 4వ వార్డు బేతెస్థ ప్రార్ధన మందిరం నందు బుధవారం బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్- కరుణ శ్రీ (హెప్సిబా ) ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర ఆరాధనా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్స్, అరటి పండ్లు పంచిపెట్టినారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజలందరికి, భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తూ ఆశీస్సులతో 2025 లో సుఖసంతోషాలతో,ఉండాలని భక్తులను దీవించారు. ఈ కార్యక్రమం లో మీసాల తీతు, శీలం రామన్న ,యడవెల్లి యేసుపాదం, ఆదిమాళ్ళ బాబు, మామిడి వెంకన్న, మామిడి కిరణ్,రామకృష్ణ, సుధాకర్, వెంకన్న, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ ను అంతరాయం లేకుండా సరఫరా చేస్తాం

## వచ్చే వేసవి డిమాండ్ కు అనుగుణంగా చర్యలు

## గత సంవత్సర వార్షిక నివేదిక విడుదల చేసిన ఎస్ ఈ రమేష్ బాబు



కరీంనగర్ ప్రతినిధి, జనవరి1(భారత శక్తి):

వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యుత్ ను అంతరాయం లేకుండా సరఫరా చేయడానికి ముందస్తు నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, డిమాండ్ కు అనుగుణంగా సరఫరా చేయడానికి ఎన్ పి డి వి ఎల్ పరిధిలోని ప్రతి ఉద్యోగి కంకణ బద్ధులై పని చేస్తున్నారని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు చెప్పారు. బుధవారం నగరంలోని సర్కిల్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత సంవత్సర వార్షిక నివేదికను విడుదల చేసి మాట్లాడారు రాబోవు రోజుల్లో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా అంచనాలు సిద్ధం చేశామన్నారు. కొత్తగా 8 పవర్ ట్రాన్స్ పార్మర్ల ఏర్పాటుకు 33/11 సబ్ స్టేషన్ లలో వాటి సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపట్టామన్నారు. అలాగే టాంగ్ టెస్టర్ రిడింగ్ తీసుకొని దానికనుగుణంగా కొత్తగా 126 పిటిఅర్ల సామర్థ్యం పెంచామన్నారు. మెరుగైన విద్యుత్ లో అంతరాయం లేకుండా 33 కేవి ఇంటర్ లింకింగ్ లైన వ్యవస్థను పటిష్ఠం చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పిడర్ ద్వారా విద్యుత్ సరఫరా చేయడానికి పునరుద్ధరణ పనులు చేపట్టామన్నారు. ఎప్పటికప్పుడు డిస్ట్రిబ్యూషన్ నిర్వహణ కార్యక్రమాలు చేపట్టి అంతరాయాలు గణనీయంగా తగ్గించమన్నారు. 33/11కేవ్ సబ్ స్టేషన్ లలో ఒకే విసిబి పై 2లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో 11 కెవి పిడర్లను ప్రత్యేక కార్యాచరణ తో బై ఎక్స్ టెన్స్ సర్క్యూట్ బ్రేకర్ తో వేరుచేయడంతో మరింతగా మెరుగైన సరఫరా వినియోగదారులకు అందుతుందన్నారు. వచ్చే వేసవి కాలం అనుగుణంగా విద్యుత్ అంతరాయం లేకుండ సరఫరా చేయడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గడిచిన కాలానికి జరిగిన అంతరాయాలు(బ్రేక్ డౌన్ల) లను సాంకేతికంగా విశ్లేషించి, వాటి ఆధారంగా బ్రేక్ డౌన్ రెక్టిఫికేషన్ టీం లను నియమిస్తున్నామని వివరించారు .

# తపాలా ఉద్యోగులు నూతన ఉత్సాహంతో పని చేయాలి :

## పోస్టల్ సంగారెడ్డి ఎస్పి ఎల్ వి మురళి కుమార్





సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 1:

కొత్త సంవత్సరంలో తపాలా ఉద్యోగులు అందరు నూతన ఉత్సాహంతో పనిచేయాలని సంగారెడ్డి పోస్టల్ డివిజన్ ఎస్పి ఎల్వి మురళి కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పోస్టల్ డివిజన్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో తపాలా ఉద్యోగులందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే తపాల శాఖ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి నూతన ఉత్సాహంతో ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలన్నారు. నూతన సంవత్సరం 2025 సందర్భంగా సంగారెడ్డి డివిజన్ పరిధిలోని తపాలా ఉద్యోగులకు ఎస్పి మురళి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సంగారెడ్డి డివిజన్ ఆఫీస్ లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఏఎస్పి రఘువీర్, ఆర్ సి పురం పోస్టల్ ఇన్స్పెక్టర్ సావిత్రి, మెయిల్ ఓవర్సీలు శ్రీనివాస్, శంకర్, వెంకటేష్, హరిసింగ్, యూనుస్, ఉమాకాంత్, డివిజన్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్ లో..అలాగే సంగారెడ్డి ప్రధాన పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో స్థానిక పోస్ట్మాస్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ కు చెందిన తపాలా ఉద్యోగులు అందరు పాల్గొన్నారు.

# మంచి ప్రవర్తన కల్గిన ఖైదీలకు బేయిల్ వచ్చేలా చూస్తాను.

## నూతన సంవత్సరం రోజున ఖైదీలతో ఆల్పాహారం సేవించిన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 01:



జైలు లో ఖైదీల వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు నూతన సంవత్సరం రోజున రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఎ స్పి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి హుజూర్ నగర్ సబ్ జైలు ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి ప్రవర్తన కల్గిన ఖైదీలకు మానవతా దృక్పథం తో బేయిల్ వచ్చే విధంగా చూడాలని జిల్లా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ కి సూచించారు.ఖైదీలతో మంత్రి మాట్లాడుతూ జైలు లో ఏమైనా సమస్యలు ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారా అని అడగగా అంత మంచిగానే ఉందని వారు మంత్రి కి తెలిపారు తదుపరి ఖైదీ లతో కలిసి మంత్రి ఆల్పాహారం సేవించారు.ఖైదీల వంట గది లో ఉన్న పప్పు, బియ్యం, ఆయిల్ లాంటి సామాగ్రి పరిశీలించి నాణ్యత బాగున్నాయని జైలు సిబ్బంది ని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్ పి నాగేశ్వరావు, డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి, జైలు సూపర్డిడెంట్ మంగ్త నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి జాతర ఘనంగా నిర్వహించాలి.

## ఏర్పాట్లు ఇప్పటి నుండే మొదలు పెట్టాలి.

### అందరికి విద్య, వైద్య, విద్యుత్, సాగు త్రాగు నీరు వసతి ఏర్పాటు

### ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

### రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 01:

శివరాత్రి జాతర ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు శివాలయం లో వచ్చే శివరాత్రి జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో శివాలయానికి రావటం, దేవుడు ఆశీసులు తీసుకోవడం అదృష్టంగా భావిస్తానని ప్రజలందరికి ఆయురారోగ్యాలు కల్పించాలని సంతోషంగా జీవించాలని కోరుకుంటూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


వచ్చే శివరాత్రి జాతర కి 5-6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా శానిటేషన్, త్రాగు నీటి వసతి, పార్కింగ్ లాంటివి భారీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు నిర్వహించారు. శివాలయం రాజగోపురం కొరకు 55 లక్షలు కేటాయించి పూర్తి చేశామని తెలిపారు. 1994 నుండి మేళ్లచెర్వు ప్రజలు అత్యంత ఆత్మీయ చూపుతూ 7 సార్లు ఎమ్మెల్యేగా, ఎంపి గా, మంత్రి గా చేసే అవకాశం కల్పించారని మీ అందరికి రుణ పడి ఉంటా అని మీరందరూ నా కుటుంబ సభ్యులుగా భావిస్తానని అందుకే మీరు పిలవకపోయిన నూతన సంవత్సరం రోజు ఇక్కడికి వచ్చానని,ఈ ప్రాంత అభివృద్ధి కి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.ఒక్క సంవత్సరంలోనే మేళ్లచెర్వు చింతలపాలెం మండలాలో వందల కోట్లతో అభివృద్ధి చేసానని, ప్రతి ఎకరానికి సాగు నీరు అందించటమే నా జీవిత లక్ష్యం అని, అనేక కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లు నిర్మించానని, పాత వాటికి మరమ్మతులు చేపించి రైతులకి సాగు నీరు అందిస్తున్నాని తెలిపారు. కొత్త లిఫ్ట్ కొరకు భూసేకరణ కి మానవతకోణం లో రైతులు భూములు ఇవ్వాలని వారికి అత్యధిక ధర ప్రభుత్వం నుండి ఇపిస్తామని అన్నారు.గుండ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పని చేయటం లేదని రైతులు మంత్రికి తెలపగా మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలని ఇరిగేషన్ అధికారులని మంత్రి ఆదేశించారు.హుజూర్ నగర్ నియోజకవర్గం లో డిగ్రీ కాలేజీ నూతన బిల్డింగ్ కొరకు 4.15 కోట్లు, ఇంటర్ కాలేజీ నూతన బిల్డింగ్ కొరకు 7.5 కోట్లు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కి 40 కోట్లు, వంద పడకల హాస్పిటల్ లో అదనపు గదులు, సి టి స్కాన్ ఏర్పాటు చేశామని ప్రజలకి ఎక్కడ ఇబ్బంది లేకుండా విద్య, వైద్యం, విద్యుత్, సాగు త్రాగు నీరు అందిస్తున్నమని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్ జ్యోతి,దేవాలయం చైర్మన్ శంబీరెడ్డి, ఈ ఓ కొండా రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ బిజెపి పోలింగ్ బూత్ కమిటీలఎన్నిక

## ప్రకటించిన ఎన్నికల అధికారి సింగిరెడ్డి

కరీంనగర్ ప్రతినిధి, జనవరి 1(భారత శక్తి):

భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వ్ -2024లో భాగంగా కరీంనగర్ సౌత్ జోన్ పరిధిలోని 11, 12 , 32 డివిజన్లకు చెందిన



పోలింగ్ బూత్ లకు ఎన్నికల సమావేశాన్ని నిర్వహించి, /నూతన కమిటీలకు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 32 డివిజన్ లోని 285 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా సాడోజ్ అభిలాష్,286 కి మాషం వెంకటేశం,287 కి జెట్టి సంతోష్,

322 కిఅల్లి ప్రశాంత్ , 323 కి నాంపల్లి వెంకటేష్, 324 శ్రీనివాస్, లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11వ,12వ డివిజన్ లోని ఆరు బూత్ కమిటీలకు ఏకగ్రీవంగా అధ్యక్షులను ఎన్నుకున్నారు. 291 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా కోమటిపల్లి అరుణ్, 292 కి గంకిడి శ్రీకాంత్ రెడ్డి,293 కి బొడ్ల శ్రవణ్ కుమార్ , 294 కి పిట్టల సుమంత్, 295. కి నాంపల్లి రమేష్ , 296 కి వంగ సంపత్ పటేల్ లు ఏకగ్రీవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సౌత్ జోన్ కన్వీనర్ నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల సమావేశం లోఎన్నికల అధికారి సింగిరెడ్డి కృష్ణారెడ్డి , కళ్లెం వాసుదేవ రెడ్డి, టౌన్ టూ కోఆర్డినేటర్ గుంజేటి శివకుమార్ కన్వీనర్ అడిచెర్ల రాజు , రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి బండారి గాయత్రి , రామకృష్ణారెడ్డి, నాగేవల్లి భాస్కర్, బైరి శ్రీనివాస్ , కాల్వ పూర్ణచందర్ రెడ్డి , గున్నాల కన్నాంబ , నల్లాల ఓదెలు, చిలక నరసప్ప, , పురం హరి, తిప్పారపు శ్రీనివాస్ , విజయ్, దేవసాని వేణు, దాడి శంకర్, ఓంకారం రఘు, మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్‌స్టాస్ వైపు బలంగా కొట్టేందుకు జైస్వాల్ ప్రయత్నించాడు: స్మిత్ కీలక వ్యాఖ్యలు




మెల్‌బోర్న్ టెస్టులో భారత్‌కు ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 340 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 155 పరుగులకే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (84) ఒక్కడే అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. అయితే, అతడు క్రీజ్‌లో ఉన్న సమయంలో ఆసీస్ యువ ఆటగాడు సామ్ కొన్‌స్టాస్ షార్ట్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేశాడు. అక్కడినుంచే ప్రేక్షకులను అరవాలని సైగలు చేశాడు. రన్నింగ్ కామెంట్రీ చెబుతూ యశస్వి ( ఏకాగ్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నించాడు. అయితే, యశస్వి మాత్రం అవేవీ పట్టించుకోకుండా ఆడేశాడు. ఈక్రమంలో కొన్‌స్టాస్ వైపు బంతిని బలంగా కొట్టేందుకు యశస్వి ప్రయత్నించాడంటూ ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ వ్యాఖ్యానించడం గమనార్హం.

"కొన్‌స్టాస్ మాట్లాడుతూనే ఉంటాడు. మెల్‌బోర్న్ టెస్టులోనూ అలానే ఉన్నాడు. దీంతో ఒకానొక దశలో యశస్వి జైస్వాల్ బంతిని బలంగా కొట్టేందుకు ప్రయత్నించాడు. కొన్‌స్టాస్ నోటిని మూయించేందుకే ఇలా చేసి ఉంటాడు. అయితే, ఈ యువ క్రికెటర్ మాలోనూ జోష్ తెప్పించాడు. తొలి టెస్టులోనే నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించడం అభినందనీయం. జట్టుకు మరింత ఆత్మవిశ్వాసం అందించాడు. ముున్ముందు ఉన్నతమైన భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తున్నా. ఆటను ఆస్వాదించే తీరు బాగుంది" అని స్మిత్ వెల్లడించాడు. తొలి ఇన్నింగ్స్‌లో కొన్‌స్టాస్ హాఫ్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. బుమ్రా బౌలింగ్‌లో దాదాపు మూడేళ్ల తర్వాత సిక్స్ కొట్టిన బ్యాటర్‌గానూ నిలిచాడు.

శుక్రవారం నుంచి చివరి టెస్టు

బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో (%దీశీతీసవతీ - +ఖుఋంఝుతీ ఎతీశీజూష్ట్రం% 2024) భాగంగా చివరి టెస్టు శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. సిడ్నీ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే 2-1తో ఆసీస్ ఆధిక్యంలో ఉండగా.. ఆఖరి మ్యాచ్‌ను గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే ఉద్దేశంతో టీమ్‌ఇండియా ఉంది. ఆసీస్ గడ్డపై హ్యాట్రిక్ సిరీస్ విజయం సాధించాలనే ఆశలు ఎలానూ లేవు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్‌కు ఈ గెలుపు అత్యవసరం. ఈ మ్యాచ్ తర్వాత స్టార్ బ్యాటర్లు విరాట్, రోహిత్‌లో ఒకరు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం లేకపోలేదు.

# టూ-టైర్ ఫార్మాట్ అవసరం.. అప్పుడే టెస్టు క్రికెట్‌కు లైఫ్: రవిశాస్త్రి

: ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య (%శుఖా జం ×చీణ%) జరిగిన మెల్‌బోర్న్ టెస్టు రికార్డులు సృష్టించింది. అత్యధికంగా ఐదు రోజులపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను రికార్డు స్థాయిలో 3,73,691 మంది ప్రత్యక్షంగా వీక్షించారు. అంతకుముందు 1936-37 సీజన్‌లో ఇదే మైదానం వేదికగా జరిగిన యాషెస్ మ్యాచ్‌ను 3,50,534 మంది చూశారు. అప్పుడు ఆరో రోజుల మ్యాచ్ కావడం గమనార్హం. సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్ కెప్టెన్‌గా వ్యవహరించిన మ్యాచ్. ఇప్పుడు ఆ రికార్డు బద్దలు కావడంపై భారత మాజీ ప్రధాన కోచ్, కామెంటేటర్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కొత్త ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టేబుల్ విభిన్నంగా ఉండాలని.. అప్పుడే సుదీర్ఘ ఫార్మాట్‌పై అభిమానుల్లో ఆసక్తి కొనసాగుతుందని వ్యాఖ్యానించాడు. పెద్ద జట్లు తరచూ మ్యాచ్‌లు ఆడటం వల్ల టెస్టులు చూసేందుకూ అభిమానులు భారీగా వస్తారని పేర్కొన్నాడు.



"దాదాపు 90 ఏళ్ల రికార్డు గల్లంతైంది. అత్యుత్తమ జట్లు తలపడేటప్పుడు ఇలాంటి ఫలితాలు వస్తాయనడానికి ఇదొక ప్రత్యక్ష సాక్ష్యం. అత్యంత క్లిష్టమైన, అత్యుత్తమ ఫార్మాట్ ఇంకా బతికే ఉందంటే ఇలాంటివి జరగడం వల్లే. బెస్ట్ టీమ్‌లు తలపడితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఐసీసీకి గుర్తుండేలా చేసింది. అయితే, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పోటీలు కాస్త గందరగోళంగా ఉన్నాయని చెబుతా. ఈ మ్యాచ్‌తో టూ-టైర్ పద్ధతిని అమలుచేస్తే బాగుంటుంది. టాప్ 6-8 జట్లతోనే మ్యాచ్‌లు నిర్వహించాలి. అత్యుత్తమంగా ఆడిన జట్లు ముందుకొస్తాయి. సరిగ్గా ఆడకపోతే డిమోషన్ తీసుకొని వెనక్కి వెళ్లిపోతాయి. ఇలా భారీ సంఖ్యలో అభిమానులు మ్యాచ్‌లకు రావాలంటే సరైన జట్లే తలపడాలి. టెస్టుకు ఐదు రోజులు అవసరమని మెల్‌బోర్న్ మ్యాచ్‌తో తేలిపోయింది. ఒకవేళ టూ - టైర్ సిస్టమ్ లేకపోతే... ఐదు రోజుల వరకూ మ్యాచ్‌ను తీసుకెళ్లగలిగే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. అప్పుడే నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌ల గురించి చర్చ వస్తోంది" అని రవిశాస్త్రి వెల్లడించాడు.

ఫైనల్ క్వాలిఫికేషన్ సరిగ్గా లేదు: కెవిన్ పీటర్సన్

"ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్ ఫైనల్‌కు దక్షిణాఫ్రికా వెళ్లింది. అయితే, ఇది సరిగా అనిపించడం లేదు. ఈ సీజన్‌లో దక్షిణాఫ్రికా కేవలం 11 మ్యాచ్‌లు మాత్రమే ఆడింది. ఏడింట్లో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. మరోవైపు ఇంగ్లండ్ (22), భారత్ (ఇప్పటివరకు 18) అత్యధికంగా ఆడాయి. డబ్ల్యూటీసీ కోసం సౌతాఫ్రికా తమ ఎఫ్‌టీపీని సరిగ్గా తయారుచేయలేదనిపిస్తోంది. ఈ సమస్యను కొత్త ఐసీసీ ఛైర్మన్ జైషా సరిచేస్తారని అనుకుంటున్నా" అని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ వ్యాఖ్యానించాడు.

# నాకలాంటి ఆలోచన లేదు.. వారిద్దరూ రిటైరైనా నష్టం లేదు: ఆసీస్ మాజీ కోచ్

భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉంది. న్యూజిలాండ్‌తో స్వదేశంలో వైట్‌వాష్‌కు గురైన టీమ్‌ఇండియా.. ఆసీస్‌తో బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో 1-2తో వెనకబడింది. తాజాగా మెల్‌బోర్న్ వేదికగా (నాలుగో టెస్టులో ఓటమితో గంభీర్‌పైనా, విరాట్ - రోహిత్ ద్వయంపైనా తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. స్టార్ ఆటగాళ్లు ఇద్దరూ వైదొలగాలని.. గంభీర్ కూడా ప్రధాన కోచ్ పదవికి అనర్హుడంటూ కామెంట్లు వస్తున్నాయి. ఈక్రమంలో ఆసీస్ మాజీ కోచ్ డారెన్ లెమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఒకవేళ స్టార్ ద్వయం రిటైర్ అయినా సరే భారత క్రికెట్‌కు ఎలాంటి నష్టం లేదని వ్యాఖ్యానించాడు. జస్‌ప్రీత్ బుమ్రా, యశస్వి జైస్వాల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు.




"రాబోయే రోజుల్లో విరాట్, రోహిత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. సుదీర్ఘకాలంగా జాతీయజట్టుకు సేవలు అందించారు. ఒకవేళ రిటైర్మెంట్ తీసుకున్నా.. భారత క్రికెట్‌కు ఇబ్బందేం లేదు. జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారు. కుర్రాళ్లు ఒక్కో అడుగు ముందుకేస్తూ భారత క్రికెట్‌ను తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆటగాళ్ల విషయంలో ఆ జట్టుకు ఎలాంటి ఇబ్బంది లేదు. రోహిత్, విరాట్ వీడ్కోలు చెబితే యువ క్రికెటర్లు తమను నిరూపించుకొనేందుకు సిద్ధంగా ఉన్నారు. అందులో యశస్వి జైస్వాల్ ఒకడు. అతడు సూపర్ స్టార్. నేను ఇప్పటివరకు చూసిన కుర్రాళ్లలో అద్భుతమైన ప్లేయర్. అతడితోపాటు హ్యారీ బ్రూక్ కొత్తతరం గొప్ప ఆటగాళ్లు. మెల్‌బోర్న్‌లో యశస్వి చాలా బాగా ఆడాడు. పెర్త్‌లోనూ భారీ శతకం చేశాడు. ఈ పర్యటనలో హద్దుల్లేకుండా ఆడేస్తున్నాడు.

భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. రోహిత్ కెరీర్‌ను ముగించిన వెంటనే భారత జట్టుకు కొత్త సారథి బుమ్రానే. పెర్త్‌లో అతడి సారథ్యం ఏంటో చూశాం. ఈతరంలో అత్యుత్తమ బౌలర్. గతంలో వసీమ్ అక్రమ్, మెక్‌గ్రాత్ వంటి పేసర్లను చూశా. అయితే, బుమ్రాలా ఒక సిరీస్‌లో తీవ్ర ప్రభావం చూపించిన బౌలర్ మరొకరు లేరు. మిచెల్ మార్ష్ 2013 - 14లో యాషెస్ సిరీస్‌లో ఇలానే కీలకపాత్ర పోషించాడు. ఇప్పుడు బుమ్రా కూడా బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు 30 వికెట్ల వరకు పడగొట్టాడు. భారత్‌ను ఆధిక్యంలోకి తీసుకొచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించాడు. భారత ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఉన్నాడు. ఆ పదవి అత్యంత గౌరవప్రదమైంది. ఆ బాధ్యతలు తీసుకోవాలనే ఆలోచనే లేదు"అని వెల్లడించాడు.

మా బ్యాటింగ్ ఆందోళనకరమే..

"ఆస్ట్రేలియా జట్టు బౌలింగ్‌తో పోలిస్తే బ్యాటింగ్ పరిస్థితి కాస్త ఆందోళనకరంగా మారింది. కమిన్స్, స్టార్క్, బోలాండ్‌తో కూడిన బౌలింగ్ విభాగం బాగుంది. ఇప్పుడున్నవారంతా 30ంలో ఉన్నారు. తర్వాత యాషెస్ సిరీస్‌లోనూ ఆడతారని అనుకుంటున్నా. భవిష్యత్తులోనూ మా బౌలింగ్‌కు సమస్యలు ఉండవని అనుకుంటున్నా. కొత్త కుర్రాళ్లు లాన్స్ మోరిస్, జేవియర్ బార్ట్‌లెట్ వంటి వారు రాణిస్తున్నారు. కానీ, నిలకడ లేని బ్యాటింగ్‌తోనే ఆసీస్‌కు ఇబ్బందులు ఉన్నాయి" అని డారెన్ వ్యాఖ్యానించాడు.

# ఇక చాలు.. టీమ్‌ఇండియా స్టార్ ప్లేయర్లపై గంభీర్ ఫైర్

మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి.. మరోవైపు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు పూర్తిగా సంక్లిష్టం.. ఈనేపథ్యంలో టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం పూర్తిగా వేడెక్కినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల టీమ్‌ఇండియా ఫలితాలతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆటగాళ్లపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు సమాచారం.

బోర్డర్ గావస్కర్ ట్రోఫీ (%దీశీతీసవతీ +ఖుఋంఝుతీ ఎతీశీజూష్ట్రం%)లోని నాలుగో టెస్టు లో తీవ్రంగా నిరాశపరిచిన స్టార్‌ప్లేయర్ల ఆటతీరుపై గంభీర్ ఫైర్ అయినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌కు తిరిగివచ్చిన ఆటగాళ్లపై అతడు మండిపడినట్లు తెలుస్తోంది. ఇక చేసింది చాలు అని పేర్కొనట్లు సమాచారం. కొంతమంది ఆటగాళ్లు పేలవ షాట్లు ఆడి వికెట్లు కోల్పోవడంపై ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది.

కోచ్‌గా బాధ్యతలు చేపట్టగానే.. ఆటగాళ్లు వారి మార్గాల్లోనే ఆడేందుకు గంభీర్ ఆరు నెలలు స్వేచ్ఛ ఇచ్చాడని.. కానీ ఇప్పుడు అదంతా ముగిసిందని పలువురు అంటున్నారు. ఇప్పటినుంచి జట్టు వ్యూహాలకనుగుణంగా ఆడనివారిపై వేటు వేసే దిశగా చర్యలు ఉంటాయని అతడు సంకేతాలు ఇచ్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మ్యాచ్‌కనుగుణంగా గంభీర్ తీసుకుంటున్న వ్యూహాలకు.. మైదానంలో ప్లేయర్ల ఆటతీరుకు మధ్య పొంతన ఉండటం లేదనే దానిపై చర్చ నడుస్తోంది.

ఇటీవల ముగిసిన టెస్టులో రిషభ్ పంత్ బాధ్యతారాహిత్యంగా ఆడి వికెట్ సమర్పించుకున్నాడు. అదే మ్యాచ్‌ను కోల్పోవడంలో కీలకంగా మారింది. మరోవైపు కోహ్లీ మరోసారి తన బలహీనతను చాటుకొని స్లిప్‌లో చిక్కాడు. ఇక రోహిత్ శర్మ ఏ స్థానంలో వచ్చినా.. రాణించలేకపోతున్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో రెండో ఇన్నింగ్స్‌ను జాగ్రత్తగా ప్రారంభించినప్పటికీ.. చివరికీ తన పాత ఆటతీరునే కొనసాగించి విఫలమయ్యాడు. ఇలా సీనియర్ల ఆటతీరు గంభీర్‌ను బాధించిందని.. త్వరలోనే తీవ్రమైన చర్యలకు అతడు సిద్ధమవుతున్నట్లు సమాచారం.



పుజారా విషయంలో..

ప్రస్తుత పరిస్థితుల్లో టీమ్‌ఇండియా వెటరన్ ఆటగాడు పుజారా సేవలు వినియోగించుకోవాలని గంభీర్ సూచించినట్లు తెలుస్తోంది. అయితే.. దీనిని సెలక్షన్ కమిటీ తిరస్కరించినట్లు సమాచారం. అతడికున్న అనుభవంతో జట్టులోకి స్థిరత్వాన్ని తీసుకొస్తాడని గంభీర్ సూచించినట్లు తెలుస్తోంది. పెర్త్ టెస్టు అనంతరం అతడిని జట్టులోకి తీసుకోవాలని సిఫార్సు చేయగా.. దానికి సెలక్షన్ కమిటీ నో చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.

రాహుల్ ద్రవిడ్ అనంతరం హెడ్ కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. టీమ్ఇండియాకు మిశ్రమ ఫలితాలే వస్తున్నాయి. శ్రీలంకతో వన్డే సిరీస్‌లో ఓటమి, స్వదేశంలో న్యూజిలాండ్‌పై వైట్‌వాష్, తాజా బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కోచ్‌పైనా విమర్శలు వస్తున్నాయి. జట్టు ఎంపిక విషయం, వ్యూహాల్లో గంభీర్ పాత్ర ఏంటనే దానిపై పలువురు ప్రశ్నలు సంధిస్తున్నారు.

# నితీశ్.. ఆ విషయంలో హార్దిక్ కన్నా మెరుగే

%ముంబయి: హార్దిక్ పాండ్య కెరీర్ ఆరంభంలో ఆడిన దానికంటే నితీశ్‌కుమార్ రెడ్డి మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడని భారత దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ కితాబిచ్చాడు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టెస్టులో నితీశ్ అద్భుత సెంచరీ సాధించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. "మెల్‌బోర్న్ టెస్టు భారత క్రికెట్లో ఓ ప్రతిభావంతుడైన ఆటగాడిని వెలుగులోకి తెచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడి నితీశ్ అభిమానుల దృష్టిలో పడ్డాడు. కానీ దేశవాళీలో పెద్దగా రికార్డు లేకపోయినా అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్టర్ల బృందం ఈ కుర్రాడికి టెస్టుల్లో ఆడే అవకాశం ఇచ్చింది. ఇందుకు వారిని అభినందించాలి.

పెర్త్‌లో ఆడిన తొలి టెస్టులోనే అతడిలో పట్టుదల కనిపించింది. పరిస్థితులకు తగ్గట్టుగా రాణించే సత్తా ఉందని అర్థమైంది. ఆ తర్వాత అంచనాలను పెంచుకుంటూ ముందుకు సాగాడు. హార్దిక్ పాండ్య కెరీర్ తొలి నాళ్లలో ఆడిన దానికంటే నితీశ్ (మెరుగైన ప్రదర్శనే చేస్తున్నాడు. హార్దిక్ గైర్హాజరీతో భారత్ మీడియం పేస్ వేసే ఆల్‌రౌండర్ కోసం చూస్తోంది. నితీశ్ అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు" అని గావస్కర్ అన్నాడు.






# 2025: కార్ల ధరలు, వీసా రూల్స్.. నేటి నుంచి ఈ మార్పులు అమల్లోకి..

ఆర్థిక విషయాల్లో గతేడాది ఎన్నో మార్పులు వచ్చాయి. కొత్త ఏడాదిలోనూ ఆ ఒరవడి కొనసాగనుంది. కార్ల ధరలు, వీసా నిబంధనల్లో మార్పులు, అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ విషయంలో కొత్త నిబంధనలు వంటివి నేటి నుంచి అమల్లోకి వస్తున్నాయి. ఇవన్నీ మనపై ఏదో విధంగా ప్రభావం చూపేవే. కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టిన వేళ ఆ మార్పులేమిటో ఇప్పుడు చూద్దాం..

ప్రైమ్ వీడియో యూజర్లపై ఎఫెక్ట్.

అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లు ఏ డివైజ్ అన్న సంబంధం లేకుండా ఐదు డివైజులను ఒకేసారి వాడుకోవచ్చు. నేటి నుంచి (జనవరి 1) ఒకేసారి రెండు కంటే ఎక్కువ టీవీల్లో ప్రైమ్ వీడియో వాడేందుకు అవకాశం లేదు. ఒకవేళ వాడాల్సివస్తే కొత్త కనెక్షన్ తీసుకోవాల్సిందే. అయితే డివైజుల సంఖ్యలో మాత్రం ఎటువంటి మార్పూ చేయలేదు.

వాట్సప్ బంద్..

కొత్త ఏడాదిలో పాత స్మార్ట్‌ఫోన్లకు తన మెసేజింగ్ సేవల్ని వాట్సప్ నిలిపివేస్తోంది. ఆండ్రాయిడ్‌కు చెందిన శాంసంగ్ గెలాక్సీ ఎస్3, మోటో జీ, హెచ్‌టీసీ వన్‌ఎక్స్, మోటో రేజర్ హెచ్‌డీ, ఎల్‌జీ ఆప్టిమస్ జీ, సోనీ ఎక్స్‌పీరియా జడ్ తదితర ఫోన్లకు తన సపోర్ట్‌ను నేటి నుంచి నిలిచిపోనుంది.

కార్ల ధరలు మరింత ప్రియం

కార్లు కంపెనీలు ప్రకటించిన కొత్త ధరలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. హోండా ఇండియా, మారుతీ సుజుకీ, హ్యూందాయ్, మహీంద్రా, ఎంజీఈ మోటార్, టాటా మోటార్స్, మెర్సిడెస్ బెంజ్, ఆడీ వంటివి ఇందులో ఉన్నాయి.

అతి పెద్ద గ్రామీణ బ్యాంక్‌గా..

గ్రామీణ బ్యాంకులను పటిష్ఠ పరిచేలా కేంద్రం తీసుకున్న 'ఒక రాష్ట్రం.. ఒక గ్రామీణ బ్యాంకు' అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కు చెందిన తెలంగాణలోని శాఖలన్నీ నేటి నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం కానున్నాయి. ప్రస్తుతం ఏపీజీవీబీ తెలుగు రాష్ట్రాల్లో 771 శాఖలతో సేవలందిస్తోంది. దీనికి తెలంగాణలో ఉన్న 493 శాఖలు టీజీబీలో విలీనమవుతాయి. దీంతో దేశంలోని అతిపెద్ద గ్రామీణ బ్యాంకుల్లో ఒకటిగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అవతరించనుంది.

లిమిట్ పెంపు

స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండా యూపీఐ సేవల్ని అందించేందుకు తీసుకొచ్చిన పరిమితి నేటి నుంచి పెరగనుంది. రూ.5 వేల నుంచి రూ.10 వేలకు లిమిట్ చేరుతుంది. ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం ఈ సదుపాయాన్ని ఎన్‌పీసీఐ తీసుకొచ్చింది.

ఈ-వీసాతో థాయ్‌లాండ్

కొత్త ఏడాదిలో ఏ దేశానికి చెందిన వ్యక్తులైనా థాయ్‌లాండ్ వీసా వెబ్‌సైట్ ద్వారా సులువుగా ఈ- వీసా కోసం దరఖాస్తు చేయొచ్చు. గతంలో ఈ- వీసా సదుపాయం కేవలం కొన్ని ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు మాత్రమే అందుబాటులో ఉండేది. నేటి నుంచి ఏ దేశం వారైనా ఆన్‌లైన్‌లో సులువుగా వీసా కోసం దరఖాస్తు చేసుకొనే సదుపాయాన్ని తీసుకొస్తోంది.

వీసా రీ షెడ్యూల్ ఒకసారి ఫ్రీ

అమెరికా వెళ్లాలనుకునే వారి కోసం అగ్రరాజ్యం కొన్ని కీలక మార్పులు చేపట్టనుంది. నాన్ ఇమిగ్రెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు మీకు నచ్చిన లొకేషన్‌లో ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్‌ను షెడ్యూల్ చేసుకోవచ్చు. ఒకవేళ ఏ కారణం చేతనైనా మీరు రీషెడ్యూల్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తే.. ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఒకసారి షెడ్యూల్‌ను మార్చుకోవచ్చు. జనవరి 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. మరోసారి రీషెడ్యూల్ చేసుకోవాల్సి వస్తే రుసుము చెల్లించాల్సిందే.

ఎల్‌పీజీ ధర

ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతి నెలా చమురు సంస్థలు సవరిస్తుంటాయి. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా సమీక్షించి ఈ నిర్ణయం తీసుకుంటాయి. 2025 జనవరి 1న వాణిజ్య సిలిండర్ ధరపై రూ.14.5 తగ్గిస్తూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1804కి చేరింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు చేయలేదు.

# ఈజ్‌మై ట్రిప్ సీఈఓ నిశాంత్ పిట్టి రాజీనామా




దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్‌మైట్రిప్ మాతృసంస్థ అయిన ఈజ్‌మై ట్రిప్ ప్లానర్స్ లిమిటెడ్ సీఈఓ నిశాంత్ పిట్టి తన పదవికి రాజీనామా చేశారు. కో- ప్రమోటర్లలో ఒకరైన నిశాంత్.. వ్యక్తిగత కారణాల రీత్యా (జనవరి 1) పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు నేడు (జనవరి 1) రాజీనామా చేశారు. దీంతో తన సోదరుడు రికాంత్ పిట్టిని సీఈఓగా కంపెనీ నియమించింది. ఈవిషయాన్ని సంస్థ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది.

నిశాంత్ పిట్టి 2008లో కంపెనీ బోర్డులో చేరారు. గతేడాది మేలో ఐదేళ్ల కాలానికిగానూ ఆయన్ని తిరిగి బోర్డులోకి తీసుకున్నారు. పిట్టి డిసెంబర్ 31న 1.4 శాతం వాటాను ఓపెన్ మార్కెట్ ద్వారా విక్రయించారు. వాటాను తగ్గించుకున్న మరుసటిరోజే పదవికి రాజీనామా చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈనేపథ్యంలో కంపెనీ షేర్లు నష్టాల్లో జారుకున్నాయి. ప్రస్తుతం కంపెనీ షేరు విలువ రూ.15.77గా ట్రేడవుతోంది.

# యాపిల్ మడత పెట్టేదెపుడు? రెండు ఫోల్డబుల్ డివైజ్‌ల అభివృద్ధి?

మడతపెట్టే ఫోన్ల మార్కెట్లోకి యాపిల్ అడుగుపెడుతోందంటూ కొన్నేళ్లుగా ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. త్వరలోనే ఈ ఊహాగానాలకు ముగింపు కనిపించేలా ఉంది. యాపిల్ ఒక క్లామ్‌షెల్-స్టైల్ ఐఫోన్‌తో పాటు 20 అంగుళాల ఫోల్డబుల్ ఐప్యాడ్‌ను అభివృద్ధి చేస్తోందని ఆంగ్లపత్రికలు పేర్కొన్నాయి. వీటిల్లో తొలుత ఫోల్డబుల్ ఐఫోన్ మార్కెట్లోకి రానుందని సమాచారం. డిజైన్ ఇలా: శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫ్లిప్ తరహాలోనే యాపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్ కూడా క్లామ్‌షెల్ డిజైన్‌లో వస్తుందని అంచనా. ప్రస్తుత ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న తెరతో దీనిని తీసుకురావొచ్చు. అంటే కనీసం 7 అంగుళాల తెరతో యాప్‌లు, గేమ్స్, వీడియోస్‌ను చూడొచ్చు.



క

# అలా చేస్తే భార్య పారిపోతుంది: వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై అదానీ ఆసక్తికర వ్యాఖ్యలు



దిల్లీ: అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే యువత వారానికి 70 గంటల చొప్పున పని చేయాలని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో వ్యాఖ్యానించారు. దీనిపై పలువురు వ్యాపారవేత్తలు, ప్రముఖులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. తాజాగా ఇదే అంశంపై అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ ( ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థతో మాట్లాడారు.

"వర్క్-లైఫ్ బ్యాలెన్స్ విషయంలో మీరు అనుసరిస్తోన్న విధానాలను ఇతరులపై రుద్దొద్దు. కొందరు నాలుగు గంటలు కుటుంబానికి సమయం వెచ్చించి ఆనందాన్ని పొందుతారు. మరొకరి ఆలోచన వేరేలా ఉంటుంది. అది వారి బాలెన్స్. పనిలోనే నిమగ్నమైపోతే.. భార్య పారిపోతుంది. మీకు నచ్చిన పనులు చేస్తే మీ జీవితంలో సమతుల్యత ఉంటుంది. కుటుంబం, ఉద్యోగం ఇవే మనకు ప్రపంచం. పిల్లలు కూడా మన నుంచి ఇవే విషయాలు గమనించి, ఆచరిస్తుంటారు. ఇక్కడ ఎవరూ శాశ్వతంగా ఉండిపోవడానికి రాలేదు. ఆ విషయం అర్థమైనప్పుడు మన జీవితం సరళంగా మారుతుంది" అని అదానీ అన్నారు.

గతంలో ఓ పాడ్‌కాస్ట్‌లో నారాయణమూర్తి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలాగైతే కష్టపడ్డాయో.. మనమూ అలాగే పనిచేయాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పనిచేయాలని సూచించారు. దీనిపై మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా.. మరికొందరు బాస్‌లు మాత్రం నారాయణ మూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.



# 2024కు నష్టాలతో వీడ్కోలు

2024 సంవత్సరం చివరి ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్ నష్టాల్లో ముగియగా, నిఫ్టీ స్వల్పంగా పెరిగింది. బలహీన అంతర్జాతీయ సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు ఇందుకు కారణమయ్యాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 12 పైసలు కోల్పోయి, జీవనకాల కనిష్ఠమైన 85.64 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.46% లాభంతో 74.34 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో షాంఘై నష్టపోగా, హాంకాంగ్ లాభపడింది. ఐరోపా సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి.

వరుసగా 9వ ఏడాదీ మార్కెట్లు లాభాలు సాధించడం విశేషం. ఏడాది (2024) మొత్తంగా చూస్తే సెన్సెక్స్ 5,898.75 పాయింట్లు (8.16%), నిఫ్టీ 1,913.4 పాయింట్ల (8.80%) చొప్పున లాభాలు ఆర్జించాయి. 2024 సెప్టెంబరు 27న సెన్సెక్స్ 85,978.25 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. నిఫ్టీ అదే రోజు 26,277.35 దగ్గర రికార్డు గరిష్ఠాన్ని అధిరోహించింది.

మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ 2024లో రూ.77.66 లక్షల కోట్లు పెరిగి రూ.441.95 లక్షల కోట్ల (5.16 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. దేశంలో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ (రూ.16.44 లక్షల కోట్లు) నిలిచింది. మదుపర్ల సంపద 2023లో రూ.81.90 లక్షల కోట్లు, 2022లో 16.38 లక్షల కోట్ల చొప్పున పెరిగింది.

సెన్సెక్స్ మంగళవారం ఉదయం 266 పాయింట్ల (క్రితం ముగింపు 78,248.13) నష్టంతో 77,982.57 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. రోజులో ఎక్కువ భాగం నష్టాల్లోనే కదలాడిన సూచీ, ఇంట్రాడేలో 687.34 పాయింట్లు కోల్పోయి 77,560.79 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మళ్లీ పుంజుకుని 78,305 వద్ద గరిష్ఠాన్ని నమోదుచేసి, చివరకు 109.12 పాయింట్ల నష్టంతో 78,139.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 13.25 పాయింట్లు పెరిగి 23,658.15 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 23,460.45-23,689.85 పాయింట్ల మధ్య కదలాడింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 15 నష్టపోయాయి. టెక్ మహీంద్రా 2.35%, జొమాటో 1.73%, టీసీఎస్ 1.48%, ఇన్ఫోసిస్ 1.31%, ఐసీఐసీఐ బ్యాంక్ 0.92%, బజాజ్ ఫైనాన్స్ 0.83% నీరసపడ్డాయి. కోటక్ బ్యాంక్ 2.49%, ఐటీసీ 1.37%, అల్ట్రాటెక్ 1.10%, టాటా మోటార్స్ 0.95% రాణించాయి. రంగాల వారీ సూచీల్లో ఫోకస్డ్ ఐటీ 1.47%, ఐటీ 1.29%, టెక్ 1.02% తగ్గాయి. యంత్ర పరికరాలు 1.31%, పరిశ్రమలు 1.14%, ఇంధన 1%, లోహ 0.85% లాభపడ్డాయి. బీఎన్ఈలో 1647 షేర్లు నష్టాల్లో ముగియగా, 2321 స్క్రిప్‌లు లాభపడ్డాయి.

అదానీ విల్మర్ కుదేల్: సంయుక్త సంస్థలో తనకున్న పూర్తి వాటా విక్రయిస్తున్నట్లు అదానీ గ్రూప్ ప్రకటించడంతో అదానీ విల్మర్ షేరు కుదేలైంది. ఇంట్రాడేలో రూ.303.30 వద్ద కనిష్ఠాన్ని తాకి, చివరకు 6.45% నష్టంతో రూ.308.25 వద్ద ముగిసింది.

యునిమెక్ ఏరోస్పేస్ దూకుడు: యునిమెక్ ఏరోస్పేస్ షేర్లు అరంగేట్రంలో అదరగొట్టాయి. ఇష్యూ ధర రూ.785తో పోలిస్తే బీఎస్ఈలో షేరు ట్రేడింగ్ 89.93% లాభంతో రూ.1,491 వద్ద ప్రారంభమైంది. చివరకు 74.92% రాణించి రూ.1,373.20 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.6,983.67 కోట్లుగా నమోదైంది.

ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ ఐపీఓ తొలిరోజు 17.70 రెట్ల స్పందన లభించింది. ఇష్యూలో భాగంగా 84,70,000 షేర్లను ఆఫర్ చేయగా, 14,99,60,184 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. రిటైల్ విభాగంలో 8.10 రెట్ల స్పందన దక్కింది.

ఐపీఓ ద్వారా రూ.3,395 కోట్లు సమీకరించేందుకు ఏంథమ్ బయోసైన్సెస్, మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది.

# సుంకాలు తగ్గాలి.. టారిఫ్‌లు పెరగాలి

దిల్లీ: దేశంలోని టెలికాం సంస్థలు తాము పెట్టిన పెట్టుబడులపై ప్రతిఫలాన్ని ఆర్జించాలంటే, వాటికి సుంకాలు తగ్గాల్సి ఉందని.. దీంతోపాటు ఆయా సంస్థలు వినియోగ టారిఫ్‌లను పెంచాల్సిన అవసరం ఉందని ఈవై ఇండియా మార్కెట్స్, టెలికాం లీడర్ ప్రశాంత్ సింఘాల్ అభిప్రాయపడ్డారు. 5జీ సేవల విస్తృతి నిమిత్తం మౌలిక వసతులు, రేడియో తరంగాలపై (స్పెక్ట్రమ్) ప్రైవేట్ రంగ టెలికాం సంస్థలు దాదాపు రూ.70,000 కోట్ల పెట్టుబడులు పెట్టాయి. దేశంలో 2జీ వినియోగదార్లు ఇప్పటికీ 18 కోట్ల మంది ఉన్నారు. వీళ్లందర్నీ 4జీ వినియోగానికి మరల్చడం సవాలుగా మారింది. 'భారత్‌లోనే అత్యధిక సుంకాలు ఉన్నాయి. టారిఫ్‌లు మాత్రం ఇప్పటికే తక్కువగానే ఉన్నాయి. అధిక వినియోగదార్లు మరింత ఎక్కువగా చెల్లించేలా, ప్రారంభ స్థాయి డేటా వినియోగదార్లు ప్రస్తుత రేట్లనే కొనసాగించేలా టారిఫ్ వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది' సింఘాల్ చెప్పారు.

# అల్లు అర్జున్ బెయిల్‌పై 3కు వాయిదా



సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో సినీనటుడు అల్లు అర్జున్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై అల్లు అర్జున్‌కి బెయిల్ ఇవ్వొద్దంటూ చిక్కడపల్లి పోలీసులు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ రెండు పిటిషన్‌లపై నేడు విచారణ జరిగింది. అల్లు అర్జున్ తరఫు లాయర్‌లు బెయిల్ మంజూరు చేయాలంటూ తమ వాదనలు ధర్మాసనంకు వినిపించారు. అయితే ఇరు పక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు.. తీర్పును జనవరి 3కు వాయిదా వేసింది. పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు నాంపల్లి కోర్టు అతడికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. తాజాగా ఈ రిమాండ్ ముగియడంతో అదే రోజు ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది. అయితే నాంపల్లి కోర్టు నేడు విచారణ చేపట్టి.. తీర్పును జనవరి 03కి వాయిదా వేసింది.

# హృదయాన్ని కదిలించింది



'అమరన్' సినిమాపై ప్రశంసలు కురిపించింది అగ్ర కథానాయిక జాన్వీకపూర్. ఈ ఏడాది తాను చూసిన అత్యుత్తమ చిత్రమిదేనని చెప్పింది. శివకార్తీకేయన్, సాయిపల్లవి జంటగా నటించిన 'అమరన్' చిత్రం దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథ ఆధారంగా స్ఫూర్తివంతంగా తెరకెక్కించారు. దేశభక్తి, ప్రేమ, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో ఈ సినిమా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇప్పటికే పలువురు సినీ తారలు ఈ సినిమా గొప్పతనాన్ని కొనియాడారు. తాజాగా ఆ వరుసలో జాన్వీకపూర్ చేరింది. ఈ సినిమా చూడటం చాలా ఆలస్యమైందని, ప్రతీ సన్నివేశం హృదయాన్ని కదిలించిందని, భావోద్వేగంతో కళ్లు చెమర్చాయని చెప్పింది. '2024లో నేను చూసిన గొప్ప సినిమా ఇదే. అదొక దృశ్యకావ్యం. ఇలాంటి మంచి సినిమాతో ఈ ఏడాదికి వీడ్కోలు చెప్పడం ఆనందంగా ఉంది' అని జాన్వీకపూర్ సోషల్‌మీడియాలో పేర్కొంది. 'దేవర' చిత్రంతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన జాన్వీకపూర్ తొలిప్రయత్నంలోనే భారీ విజయాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం ఈ భామ రామ్‌చరణ్‌తో కలిసి గ్రామీణ క్రీడానేపథ్య చిత్రంలో నటిస్తున్నది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ మొదలైంది.


# భాగ్యనగరిలో 'లెనిన్'?



'ఏజెంట్' తర్వాత కథల అన్వేషణలో పడ్డ అక్కినేని అఖిల్.. 'వినరో భాగ్యము విష్ణుకథ' దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి చెప్పిన కథ దగ్గర లాక్ అయ్యారట. ఈ కథకు ఆ దర్శకుడు పెట్టుకున్న పేరు 'లెనిన్'. ప్రస్తుతానికి అదే పేరును వర్కింగ్ టైటిల్‌గా చేసుకొని షూటింగ్ కానిచ్చేస్తున్నట్టు సమాచారం. ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నదట. ఈ సినిమా కథ, కథనాలు వైవిధ్యంగా ఉంటాయని తెలుస్తున్నది. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో కలిసి అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్నదని సమాచారం.

# ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన నాగచైతన్య దంపతులు





ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్‌లో భాగంగా.. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావుపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. మన్ కీ బాత్ 117వ ఎపిసోడ్‌లో అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అక్కినేని తన కృషితో తెలుగు సినిమాను శిఖరాగ్రాన నిలబెట్టారని ఆయన కొనియాడారు. భారతీయ సంస్కృతి, వారసత్వ విలువలు ఆయన సినిమాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయని మోదీ మన్ కీ బాత్‌లో గుర్తుచేసుకున్నారు. ఏఎన్ఆర్‌పై మోదీ మాట్లాడటంతో తెలుగువారంతా ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఇదిలావుంటే.. మోదీ చేసిన వ్యాఖ్యలపై అక్కినేని నాగచైతన్య, శోభిత దుళిపాళ దంపతులు స్పందించారు. ప్రధాని మోడీకి కృతజ్ఞతలు చెబుతూ.. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. అక్కినేని నాగేశ్వరరావు కళా నైపుణ్యాన్ని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని మీరు అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. మీ నుంచి ప్రశంసలు పొందడం మా అదృష్టం. మీకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ నాగ చైతన్య, శోభిత రాసుకొచ్చారు.

# నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన కల్కి 2898 ఏడీ చిత్రం



ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పొజిషన్‌లో నిలిచింది.

# వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క 'ఘాటీ'





కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్దం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. టాకీమాక్స్ పార్ట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి క్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.

# ఆమెతో పనిచేస్తే మాయలో పడిపోవాల్సిందే..!

## : దర్శకుడు వాసన్‌బాల



'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్. ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.



# కాళ్ల చిరచిరకు సమర్థ చికిత్స



కాళ్లలో చిరచిర బాగా ఇబ్బంది పెడుతుంది. కాళ్లలో ఏదో పాకుతున్నట్టు అనిపించటం, కదిలించలేకుండా ఉండకపోవటం చాలా చిరాకు కలిగిస్తాయి. ఈ లక్షణాలు కొందరికి ఎప్పుడో అప్పుడే కనిపిస్తే.. మరికొందరికి రోజూ తలెత్తొచ్చు. ఇవి సాయంత్రం వేళ, రాత్రిపూట ఎక్కువవుతూ ఉంటాయి కూడా. దీంతో నిద్ర సరిగా పట్టక సతమతమవుతుంటారు. ప్రతి పది మందిలో ఒకరు కాళ్ల చిరచిరతో బాధపడుతుంటారు. వీరిలో 2 నుంచి 3% మందిలో సమస్య తీవ్రంగానూ ఉంటుంది. దీనికి కారణమేంటన్నది ఇప్పటికీ కచ్చితంగా తెలియదు. కానీ దీంతో బాధపడేవారిలో కుంగుబాటు, ఆందోళన, గుండెజబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఇతరత్రా సమస్యలూ కనిపిస్తుంటాయి. కాళ్ల చిరచిర ముప్పు పెరగటానికి దోహదం చేసే 22 జన్యు భాగాలను గత అధ్యయనాలు గుర్తించాయి. అయినప్పటికీ దీనికి సంబంధించి జీవసూచికలు మాత్రం బయటపడలేదు. వీటిని గుర్తించగలిగితే కాళ్ల చిరచిర నిర్ధరణకు ఉపయోగించుకోవచ్చు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ పరిశోధకుల బృందం నిర్వహించిన భారీ జన్యు అధ్యయనం కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. ఇందులో కొత్తగా 140 జన్యు ముప్పు భాగాలు బయట పడ్డాయి. మగవారిలో కన్నా ఆడవారిలో కాళ్ల చిరచిర ఎక్కువే అయినా జన్యు విశ్లేషణలో ఎలాంటి తేడాలూ కనిపించకపోవటం విచిత్రం. జన్యువులే కాకుండా హార్మోన్ల వంటి ఇతరత్రా అంశాలూ ఇందులో పాలు పంచుకుంటుండొచ్చని ఇది సూచిస్తోంది. నాడులు, మెదడు పనితీరులో కీలక పాత్ర పోషించే గ్లుటమేట్ రిసెప్టర్ 1, 4 అనే జన్యువుల్లో తేడాలు ఉంటున్నట్టూ పరిశోధకులు గుర్తించారు. మూర్ఛను తగ్గించటానికి ప్రస్తుతం వాడుతున్న రెండు మందులతో వీటిని నియంత్రించే అవకాశం ఉండటమూ గమనార్హం. కాళ్ల చిరచిరను ఇవి బాగా తగ్గిస్తున్నట్టు ఇప్పటికే తొలి ప్రయోగ పరీక్షల్లో వెల్లడైంది కూడా. వయసు, లింగ భేదం, జన్యు సూచికల ఆధారంగా కాళ్ల చిరచిర ముప్పు పొంచి ఉన్నవారిని కచ్చితంగా గుర్తించొచ్చనీ పరిశోధకులు చెబుతున్నారు. ఇది విస్తృతంగా అందుబాటులోకి వస్తే చికిత్స తేలిక కాగలదు.

# మొటిమ బాధ తగ్గాలంటే..



యుక్తవయసులో మొటిమలు సర్వ సాధారణ సమస్య. దీనికి మూలం హార్మోన్ల మార్పులు. సాధారణంగా మొటిమలు ముఖం మీదే కనిపించినప్పటికీ కొన్నిసార్లు వీపు, ఛాతీ, భుజాల మీదా రావొచ్చు. కొన్ని జాగ్రత్తలతో వీటి బాధను తగ్గించుకోవచ్చు.

ముఖం శుభ్రంగా: రోజుకు రెండు సార్లు ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. దీంతో చర్మం జిడ్డు తగ్గుతుంది. మృతకణాలు వదిలిపోతాయి. అలాగని ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటే మేలు కన్నా కీడే ఎక్కువ. కఠినమైన సబ్బులు చర్మాన్ని చికాకు పరుస్తాయి. కాబట్టి మృదువైన సబ్బులనే వాడుకోవాలి. తువ్వాలుతో గట్టిగా రుద్దటం వంటివి చేయొద్దు. మెత్తటి తువ్వాలును ముఖానికి అద్దుతూ సున్నితంగా తుడుచుకోవాలి.

గిల్లొద్దు: తరచూ చేతులను ముఖానికి తాకిస్తుంటే బ్యాక్టీరియా వ్యాపించే అవకాశముంది. అప్పటికే ఉబ్బి ఉన్న చర్మం మరింత చికాకుకు గురవుతుంది. అలాగే మొటిమలను గిల్లటం, గోకటం, నొక్కటం వంటివేవీ చేయొద్దు. దీంతో బ్యాక్టీరియా మరింత లోపలికి వెళ్లి ఇన్‌ఫెక్షన్‌కు దారితీయొచ్చు.

మలాములు: మొటిమలు తగ్గటానికి మందుల దుకాణాల్లో దొరికే లేపనాలు వాడుకోవచ్చు. వీటిల్లో చాలావరకూ బెంజైల్ పెరాక్సైడ్, శాలిసైలిక్ యాసిడ్, గ్లైకాలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటివి ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. అయితే వీటిని ముందు కొద్ది మోతాదులోనే వాడుకోవాలి. ఫలితాలను బట్టి ఎంత వాడుకోవాలో నిర్ణయించుకోవాలి.

మేకప్‌తో జాగ్రత్త: మొటిమలు ఉధృతంగా ఉన్నప్పుడు ఫౌండేషన్, పౌడర్ అద్దుకోవద్దు. ఒకవేళ మేకప్ వేసుకుంటే రాత్రిపూట పూర్తిగా తుడిచేసుకోవాలి. వీలుంటే నూనె లేని సౌందర్య సాధనాలు వాడుకోవాలి. మొటిమలకు కారణం కానివి ఎంచుకోవాలి.

షాంపూతో తలస్నానం: తల మీది నూనె నుదురుకు తాకి, మొటిమలు వచ్చే అవకాశముంది. అప్పటికే ఉన్న మొటిమలు మరింత ఎక్కువ కావొచ్చు కూడా. కాబట్టి మృదువైన షాంపూతో శుభ్రంగా తలస్నానం చేయాలి. తలకు నూనె రాసుకోవద్దు. ఇది ముఖం మీదికి వ్యాపించి, చర్మ రంధ్రాలను మూసేయొచ్చు. పొడవైన జుట్టున్నట్టయితే ముఖం మీదికి రాకుండా చూసుకోవాలి.

ఎండ తగలనీయొద్దు: ఎండలోని అతి నీలలోహిత కిరణాలు చర్మంలో వాపు ప్రక్రియను, ఎరుపును ప్రేరేపిస్తాయి. మొటిమలు తగ్గటానికి వాడే కొన్ని మందులు ఎండకు అతిగా స్పందించే అవకాశమూ ఉంది. కాబట్టి వీలైనంతవరకూ ముఖానికి ఎండ తగలకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య మరింత జాగ్రత్త అవసరం. ఎండలోకి వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ లోషన్లు రాసుకోవాలి.

ఆహారం: వేపుళ్లు, కొవ్వు పదార్థాలు తగ్గించాలి. తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. పాల ఉత్పత్తులు, చక్కెర ఎక్కువగా ఉండే మిఠాయిల వంటివి మొటిమలను ప్రేరేపించే అవకాశముంది. కాబట్టి వీటి విషయంలో జాగ్రత్త అవసరం.


రోజూ వ్యాయామం: ఇది చర్మంతో పాటు శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది. వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయటం మరవద్దు.

ప్రశాంతంగా: మానసిక ఒత్తిడితో మొటిమలు తీవ్రమయ్యే అవకాశముందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. కాబట్టి మానసిక ప్రశాంతత కోసం ప్రయత్నించాలి. యోగా, ధ్యానం వంటివి ఇందుకు ఉపయోగపడతాయి.

# అదేపనిగా కూర్చుంటున్నారా?




‘క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నాం. అయినా బరువు తగ్గటం లేదు. అధిక రక్తపోటు, మధుమేహం, కాలి సిరల ఉబ్బు వంటి సమస్యలతో బాధపడుతున్నాం’ అని చాలామంది వాపోతుంటారు. ఇలాంటి సమస్యలు తగ్గటానికి వ్యాయామం తోడ్పడే మాట నిజమే అయినా ఇదొక్కటే సరిపోదు. గంటల కొద్దీ కదలకుండా అలాగే కూర్చోవటమూ తగ్గించుకోవాలి. రోజుకు 8 గంటలు, అంతకన్నా ఎక్కువసేపు కూర్చుంటున్నట్టయితే వ్యాయామంతో



మార్పులు. గర్భంలో కవలలు ఉండటం, మూత్రకోశ ఇన్‌ఫెక్షన్, మధుమేహం వంటివీ వాంతులకు దారితీయొచ్చు. వేవిళ్లు తగ్గటానికి రోజుకు అరగంట సేపు ఆరుబయట నడవటం మంచిది. ఇష్టమైన పదార్థాలే తినాలి. ఒకేసారి ఎక్కువగా తినొద్దు. కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తినాలి. తినబుద్ధి కావటం లేదని భోజనం మానెయ్యొద్దు. మసాలా, కొవ్వు పదార్థాలు తినకపోవటమే మేలు. చప్పగా ఉండే అన్నం, ఉడికించిన బంగాళాదుంప వంటివి తినాలి. భోజనానికి భోజనానికి మధ్యలో పెరుగు, యాపిల్ ముక్కలు, బాదం వంటి గింజపప్పులు చిరుతిండిగా తీసుకోవాలి. తగినంత నీరు తాగాలి. కాఫీ, కూల్‌డ్రింకులు, గ్లూకోజు నీళ్లు తాగొద్దు. వేవిళ్లు మరీ ఎక్కువగా వేధిస్తుంటే డాక్టర్‌ను సంప్రదించాలి. అవసరమైతే మందులు సూచిస్తారు.

# ముక్కు సరిగా



ముక్కు చూడు ముక్కందం చూడు అని ఊరికే అనలేదు. ముఖ సౌందర్యంలో ముక్కు ప్రాధాన్యం అలాంటిది. మహిళల నాసికను సంపెంగ, పురుషుల ముక్కును కోటేరుతో పోల్చి కవులు మురిసి పోయారు. కానీ అందరికీ ఈ ఉపమానాలు సరిపడకపోవచ్చు. గద్ద ముక్కు, చప్పిడి ముక్కు, వంకర ముక్కులతో ఎంతోమంది లోలోపలే మథనపడుతుండటం తెలిసిందే. అలాగే బాధపడుతూ ఉండాల్సిన పనేమీ లేదని ముక్కును సరిదిద్దే రైనోప్లాస్టీ చికిత్స భరోసా ఇస్తోంది. పుట్టుకతోనో, గాయాలతోనో మారిన ముక్కు ఆకారాన్ని సరిచేసి, సౌందర్యాన్ని తిరిగి ఇనుమడింపజేయటం దీని ప్రత్యేకత. ఇప్పటికే ప్రముఖులతో పాటు ఎంతోమంది సామాన్యులూ దీని సాయంతో నాసికలను చూడ ముచ్చటగా తీర్చిదిద్దుకున్నారు. మరి దీని వివరాలేంటో చూద్దామా.

పొద్దున లేచి అద్దంలో ముఖాన్ని చూసుకుంటే కొట్టొచ్చినట్టు కనిపించేది ముక్కే. ఒక్క సౌందర్యపరంగానే కాదు.. శ్వాస తీసుకోవటం, వాసనలు గ్రహించటం వంటి పనులకూ ఇదే ఆధారం. ముఖంలో సరిగ్గా మధ్యలో ఉంటూ అందానికి ప్రతిబింబంలా భాసిల్లుతుంది. అందుకేనేమో ముక్కు ఏ కొంచెం తేడాగా ఉన్నా ఏదోలా అనిపిస్తుంటుంది. మనసు కలుక్కుమంటుంది. ముక్కు ఎబ్బెట్టుగా కనిపిస్తోందని భావించేవారు మానసిక ఒత్తిడికి, ఆందోళనకూ గురవుతుంటారు. ఇలాంటివారికి రైనోప్లాస్టీ బాగా ఉపయోగపడుతోంది. దీన్ని ప్లాస్టిక్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ద నోస్ అనీ అంటుంటారు. ప్లాస్టిక్ అంటే ముక్కులో ఏదో ప్లాస్టిక్ అమరుస్తారని కాదు. కృత్రిమ పదార్థం గానీ పరికరాన్ని గానీ ఏమీ అమర్చరు. ఎబ్బెట్టుగా కనిపించటానికి కారణమయ్యే భాగాలను తొలగించి సరిచేస్తారంతే. అందుకే ఈ పద్ధతిని కాస్మెటిక్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ద నోస్ అని అనటమే సబబు. దీంతో ముక్కు ఆకారాన్ని సరిదిద్దొచ్చు, మరింత అందంగా కనిపించేలానూ తీర్చిదిద్దొచ్చు. అంతేకాదు.. ముక్కు పనితీరు సజావుగా ఉండేలా చూడటానికీ ఇది ఉపయోగపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా అతి ఎక్కువగా చేయించుకునే సౌందర్య శస్త్రచికిత్సల్లో ఇది ప్రధానమైంది.

మూడు భాగాలుగా..

ముక్కును అడ్డంగా మొదటి నుంచి కొన వరకూ మూడు వంతులుగా విభజించొచ్చు. కనుబొమల మధ్య నుంచి ఆరంభమయ్యే తొలి భాగంలో ఎముకలు.. మధ్య, చివరి వంతుల్లో మృదులాస్థి ఉంటాయి. వీటి మీద మృదు కణజాలం, చర్మం పరచుకొని ఉంటాయి. ముక్కుకు ఒక ఆకారాన్ని తెచ్చిపెట్టేవి ఇవే. కొందరికి ముక్కు ఎముక మెలి తిరిగి పోవచ్చు. ఎముక ఎత్తుగా, పెద్ద మొత్తంలోనూ ఉండొచ్చు. మధ్య, చివరి భాగాల్లో మృదులాస్థి పెద్దగా లేదా చిన్నగా ఉండొచ్చు. ఫలితంగా రకరకాల మార్పులు తలెత్తుతుంటాయి. ఇందులో చర్మం పాత్ర కూడా కీలకమే. చర్మం పలుచగా ఉన్నవారికి.. ముఖ్యంగా ఆడవారిలో కింద ముక్కు నిర్మాణమూ కనిపిస్తుంటుంది. దీంతో మార్పులూ స్పష్టంగా కనిపిస్తుంటాయి.


మార్పులు రకరకాలు

గద్ద ముక్కు (నేసల్ హంప్): మామూలుగా ముక్కు తిన్నగా, వాలుగా ఉంటుంది. కానీ కొందరికి పైభాగంలో ఎముక ఎత్తుగా ఉండొచ్చు. కొందరికి మృదులాస్థి కూడా పెద్దగా ఉండొచ్చు. దీంతో ముక్కు మధ్యలో మూపురం మాదిరిగా ఎత్తుగా.. చూడ్డానికి గద్ద ముక్కులా కనిపిస్తుంది. కొందరికి జన్యు స్వభావం వల్ల పుట్టుకతోనే గద్ద ముక్కు ఏర్పడొచ్చు. ఇది బాల్యంలో అంతగా కనిపించదు. యుక్తవయసులో ముక్కు ఇంకా ఎదుగుతున్న దశలో ప్రస్ఫుటం కావటం మొదలవుతుంది.

వంగటం (డీవియేటెడ్ నోస్): ముక్కు తిన్నగా ఉండటానికి ముక్కుదూలం ముఖ్యం. దీన్ని బట్టే ముక్కు ఆకారం ఆధారపడి ఉంటుంది. ఇది వంపు తిరిగితే పై నుంచి ముక్కూ పక్కలకు వంగుతుంది. కొందరిలో ముక్కు సి ఆకారంలో కుడికి గానీ ఎడమకు గానీ వంగి ఉంటుంది. దీన్ని క్రుకెడ్ నోస్ అనీ అంటారు. కొందరికి గాయాల మూలంగానూ ముక్కు వంగిపోవచ్చు. ముక్కు పక్కకు ఒరిగిన వారు జీవితంలో ఎప్పుడో అప్పుడు గాయాలకు గురవ్వటం కనిపిస్తుంటుంది.

చప్పిడి ముక్కు (సాడిల్ నోస్): కొందరిలో ముక్కు మీది ఎముక చిన్నగా ఉంటుంది. మృదులాస్థి కూడా చిన్నగా ఉండొచ్చు. దీంతో మధ్యభాగంలో ముక్కు అణగిపోయినట్టు కనిపిస్తుంది. ఇది కొందరిలో శ్వాసకూ ఇబ్బంది కలిగించొచ్చు. కొందరికిది పుట్టుకతో రావొచ్చు. ముక్కుదూలంలో గాయం కారణంగా రక్తం గూడు కట్టటం, ఇన్‌ఫెక్షన్ మూలంగా చీము ఏర్పడటం, వాపు వంటివీ దీనికి దారితీయొచ్చు.

# స్వచ్ఛమైన గాలి ప్రయోజనాలు తెలుసా?



ప్రశాంతమైన వాతావరణం. చల్లటి గాలి. అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడు. ఇలాంటి సమయంలో ఆరు బయట తాజా గాలిని పీల్చుకుంటుంటే కలిగే ఆనందమే వేరు. ఎప్పుడూ ఇంట్లోనే కూర్చోకుండా, ఏసీ గదుల్లోనే గడపకుండా అప్పుడప్పుడు బయటకు వెళ్లి, కాసేపు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవటం మనసుకే కాదు.. శరీరానికీ (మంచిదే. దీంతో ఎన్నెన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. (

ఊపిరితిత్తులు శుభ్రం

ఇంట్లోని గాలిలో.. ముఖ్యంగా గాలి ఆడని చోట ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్‌డయాక్సైడ్ మోతాదులు సరైన పాళ్లలో ఉండవు. అదే ఆరుబయట తాజా గాలిలో ఆక్సిజన్ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇలా గాలిలో ఎక్కువ ఆక్సిజన్ ఉన్నప్పుడు ఊపిరితిత్తుల్లోని రక్తనాళాలు విప్పారతాయి. దీంతో ఊపిరితిత్తులు శుభ్రపడే ప్రక్రియ, కణజాలం మరమ్మతయ్యే ప్రక్రియ పుంజుకుంటాయి. ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ వాయువుల మార్పిడి తేలికగా జరుగుతుంది. ఒకపక్క ఊపిరితిత్తులు శుభ్రం అవుతూనే మరోపక్క శరీరం విషతుల్యాలను వదిలించుకుంటుంది. అంటే ఒకే పనికి రెండు లాభాలు అన్నమాట.

ఏకాగ్రత మెరుగు

తాజా గాలిని ఎక్కువగా పీల్చుకుంటున్నకొద్దీ రక్తంలో ఆక్సిజన్ మోతాదులూ పెరుగుతూ వస్తాయి. మనం పీల్చుకునే ఆక్సిజన్‌లో 20% మెదడే వాడుకుంటుంది. అందువల్ల రక్తంలో ఆక్సిజన్ మోతాదులు పెరిగితే మెదడు కూడా చురుకుగా, పూర్తిస్థాయిలో పనిచేస్తుంది. ఫలితంగా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి ఇనుమడిస్తాయి. రక్తంలో ఆక్సిజన్ పెరిగితే సెరటోనిన్ విడుదల కూడా ఎక్కువవుతుంది. ఇది ఆనందం, సంతోషం కలిగేలా చేస్తుంది. ఆందోళన తగ్గుతుంది. మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

రక్తపోటు తగ్గుముఖం

మన శరీరంలో ప్రతి కణానికీ ఆక్సిజన్ అవసరం. రక్తంలో ఆక్సిజన్ తగ్గినప్పుడు గుండె మరింత ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. అందుబాటులో ఉన్న ఆక్సిజన్‌ను అవసరమైన భాగాలకు చేరవేయటానికి ప్రయత్నిస్తుంది. అదే తాజా గాలిని పీల్చుకున్నామనుకోండి. రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి అన్ని కణాలకూ తగినంత అందుతుంది. గుండెకు శ్రమ తగ్గి విశ్రాంతి లభిస్తుంది. ఫలితంగా గుండె వేగం నెమ్మదిస్తుంది. రక్తపోటూ తగ్గుతుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy